ఈనాడు విజయనగరం

మంగళవారం 15 ఆగస్టు 2017 16 పేజీలు

- జిల్లాకు పాకిన విశాఖ భూ కుంభకోణం
- సూత్రధారి, కీలక నిందితుడు గణేశ్వరరావు జిల్లావాసే..!
- భూదస్త్రాల్ని మాయం చేయడంలో ఆరితేరాడు..!
- ఇప్పటివరకూ 55.35 ఎకరాల దస్త్రాల తారుమారుగా గుర్తింపు
- విచారణలో మిగిలిన భూ అక్రమాలు బయటపడే అవకాశాలు
- మొత్తంగా 380 ఎకరాలకు సంబంధించి రూ.4,000 కోట్ల అక్రమాలు జరిగినట్లు అంచనా


గణేశ్వరరావు

భూములు మింగిన ఘనుడు

విజయనగరంలో తిష్ఠ వేశాడు

విశాఖ భూకుంభకోణం జిల్లాకు పాకడమే కాదు కుదిపేసింది. జిల్లాలో పార్వతీపురం డివిజన్ సర్వే ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న జి.గణేశ్వరరావును భూదస్త్రాల తారుమారు కేసులో ఎ-2గా విశాఖ పోలీసులు అరెస్టు చేశారు. ఆయన విశాఖ జిల్లాలో పనిచేసినపుడు వందల ఎకరాల భూదస్త్రాల్ని దాచేసి ఆయన ఆధీనంలో ఉంచుకున్నట్లుగా తెలుస్తోంది. అలా రికార్డుల్ని లేకుండా చేసి పరదేశిపాలెం గ్రామంలో 55.35 ఎకరాల 1బీ రికార్డుల్ని తారుమారు చేసి ప్రైవేటు వ్యక్తుల పేరు మీదకు మార్చడంలో క్రియాశీలక పాత్ర పోషించినట్లుగా అక్కడి అధికారులు గుర్తించారు. ఆ భూముల విలువ ప్రస్తుతం రూ.550 కోట్లకు పైమాటేనని వెల్లడించారు. వాటిలో 10 ఎకరాలు స్వయంగా ఆయన కుమారుడి పేరు మీదకు మార్చుకున్నట్లుగా తెలుస్తోంది ఆయన చేసిన ఘనకార్యాలు చూస్తుంటే అధికారులకే తల తిరుగుతోందని సమాచారం. ఇప్పటివరకూ 55 ఎకరాలకే అక్రమాలు గుర్తించినా మొత్తంగా 380 ఎకరాల తారుమారులో ఆయనది చేయి ఉన్నట్లుగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతానికి ఎ-2గా చెబుతున్నా ఆయనే కీలక నిందితునిగా తేలే అవకాశాలు సైతం కనిపిస్తున్నాయని తెలుస్తోంది. ఇంత చేసిన వ్యక్తి జిల్లావాసే కావడంతో ఇప్పుడు జిల్లా అంతటా ప్రస్తుతం ఇదే చర్చనీయాంశంగా మారింది.

ఈనాడు–విజయనగరం

విజయనగరం జిల్లా కురుపాం మండలం మొండెంకల్లు గ్రామానికి చెందిన జి.గణేశ్వరరావు మూడేళ్లుగా జిల్లాలోని పార్వతీపురం డివిజన్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వేగా పని చేస్తున్నారు. విశాఖపట్టణం భూకుంభకోణం అంశం తెర మీదకు వచ్చినప్పటి నుంచి ఆయన పరారీలో ఉన్నారు. ఆయన విధులకు హాజరుకావడం లేదన్న కారణంతో పది రోజుల కిందట ల్యాండ్స్ అండ్ సర్వే కమిషనర్ ఛార్జి మెమో సైతం దాఖలు చేశారు. సిట్ విచారణలో భాగంగా విశాఖపట్టణం మాజీ తహసీల్దారు శంకరరావు ఇచ్చిన సమాచారంతో మొత్తం డొంకంతా కదిలినట్లుగా సమాచారం. చేసింది తానైనా చేయించింది గణేశ్వరరావు అని శంకరరావు చెప్పడంతో ఆయన పేరు తెరమీదకు వచ్చినట్లుగా తెలుస్తోంది. విచారణలో అత్యంత తెలివిగా భూదస్త్రాల్ని తారుమారు చేయడంలో గణేశ్వరరావు మహాఘనుడని తేలింది. గతంలో ఆయన విశాఖలో పనిచేసిన కాలంలో అక్కడి ప్రభుత్వ భూరికార్డుల్ని మాయం చేసి ఆయన అధీనంలో ఉంచుకుని దొంగ రికార్డులు పుట్టించి ప్రైవేటు వ్యక్తుల పేరు మీదకు మార్చేస్తున్నాడని గుర్తించారు. ఇప్పటికే విశాఖపట్టణం జిల్లా పరదేశిపాలెంలో 55.35 ఎకరాలకు భూదస్త్రాలు తారుమారు చేసి ప్రైవేటు వ్యక్తుల పేర్ల మీదకు మార్చేశారు. దాంట్లో 10 ఎకరాలు తన కుమారుడి పేరు మీదకు మార్పిడి చేయించినట్లుగా తెలుస్తోంది. దీనికోసం 2016 జులైలో విశాఖ తహసీల్దార్‌గా పనిచేసిన శంకరరావుకు ఒక కారు ఇవ్వడమే కాకుండా మూడు ప్లాట్లు ఇవ్వజూపినట్లుగా నిర్ధారణ అయ్యింది. దీంతో పరారీలో ఉన్న గణేశ్వరరావుని ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లో అరెస్టు చేసి విశాఖపట్టణం తీసుకొచ్చారు. విచారణలో తెలుసుకున్న విషయాలతో ఆయన డ్రైవరు ఇంట్లో భారీగా ప్రభుత్వ ఒరిజినల్ భూరికార్డులు, భారీ సంఖ్యలో ఖాళీ పట్టాదారు పాసుపుస్తకాలు, మాన్సాస్ ట్రస్టుకు చెందిన పాత ట్రస్ట్ డీడ్‌లు, మహారాజుల పట్టాలు, డీపట్టాలు, టైటిల్‌డీడ్లు పట్టుకున్నారు. ఒక్క పరదేశీపాలెంలోనే కాకుండా మొత్తంగా రూ.4,000 కోట్ల విలువ చేసే 380 ఎకరాల భూముల అక్రమాల్లో ఆయన పాత్ర ఉన్నట్లుగా అంచనా వేస్తున్నారు. విచారణలో మరిన్ని భూఅక్రమాలు వెలుగుచూసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఇప్పటివరకూ ఎ-1గా ఉన్న శంకరరావు కంటే గణేశ్వరరావుదే క్రియాశీలక పాత్రగా అంచనా వేస్తున్నారు. మొత్తంగా విశాఖ కుంభకోణం గాలి విజయనగరం వైపు మళ్లినట్లైంది. ఇంతకాలం ఏమీ తెలియనట్లుగా జిల్లాలో పనిచేసిన ఓ అధికారి ఇలా చేశారని తెలియడంతో జిల్లా అధికారులంతా ఆశ్చర్యపోతున్నారు. మొదటి నుంచి ఆయనపై వివాదాస్పదుడిగానే ఉండేవారని (మిగతా 6వ పేజీలో)


గణేశ్వరరావు రూపొందించుకున్న తహసీల్దార్ల పేర్ల జాబితా ప్రదర్శిస్తున్న విశాఖ సీపీ యోగానంద్


ఇన్‌ఛార్జి మంత్రి ప్రసంగించే వేదిక

జెండా పండగకు సర్వం సిద్ధం

- ఏర్పాట్లను పరిశీలించిన ఏజేసీ, డీఆర్వో
- పటిష్ట భద్రతా ఏర్పాట్లు
- 24 శాఖల ప్రదర్శనలు నిర్వహణ

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: 71వ స్వాతంత్ర్య దినోత్సవానికి సర్వం సిద్ధమైంది. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జెండా పండుగకు ఏర్పాట్లు పూర్తిచేశారు. పటిష్ఠ భద్రత చర్యలు తీసుకున్నారు. ఉదయం తొమ్మిది గంటలకు వేడుకలు ప్రారంభం కానున్నాయి. కలెక్టరేట్ ఆడిటోరియంలో సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలు ముగుస్తాయి. ఏర్పాట్లను సోమవారం సంయుక్త కలెక్టర్ నాగేశ్వరరావు, జిల్లా రెవెన్యూశాఖాధికారి ఆర్.ఎస్.రాజ్‌కుమార్, మండల రెవెన్యూ అధికారి తాడి గోవింద్ పర్యవేక్షించారు. పారిశుద్ధ్యం, తాగునీరు ఏర్పాట్లను పురపాలక కమిషనరు కనకమహాలక్ష్మి పూర్తి చేశారు. వేడుకలను తిలకించేందుకు వచ్చే ప్రజాప్రతినిధులు, అధికారులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు (మిగతా 6వ పేజీలో)


మిషన్ అంత్యోదయలో ఇలాంటి గ్రామాలే అభివృద్ధి చెందుతాయి

మిషన్ అంత్యోదయ

..పేదరికం నిర్మూలనే లక్ష్యం!

- మహాత్ముని 150వ జయంతి నాటికి 184 గ్రామాల బాగే లక్ష్యం
- మార్గదర్శకాలు జారీ... అధికారుల కసరత్తు

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో పేదరిక నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టాయి. 2019 అక్టోబర్ 2న మహాత్ముని 150వ జయంతోత్సవం నాటికి ఎంపిక చేసిన గ్రామాల్లో సంపూర్ణ అభివృద్ధి చేయడమే మిషన్ అంత్యోదయ కార్యక్రమ లక్ష్యంగా నిర్ణయించాయి. కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు నడిపించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. విడతల వారీగా జిల్లాలోని అన్ని గ్రామాలను మిషన్ అంత్యోదయ కింద బాగుచేస్తారు. ప్రజల భాగస్వామ్యం, స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలతో కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులు ఉత్వర్వుల్లో (మిగతా 6వ పేజీలో)



మణిపురి కథలను వినిపిస్తున్న కందేష్ సింగ్ వేదికపై శివానంద కకోటి, రాజశేఖర్, కందస్వామి, సత్యవతి

సమాజంలో మార్పు తీసుకొచ్చేది రచయితలే

● ముగిసిన ఈశాన్య, దక్షిణ రచయితల సమాగమం ● ఆకట్టుకున్న కథాపఠనం

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: సాహిత్యాన్ని రచయితలు మార్పిడి చేసుకోవాలని ఈశాన్య, దక్షిణ రచయితల సమాగమం తీర్మానించింది. కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో విజయవాడలో రెండు రోజులుగా జరుగుతున్న 'ఈశాన్య, దక్షిణ రచయితల సమాగమం' సోమవారం సాయంత్రంతో ముగిసింది. ఈ సమావేశానికి ఈశాన్య భారతదేశానికి చెందిన ఏడు రాష్ట్రాలు, దక్షిణ భారతదేశానికి చెందిన ఆరు రాష్ట్రాల రచయితలు పాల్గొన్నారు. రెండు రోజులుగా జరిగిన ఈ సమావేశంలో రచయితలు పలు అంశాలపై చర్చించారు. సాహిత్యం సమాజానికి ఎంత అవసరమనే విషయంపై పలువురు రచయితలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమాజంలో మార్పు తీసుకువచ్చే సత్తా రచయితలకు మాత్రమే ఉందని పలువురు రచయితలు పేర్కొన్నారు. కెహెచ్ కుంజో సింగ్ అధ్యక్షతన జరిగిన సమకాలీన సాహిత్య ధోరణులు అంశంపై మృదుల్ బోర్డోలాయ్ (అస్సామీ), కృష్ణ మానవల్లి (కన్నడ), సావిత్రి రాజీవన్ (మళయాళం), ఎన్.నాగమల్లేశ్వరరావు చర్చించారు.

ఆకట్టుకున్న కథానిక పఠనం: రెండో రోజు కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు కథానిక పఠనం నిర్వహించారు. శివానంద కకోటి (అస్సామీ), హలెమనె రాజశేఖర్ (కన్నడ), ఎం.కందేష్ సింగ్ (మణిపురి), పి.సత్యవతి (తెలుగు) తదితర రచయితలు తమ కథలను చదివి వినిపించారు. కథల్లో వస్తున్న మార్పులను వివరించారు. అనంతరం కె.ఇనాక్ అధ్యక్షతన కవి సమాగమం ముగింపు జరిగింది. కార్యక్రమంలో ఈశాన్య, దక్షిణ రాష్ట్రాల రచయితలు పలువురు పాల్గొన్నారు.

వి ద్యల నగరం, సాంస్కృతిక కూడలి, చరిత్ర గన్న ప్రాంతం...ఇలా ఏ పేరున పిలిచినా అందులో ప్రత్యేకతను చాటుకునే ప్రాంతం విజయనగరం. ఎంతో చరిత్ర గల ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా మలచితే వారసత్వ సంపదను భవిష్యత్తు తరాలకు అందించిన వాళ్లమవుతాం. అయితే గత చరిత్రను పక్కన పెడితే..ఆ దిశగా విజయనగరం అభివృద్ధి చెందిన దాఖలాలు కనిపించలేదు. ఇప్పుడు మళ్లీ పూర్వ వైభవం దిశగా వడి వడిగా అడుగులు వేసే ప్రయత్నం చేస్తోంది. ఎన్నో కీలకమైన ప్రతిపాదనలతో పాటు జిల్లా చరిత్ర ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు చెప్పేందుకు అవసరమైన మానవ వనరులను సైతం ఏర్పాటు చేయాలనే ఆలోచనలో పర్యాటక శాఖ ఉంది. అందులో భాగంగా చరిత్రను తలపించే చారిత్రక కట్టడాలు, కొత్త తరంలోకి వెళ్లేందుకు నగర వాతావరణాన్ని తీసుకు వస్తూ కార్యక్రమాలతో పర్యాటక ఖిల్లాగా తీర్చిదిద్దేందుకు బృహత్తరమైన ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏ ఏ అంశాలపై ముందుకు వెళ్లనున్నారో 'న్యూస్‌టుడే' ముఖాముఖి ద్వారా ఇలా సాగింది.

- విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే

ప్రశ్న: జిల్లాలో భారీ ప్రాజెక్టు పూర్తి చేయమని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చినట్లు సమాచారం...?

సమాధానం: నిజమే, కొన్ని ప్రాజెక్టులు చేపట్టడం. అవి పూర్తికాకుండానే మరో ప్రాజెక్టు వైపు అడుగులు వేయడం జరుగుతోంది. అయితే ఇకపై అలా కాకుండా ఒక ప్రాజెక్టు అనుకొని దీన్ని పూర్తి చేసిన తర్వాత..మరో ప్రాజెక్టు వైపు వెళ్లాలని నిర్ణయించడం జరిగింది. ఇందుకు కొంత గడువు కూడా నిర్ణయించుకోవడం జరిగింది. అందులో భాగంగా తాటిపూడి జలాశయం చుట్టూ ఆహ్లాదకరమైన వాతావరణం, బోటు షికారు, తదితర కీలకమైన అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతిపాదనలు రూ.1.50 కోట్లతో అంచనాలు తయారయ్యాయి. పర్యాటక అభివృద్ధి కమిటీ ఆమోదం తర్వాత భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తాం.

ప్రశ్న: ఏ ప్రాంత చరిత్ర ఏమిటో తెలియజేయడంలో గైడ్స్ పాత్ర కీలకం. త్వరలో గైడ్స్‌ను నియమించుకోనున్నట్లు తెలుస్తోంది.?

సమాధానం: ఇది రాష్ట్ర శాఖ ఆలోచన, రాష్ట్రంలో కొన్ని చోట్ల గైడ్లను తీసుకోవాలనే ప్రతిపాదన ఉంది. అందుకే కొంతమందికి ఉపాధి అవకాశాలు సైతం కల్పించినట్లు ఉంటుందని ఉన్నతాధికారుల అభిప్రాయం. దీనిపై ఇంకా కసరత్తు రాష్ట్రస్థాయిలోనే జరుగుతోంది.



'న్యూస్‌టుడే'తో ముఖాముఖి పర్యాటక అధికారిణి అనిత

వారసత్వ సంపదకు చిరునామా

● చరిత్ర చెప్పే వారిని జిల్లాలో తీసుకోవడానికి ప్రణాళికలు ● ప్రజల సహకారంతోనే ఆహ్లాదకర వాతావరణం

ప్రశ్న: ఇటీవల చేపట్టిన హ్యాపీ సండే స్ట్రీట్ కార్యక్రమం విజయవంతమైంది. అటువంటి కార్యక్రమాలు దిశగా ఏమైనా ప్రణాళికలు ఉన్నాయా...?

సమాధానం: రోజంతా ఒత్తిళ్లతో గడిపే ప్రజలకు వారం చివరిలో కుటుంబ సభ్యులతో గడిపేందుకు ఉపశమనం కలిగించేలా హ్యాపీ సండే స్ట్రీట్ కార్యక్రమం దోహదపడింది. ఈ కార్యక్రమం ద్వారా నగర వాతావరణం కనిపించింది. 14 వారాల పాటు(ప్రతి ఆదివారం) కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఉన్నతాధికారుల నుంచి ఏమైనా మళ్లీ ఆదేశాలు వస్తే కచ్చితంగా చేపడతాం.

ప్రశ్న: ఆఖరి రోజు చాలా మంది హ్యాపీ సండే స్ట్రీట్ కార్యక్రమం ఇంకా ఉంటే బాగుండునని ..మీ దృష్టికి తీసుకు వచ్చే ప్రయత్నం చేసినట్లు సమాచారం. మీరేమంటారు...?

సమాధానం: ఆ రోజు అధిక సంఖ్యలో ప్రజలు రావడం ఆశ్చర్యమనిపించింది. ముందస్తు ఒప్పందం ప్రకారం 14 వారాలు మాత్రమే చేయాలని నిర్ణయించాం. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమాలు చేసుకోవచ్చు. ఇప్పుడు పార్వతీపురం, సాలూరు, బొబ్బిలి, నెల్లిమర్ల వంటి ప్రాంతాల్లో అక్కడి స్థానిక సంస్థలు ముందుకు వచ్చి కార్యక్రమాలు చేస్తున్నాయి. అటువంటి ప్రయత్నాలకు ప్రజల సహకారం తోడైతే యంత్రాంగం తోడ్పాటు అందిస్తుంది.

ప్రశ్న: గత చరిత్ర గొప్ప తప్ప పర్యాటకం అనగానే జిల్లాలో ఏముందని విమర్శలు ఉన్నాయి...?

సమాధానం: జిల్లాలో చాలా చారిత్రక ప్రాంతాలు, కట్టడాలు ఉన్నాయి. ఒక్కో ప్రాంతానికి ఒక్కో చరిత్ర ఉండటమేగాకుండా, అందుకు ఆధారాలుగా కొన్ని చోట్ల చిహ్నాలు ఉన్నాయి. అయితే వాటిని పరిరక్షించుకోవాలన్న ఆలోచన ప్రజల నుంచి రావాలి. వారసత్వ సంపదగా స్వీకరించాలి. అప్పుడే పర్యాటకంగా జిల్లా అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందన్నది నా అభిప్రాయం.

ప్రశ్న: విజయనగరం అనగానే విజయనగరం కోట, బొబ్బిలి కోట గుర్తుకు వస్తాయి. వాటి అభివృద్ధి కోసం ఏ విధంగా ముందుకు వెళ్తున్నారు...?

సమాధానం: విజయనగరం కోట, బొబ్బిలి కోటకు ఒక చరిత్ర ఉంది. జిల్లాలో మరికొన్ని కోటలున్నాయి. వాటికి కూడా చరిత్ర ఉంది. అన్నింటినీ అభివృద్ధి చేస్తున్నాం. విజయనగరం కోట విషయానికి వస్తే గురజాడ రోడ్డు వైపు, రంజని థియేటర్ రోడ్డు వైపు సుందరీకరణ పనులు చేస్తున్నాం. రూ.2 కోట్లు ప్రతిపాదనలతో జరుగుతున్నాయి.



పెద్ద చెరువు పనులు

ప్రశ్న: జిల్లా కేంద్రంలో నడిబొడ్డున ఉన్న పెద్ద చెరువును అందమైన, ఆహ్లాదకరమైన ప్రాంతంగా తీర్చిదిద్దనున్నట్లు పనులు జరుగుతున్నాయి. ఇంతకీ ఏ ఏ పనులు చేస్తున్నారు.?

సమాధానం: పెద్ద చెరువు రానున్న రోజుల్లో విజయనగరం పట్టణ అభివృద్ధిలో ఒక భాగం కానుందని గర్వంగా చెప్పుకోవచ్చు. పర్యాటక శాఖ నుంచి రూ.72 లక్షలు కేటాయించాం. దానిని ఉడా అభివృద్ధి చేస్తోంది. ప్రత్యేక అభివృద్ధి నిధులు అందుకోసం కేటాయిస్తున్నారు. రూ.2 కోట్లు ప్రతిపాదనలతో పనులు ప్రారంభమయ్యాయి. పెద్ద చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, మొక్కలు పెంపకం, గట్టు చుట్టూ చిన్న పాటి ఎత్తైన గోడ, పార్కులు, విద్యుత్తు దీపాలంకరణ వంటి అభివృద్ధి పనులు ఉన్నాయి. త్వరలో టెండర్లు పిలిచే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

కోట సుందరీకరణ పనులు



ప్రశ్న: జల క్రీడా అకాడమీ ఏర్పాటు ప్రతిపాదన ఎంత వరకు వచ్చింది.?

సమాధానం: జల క్రీడా అకాడమీ క్రీడాశాఖకు సంబంధించింది. అందుకు అవరమైన స్థలాన్ని 5 ఎకరాలు అకాడమీ ఏర్పాటు కోసం తాటిపూడి దగ్గర ఉన్న స్థలాన్ని కేటాయించాం. జల క్రీడా అకాడమీ కనుక కార్యరూపం దాల్చితే పర్యాటకంగా తాటిపూడి మరింత ఆహ్లాదకరంగా రూపుదిద్దుకోనుంది.

ప్రశ్న: తోటపల్లి బ్యారేజ్ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు ఎంత వరకు వచ్చాయి...?

సమాధానం: తోటపల్లి బ్యారేజ్ అభివృద్ధి కోసం 2017-18 సంవత్సరానికి గాను బోటింగు, పార్కులు ఏర్పాటు చేయనున్నాం. ఐటీడీఏ పీవో చొరవతో రూ.50 లక్షల నిధులతో ప్రణాళికలు సిద్ధం చేశారు.

ప్రశ్న: కోట పడమర భాగంలో సౌండ్స్ అండ్ లైట్స్‌తో ప్రతి రోజూ సాయంత్రం మ్యూజికల్ కార్యక్రమం చేయాలనే ప్రతిపాదన చేసినట్లు వినికిడి..?

సమాధానం: నిజమే, స్వదేశీ దర్శన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో వారసత్వ కట్టడాల పరిరక్షణకు కొన్ని ప్రణాళికలు తయారవుతున్నాయి. విశాఖపట్నం కేంద్రంగా ఆ పనులు జరుగుతాయి. ప్రస్తుతం విజయనగరం కోట చుట్టూ జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తి అయితే, ఆ కార్యక్రమం తెర మీదకు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

ప్రశ్న: వ్యాసనారాయణ మెట్టలో శిల్పా రామం పనులు ఎంతు వరకు వచ్చాయి.?

సమాధానం: ప్రతి జిల్లాలో ఒక శిల్పా రామం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. దేశంలో వివిధ ప్రాంతాల కళలు, వస్తువులను ప్రదర్శనలో ఉంచుతారు. దేశ ఔన్నత్యాన్ని ఇవి ప్రతిభింబిస్తాయి. తొలి విడత పనులు పూర్తయ్యాయి. అయితే ఈ పనులన్ని శిల్పారామానికి ప్రత్యేక విభాగం ఉంది. వారి పర్యవేక్షణలో జరుగుతున్నాయి.

హెచ్‌సీకి పోలీస్ పతకం

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ప్రస్తుతం స్పెషల్ బ్రాంచ్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న బి.తిరుపతిరావు అనే హెడ్ కానిస్టేబుల్‌కు ఇండియన్ పోలీస్ సేవా పతకం(ఐపీఎం) వరించింది. ప్రభుత్వం ప్రకటించిన పేర్లలో బి.తిరుపతిరావుకు స్థానం లభించింది. 1993లో కానిస్టేబుల్‌గా విధుల్లో చేరిన ఆయన 2009లో కఠిన సేవా పతకం, 2015లో యాంత్రిక సురక్ష సేవా పతకాన్ని రాష్ట్రస్థాయిలో అందుకున్నారు. జిల్లాలో అనేక ప్రోత్సాహక, నగదు బహుమతులు ఉన్నాయి. వచ్చే ఏడాది జనవరి 26న ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఐపీఎంను తిరుపతిరావు అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఆయన్ని పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది అభినందించారు.



బి.తిరుపతిరావు, ఎస్‌బీ-హెచ్‌సీ

నేడు పద్మావతమ్మ పుట్టినరోజు వేడుకలు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: పట్టణంలోని కొత్తపేట కల్కి భగవాన్‌లో వేంచేసి ఉన్న అమ్మా భగవాన్ ఆలయంలో పద్మావతమ్మ 63వ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు భగవాన్ సేవకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, రక్షాబంధన్ కార్యక్రమాలు ఉంటాయన్నారు. సాయంత్రం అష్టలక్ష్మీ ఆవాహనం, భజన, సంకీర్తనలు ఉంటాయని తెలిపారు. వస్త్రదానం, అన్నదానం ఉంటుందన్నారు.

అన్నింట్లో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే

★ బరిలో నిలవనున్న నాలుగు పురపాలక సంఘాలు, నెల్లిమర్ల నగర పంచాయతీ ★ జనవరి 4 నుంచి సర్వే ప్రారంభం



విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: దేశంలో స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే లక్ష జనాభా దాటిన పట్టణాలు, నగరాల్లో చేపట్టడం జరిగేది. ఇప్పుడు అన్ని పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో చేపట్టనుంది. ఇప్పటి వరకు జిల్లాలో విజయనగరం పురపాలక సంఘంలో మాత్రమే ఈ రకమైన సర్వే నిర్వహించారు. ఇప్పుడు విజయనగరంతో పాటు బొబ్బిలి, సాలూరు, పార్వతీపురం, నెల్లిమర్ల నగర పంచాయతీల్లో కూడా ఈ రకమైన సర్వే జరగనుంది. నగరాలు, పట్టణాలను స్వచ్ఛమైన నివాస ప్రాంతాలుగా మార్చాలన్న లక్ష్యంతో విభిన్న అంశాలతో పోటీలను నిర్వహించడం ద్వారా క్షేత్ర స్థాయిలో పరిస్థితులను మార్చాలన్న దృక్పథం దీని వెనుక ఉంది. 2016లో మొదలైన ఈ కార్యక్రమం తొలుత పెద్ద నగరాలకే పరిమితమైంది. స్వచ్ఛ సర్వేక్షన్-2017లో లక్షకు పైగా జనాభా ఉన్న ప్రాంతాలకు విస్తరించారు. ఇప్పుడు అన్ని పురపాలక సంఘాలకు దీన్ని విస్తరింపజేశారు. లక్షకు లోపల జనాభా ఉన్న వాటిల్లోనూ నిర్వహిస్తారు. వచ్చే ఏడాది జనవరి 4 నుంచి ఈ సర్వే దేశ వ్యాప్తంగా ప్రారంభం కానుంది. ఇందుకు పురపాలికలు సన్నద్ధం కావల్సి ఉంది. స్వచ్ఛ సర్వేక్షన్ బృందాలు పురపాలికల్లో క్షేత్రస్థాయి తనిఖీలు చేస్తాయి. ప్రజల నుంచి సమాచారం సేకరించడం ద్వారా మార్కులు వేసి ర్యాంకులు, నిధుల కేటాయింపు జరుగుతుంది.

2017 స్వచ్ఛ సర్వేక్షన్‌లో విజయనగరానికి 131వ ర్యాంకు: 2017 స్వచ్ఛ సర్వేక్షన్‌లో విజయనగరం పురపాలిక సంఘం భారతదేశంలో 131వ ర్యాంకును సాధించింది. 434 పురపాలక సంఘాలు ఇందులో పాల్గొన్నాయి. 2018 సర్వేలో భారతదేశంలో 4,041 పురపాలక సంఘాలు, నగర పాలక సంస్థలు, నగర పంచాయతీలు పాల్గొనున్నాయి. జిల్లాలోని నాలుగు పురపాలక సంఘాలు, నెల్లిమర్ల నగర పంచాయతీ పోటీలు నిలవనున్నాయి. భారతదేశం మొత్తం మీద జరిగే పోటీలో ఇవి పాల్గొనున్నాయి.

ఈ సారి రంగంలో జాతీయ స్థాయి ఖ్యాతినార్జించిన బొబ్బిలి, సాలూరు: స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో ఈ సారి జిల్లాలోని బొబ్బిలి, సాలూరు పురపాలక సంఘాలు పాల్గొననున్నాయి. ఈ రెండు ఇప్పటికే జాతీయ స్థాయిలో తమ ఉనికిని చాటుకున్నాయి.

● **బొబ్బిలి** పురపాలక సంఘం 2015లో ఘన, వ్యర్థ పదార్థాల నిర్వహణలో జాతీయ స్థాయిలో 4వ ర్యాంకును కైవసం చేసుకుంది. 2016లో రాష్ట్ర స్థాయిలో ఇదే విషయంలో ప్రథమ స్థానంలో నిలిచింది. బొబ్బిలి పురపాలక సంఘ జనాభా 14,681, 61వేలు ఇళ్ల సముదాయాలు ఉన్నాయి.

● **సాలూరు** పురపాలక సంఘానికి పారిశుద్ధ్య నిర్వహణ విషయంలో రెండు పర్యాయాలు జాతీయ స్థాయి అవార్డులు లభించాయి. ఇక్కడ 8 ఎకరాల స్థలంలో డంపింగ్ యార్డును వనరుల వనంగా మార్పు చేశారు. అప్పటి కమిషనరు సుభాని ఇద్దరు కుమార్తెల వివాహాన్ని ఇక్కడే నిర్వహించి ఘనత సాధించారు. చెత్త రీ-సైక్లింగ్ ద్వారా నెలకు 25 వేలు ఆర్జిస్తున్నారు. యూజర్ ఛార్జీల రూపంగా మరో రూ.25 వేలు వసూలు చేస్తున్నారు. ఇక్కడ 50 వేలు జనాభా, 13 వేల ఇళ్ల సముదాయం ఉన్నాయి. ఈస్థాయిల్లో స్వచ్ఛసర్వేక్షన్ ర్యాంకు కోసం ఈ పురపాలక సంఘాలు ఈ సారి బరిలో నిలిచాయి.

జిల్లా కేంద్రం విజయనగరంలో..: విజయనగరం పురపాలక సంఘం ఓడీఎఫ్‌గా ప్రకటించడం జరిగింది. ఇక్కడ ఇంకా బహిరంగ మలవిసర్జన ప్రదేశాలు ఉన్నాయి. దీన్ని అరికట్టాల్సి ఉంది. 50 వరకు సామాజిక మరుగుదొడ్లు ఉన్నాయి. కొన్నింటి నిర్వహణ బాగున్నా, చాల వరకు నిర్వహణ లేమితో మూలకు చేరుతున్నాయి. వీటి పరిస్థితి మెరుగుపడాలి. ఇంటింట చెత్త సేకరణ మెరుగు పడాలి. విజయనగరం పట్టణానికి 8 కిలోమీటర్ల దూరంలో 18 ఎకరాల విస్తీర్ణంలో గుణుపూరుపేట డంపింగ్ యార్డు ఉంది. ఇక్కడ పూర్తి స్థాయిలో తడి, పొడి చెత్త వేరు చేయడం, సేంద్రీయ ఎరువుల తయారీ జరగడం లేదు. నామ మాత్రంగా అప్పుడప్పుడు మార్కెట్ వ్యర్థాలతో సేంద్రీయ ఎరువుల తయారీ చేస్తున్నారు. రోజుకు 125 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుంది. జనాభా 3లక్షలకు పైగానే ఉన్నారు. ఇళ్ల సముదాయాలు 72 వేలు ఉన్నాయి.

● **పార్వతీపురం** పురపాలక సంఘంలో ఘన, వ్యర్థ పదార్థాల నిర్వహణ జరగడం లేదు. రాయగడ రహదారిలో చెత్తను డంప్ చేస్తున్నారు. ఇక్కడ రోజుకు 25వేల మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుంది, 65వేలు జనాభా, 20వేల ఇళ్ల సముదాయాలు ఉన్నాయి. ఓడీఎఫ్‌గా ప్రకటించారు. ఇక్కడ 50 శాతం వరకు బహిరంగ మలవిసర్జన తగ్గింది.

● **నెల్లిమర్ల** నగర పంచాయతీని బహిరంగ మలవిసర్జన రహితంగా ప్రకటించినప్పటికీ ఇంకా చాలా చోట్ల జరుగుతుంది. సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం మధ్యలో నిలిచిపోయాయి. ఇక్కడ రోజుకు సుమారు 10 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుంది. 18వేలు జనాభా, 5,800 వరకు ఇళ్ల సముదాయాలు ఉన్నాయి. ఈ పరిస్థితులను అధిగమించి పోటీలో నిలవాల్సి ఉంది.

ఈ అంశాలను పరిగణనలోనికి తీసుకుంటారు: ● బహిరంగ మల, మూత్ర విసర్జన లేకుండా ఉండటం (ఓడీఎఫ్) ఇందుకు ఏర్పాట్లు చేయాలి. ఇంటింటి నుంచి తడి, పొడి చెత్త సేకరించడం, వాటిని రహదారులపై డంప్ చేయకుండా కంపోస్టు యార్డుకు చేర్చటం ● తడి చెత్తతో వానపాముల ఎరువు, సహజ ఎరువు తయారు చేయడం, పొడి చెత్తను రీసైక్లింగ్ చేయడం. ● ఇంటింట చెత్త సేకరణ, అసలు చెత్తను తడి, పొడిగా ఎందుకు ఇవ్వాలన్న అంశాలను ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం చేయాలి. ఓడీఎఫ్ గురించి వివరించడం, ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛతపై కార్యక్రమాలు నిర్వహించడం ● ప్రస్తుత కార్యక్రమాలకు అనుగుణంగా సిబ్బంది నైపుణ్యాలు పెంపొందించడం, వారికి శిక్షణ ఇవ్వడం, సామర్థ్యాలు పెంపుదల చేయడం ● స్వచ్ఛత విషయంలో ఏవైనా కొత్తగా ప్రయత్నం చేయడం జరగాలి. ● సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ అంశాలను పరిశీలిస్తారు. ● వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల లక్ష్యాలను సాధించాల్సి ఉంది.

అన్నింటిలో జరుగుతుంది..: జిల్లాలోని విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, సాలూరు పురపాలక సంఘాలతో పాటు నెల్లిమర్ల నగర పంచాయితీలో స్వచ్ఛసర్వేక్షన్ సర్వే జరగనుంది. ఇది వరకు లక్ష జనాభా పట్టణాల్లోనే జరిగేది. మంచి ర్యాంకులు సాధించే విధంగా కమిషనర్లకు సూచనలు చేశాం.

కె.రమేష్, పురపాలక ప్రాంతీయ సంచాలకులు

టిప్పరు ఢీకొని మహిళ మృతి

ఒకరికి గాయాలు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే : తాటిచెట్లపాలెం జాతీయ రహదారి ప్రాంతంలో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా ఎల్.కోట మండలం కొట్యాడ గ్రామానికి చెందిన సూదికొండ రామయమ్మ(34) అనే మహిళ సోమవారం ఉదయం నగరంలో చికిత్స పొందుతున్న తన తల్లిని చూడడానికి వచ్చింది. ఆ తర్వాత సమీప బంధువు సూర్యనారాయణతో కలిసి హోండా యాక్టివా వాహనంపై కొట్యాడ గ్రామానికి బయలు దేరింది. జాతీయ రహదారిపై తాటిచెట్లపాలెం సిగ్నల్ పాయింట్ వద్దకు వచ్చేసరికి శ్రీకాకుళం నుంచి విశాఖ పోర్టుకి బ్లాక్ శాండ్ లోడుతో వస్తున్న టిప్పర్ (ఏపీ 31 టి.ఇ.7848) వెనుక నుంచి వచ్చి రామయమ్మ కూర్చున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొంది. ఈ సంఘటనలో వాహనం నడుపుతున్న సూర్యనారాయణ ఒకవైపు, రామయమ్మ మరో వైపు కిందపడిపోగా టిప్పరు చక్రాలు రామయమ్మ మీదుగా దూసుకుపోయాయి. దీంతో అక్కడిక్కడే ఆమె మృతి చెందింది. ఆమె శరీరం టిప్పర్ చక్రాల కింద నలిగిపోయి గుర్తుపట్టలేనంతగా నుజ్జునుజ్జు అయింది. సూర్యనారాయణ ఈ ప్రమాదంలో స్వల్పగాయాలతో సురక్షితంగా బయటపడ్డాడు. రోడ్డంతా మాంసం ముద్దలు, రక్తం నిండిపోవడంతో ప్రయాణికులు భయకంపితులయ్యారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. ట్రాఫిక్ పోలీసులు జోక్యం చేసుకొని వాహనాలను సేవామార్గం వైపు మళ్లించారు. సమాచారం తెలియడంతో కంచరపాలెం సీఐ చంద్రశేఖర్, ఎస్.ఐ. ఉమావెంకటేశ్వరరావు హుటాహుటిన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. స్థానికులను అడిగి ప్రమాదానికి కారణాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చంద్రశేఖర్ తెలిపారు. రామయమ్మకు భర్త, ఓ పాప ఉన్నట్లు కంచరపాలెం పోలీసులు తెలిపారు.

తిడతారేమోనన్న భయంతో బాలుడు ఆత్మహత్య

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఆటాడుకుంటున్న సమయంలో అన్నదమ్ముల మధ్య గొడవ జరిగింది. ఇద్దరూ తోసుకున్నారు. దీంతో చిన్నోడు రాయి తీసి పెద్దోడిని కొట్టాడు. అన్నయ్య తల నుంచి రక్తం రావడంతో తమ్ముడు భయపడ్డాడు. అమ్మ, నాన్న వస్తే తగువేమిట్రా...? అని మందలిస్తారేమోనన్న భయాందోళనతో ఆ 13 ఏళ్ల బాలుడు బొద్దింకలను చంపే పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం రాత్రి జరిగిన ఈ ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. రెండో పట్టణ పోలీసుల కథనం ప్రకారం.. పట్టణంలోని శివాలయం వీధిలో నివాసం ఉంటున్న జి.రమేష్, భారతి దంపతులకు ఇద్దరు పిల్లలు. వీరు గంటస్తంభం సమీపంలో రోడ్డుపై మసాలా సామగ్రిని విక్రయిస్తూ జీవనం సాగిస్తుంటారు. పిల్లలిద్దరూ ఇంటి దగ్గర ఉన్నారు. ఇంట్లో ఇద్దరూ ఆడుకుంటుండగా ఆట వస్తువుల కోసం ఘర్షణ పడ్డారు. ఇద్దరూ స్వల్పంగా కొట్టుకున్నారు. ఈ విషయం తెలిస్తే నాన్న, అమ్మ మరింత కోప్పడతారని భయంతో చిన్నోడు జి.విశాల్(13) ఇంట్లో మూల ఉన్న బొద్దింకలను చంపే పురుగు మందును తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే విషయం తెలుసుకొని వెంటనే వారు కేంద్ర ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం విశాల్ ప్రాణాలు విడిచాడు. విశాల్ ప్రస్తుతం అయిదో తరగతి చదువుతున్నాడు. రూరల్ హెచ్‌సీ వీడీ పాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



విశాల్ మృతదేహం

రైలు ఢీకొని వ్యక్తి దుర్మరణం

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస రైల్వే కేబిన్-పాత రైల్వేస్టేషన్ మధ్యలో సోమవారం రైలు ఢీకొని ఇదే మండలం గొల్లలపాలానికి చెందిన బేతా దాసు(54) దుర్మరణం చెందారు. ఈ సంఘటనపై అందిన సమాచారం మేరకు విజయనగరం ప్రభుత్వ రైల్వే ఎస్.ఐ. సి.హెచ్.ఎల్.ఎన్. శ్రీనివాస్ కేసు నమోదు చేశారు. హెడ్‌కానిస్టేబుల్ వి.ఎన్.మూర్తితో సంఘటన స్థలానికి చేరుకుని మృతుని ఆచూకీ తెలుసుకున్నారు. మృతదేహాన్ని శవపరీక్ష కోసం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్థులకు సమాచారం తెలియడంతో వారంతా తరలివచ్చారు. వారిచ్చిన సమాచారం ప్రకారం.. దాసు ఇదే మండలం కొండడాబాలు ఆర్సీఎం ఉన్నత పాఠశాలలో కార్యాలయ సబార్డినేటర్(ఓఎస్)గా పనిచేసేవారు. ఈ పాఠశాలను మూసివేయడంతో ఆర్సీఎంకి చెందిన విజయనగరంలోని సెయింట్ ఆంథోని పాఠశాలకు డిప్యుటేషన్ వేశారు. రికార్డు అసిస్టెంట్‌గా ఉద్యోగోన్నతిలో ఉండడంతో ప్రస్తుతం ఇందుకు సంబంధించిన దస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నారు. ప్రతిరోజూ గొల్లలపాలెం నుంచి కొత్తవలస వచ్చి ఇక్కడినుంచి రైలులో విజయనగరం రాకపోకలు సాగిస్తున్నారు. నెలవారీ సీజన్ టికెట్(ఎంఎస్‌టీ) గడువు అయిపోవడంతో కొత్తపాసు తీసుకుని వస్తానని ఇంటినుంచి పయనమైనట్లు చెబుతున్నారు. రైలు ఎక్కడానికి, తిరిగి వచ్చేటప్పుడు స్టేషన్ నుంచి కొత్తవలస కూడలిలోని రైల్వేగేటు వరకు పట్టాల పక్కనుంచి రాకపోకలు సాగించడం ఈయనకి అలవాటుగా చెబుతున్నారు. ఈ అలవాటు ప్రకారం రైల్వేస్టేషన్‌కి వెళ్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి రైలుకింద పడి ఉంటారని అనుమానిస్తున్నారు. ఈయనికి భార్య, ఇంటర్మీడియట్, 8వ తరగతి చదువుతున్న కుమార్తె, కుమారుడు ఉన్నారు. దాసు దుర్మరణంతో స్వగ్రామంలో విషాదం చోటుచేసుకుంది.

20 మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలోని వేపాడ మండలంలోని విల్లువర్తి గ్రామంలో 20 మద్యం బాటిళ్లుతో వెళ్తున్న ఒక వ్యక్తిని ఆబ్కారీ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన్ని విచారించగా, విశాఖపట్నం జిల్లా కె.కోటపాడు మండలంలోని ఆనందపురం గ్రామంలో ఉన్న సంపత్ వైన్స్ అనే మద్యం దుకాణం నుంచి సరకు తీసుకువస్తున్నట్లు విచారణలో అంగీకరించాడని ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ఎంవీఎస్ లోకేశ్వరరావు పేర్కొన్నారు.

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 85; డ్రెస్డ్: 140; స్కిన్‌లెస్: 150; వెన్‌కాబ్: లైవ్: 87; డ్రెస్డ్: 122; స్కిన్‌లెస్: 144, సుగుణ: లైవ్ 90; డ్రెస్డ్: 131; స్కిన్‌లెస్: 153.

నిమ్మలపాలెంలో జ్వరాలు

కొత్తవలస, న్యూస్‌టుడే: మండలంలోని నిమ్మలపాలెంలో ప్రజలను జ్వరాలు వణికిస్తున్నాయి. నిమ్మలపాలెం కూడలి ప్రాంతంలో నివాసముంటున్నవారు ఎక్కువగా వాటి బారిన పడ్డారు. జ్వరానికి గురైనవారు నిస్సత్తువకి గురవుతున్నట్లు చెబుతున్నారు. ఈ గ్రామం వియ్యంపేట పీహెచ్‌సీ పరిధిలోని ఉత్తరాపల్లి ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలో ఉంది. ఈ ఉపకేంద్రానికి ఏఎన్ఎం గాని, రెండో ఏఎన్ఎం గాని లేరు. ప్రజలు ఎటువంటి అనారోగ్యానికి గురైనా పీహెచ్‌సీని, కొత్తవలసలోని ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. ఎక్కువమంది కొత్తవలసలోని ప్రైవేటు ఆసుపత్రులనే ఆశ్రయిస్తున్నారు. ఆరోగ్య సహాయకులు సత్యారావు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారు. కొందరికి ప్లేట్‌లెట్ తగ్గుతున్నట్లు సమాచారం. ఈ పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యాధికారులకి ఒకరు డిప్యుటేషన్‌లో ఉన్నారు. ఉన్న ఒక్క వైద్యాధికారి సెలవులో ఉన్నట్లు వైద్యసిబ్బంది చెబుతున్నారు. దీనివల్ల పీహెచ్‌సీ పరంగా సరైన వైద్య సహాయం అందడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. పీహెచ్‌సీకి చెందిన ఎంపీహెచ్‌ఈవో ప్రసాద్, ఆరోగ్య సహాయకులు సత్యారావు సోమవారం గ్రామాన్ని సందర్శించి జ్వరాల పరిస్థితిపై గ్రామపెద్ద గొంప దుర్గాఉమేష్‌తో చర్చించారు.

శృంగవరపుకోట

పట్టణంలో సినిమాలు

● ఎస్.కోటలో.. శ్రీనివాస: నేనే రాజు నేనే మంత్రి వెంకటేశ్వర: జయ జానకి నాయక ● కొత్తవలసలో.. శ్రీజయ(ఏసీ డీటీఎస్): నేనే రాజు నేనే మంత్రి, శ్రీలక్ష్మీనరసింహ(ఏసీ డీటీఎస్): జయ జానకి నాయక, రాజా సినీమాక్స్(ఏసీ డీటీఎస్): లై

ఉరుములు, పిడుగులు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: మండలంలో సోమవారం సాయంత్రం ఏర్పడిన వాతావరణ మార్పులతో సమస్యలు తలెత్తాయి. ఉరుములు, మెరుపులు పెద్ద శబ్దాలతో వచ్చాయి. దీంతో అంతర్జాలం సమస్య ఏర్పడింది. విద్యుత్తుకి తీవ్ర అంతరాయం ఏర్పడింది. లక్కవరపుకోటలో ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోయింది. విద్యుత్తు తీగలు తెగిపడ్డాయి. పిడుగుల శబ్దంతో కొన్ని విద్యుత్తు బల్బులు కాలిపోయాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



అప్పన్నపాలెంలో శ్రీకృష్ణుడి విగ్రహానికి భక్తుల పూజలు

బొద్దాం(వేపాడ), న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం వైభవంగా నిర్వహించారు. కొత్తబొద్దాం రాధాకృష్ణ ఆలయంలో శంకరం పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. రామస్వామిపేటలో పలువురు చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణతో అలరించారు. కృష్ణారాయుడుపేట, బక్కునాయుడు పేట తదితర గ్రామాలలో వేడుకలను జరిపారు. సాయంత్రం ఉట్టికొట్టే కార్యక్రమంలో యువకులంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస, దేవాడల్లోని పాఠశాలల్లో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పాఠశాలల యాజమాన్యాలు నిర్వహించి ఈ కార్యక్రమ ఉద్దేశాన్ని విద్యార్థులకు తెలియజేశారు. బీవీకేకి చెందిన స్థానిక విజ్ఞాన భారతి ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ డీవీవీ రమణమూర్తి, కరస్పాండెంట్ ఎం.ఎస్.ఎస్.శర్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు వేషధారణ పోటీలు నిర్వహించి విజేతలకు, పాల్గొన్న వారికి బహుమతులు అందజేసి అభినందించారు. స్థానిక అమర్ కౌముది పాఠశాలలో ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, డీన్ ఆదిమూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా ఉట్టికొట్టు పోటీ నిర్వహించారు. స్థానిక అభ్యాస్ పాఠశాలలో ప్రిన్సిపల్ జగదీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. దేవాడలోని అమరావతి పాఠశాలలో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కోటిన మహేశ్వరరావు ఆధ్వర్యంలో ఏవో ఎం.వి.రమణ, తెలుగు ఉపాధ్యాయులు, గేయ రచయిత ఎం.ఎస్. రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోట పట్టణంలోని కేంబ్రిడ్జి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇందుకూరి రఘురాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణ, గోపికల నృత్యాలు, ఉట్టికొట్టడం వంటి కార్యక్రమాలు సాగాయి. ప్రిన్సిపల్ వరలక్ష్మి కృష్ణాష్టమి ప్రాముఖ్యం వివరించారు. శ్రీవాసవీ పాఠశాలలో కరస్పాండెంటు గొగాడ అరుణ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలతో అలరించారు. సర్వేపల్లి పాఠశాలలో కరస్పాండెంటు సి. హెచ్.సన్యాసిరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ పి.పైడిరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అమర్‌కౌముది పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రదీప్ కృష్ణాష్టమి ప్రాముఖ్యం వివరించారు. డీన్ ఆదిమూర్తి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అప్పన్నపాలెం(కొత్తవలస), న్యూస్‌టుడే: అప్పన్నపాలెంలోని శ్రీపార్థసహిత శ్రీకృష్ణ ఆలయంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమిని వేడుకగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. తెలుగురైతు జిల్లా అధ్యక్షులు తిక్కాన చినదేముడు, గ్రామ సర్పంచి తిక్కాన మహాలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. తుమ్మికాపల్లి ఓంకార ఆశ్రమంలో సాధుమాత సావిత్రమ్మ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమిని నిర్వహించారు. దెందేరులోని శ్రీకృష్ణ ఆలయంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి మధ్యాహ్నం అన్నసమారాధన చేశారు. చింతలపాలెం, గొల్లలపాలెం, గొల్లపేట, చినరావుపల్లి తదితర ప్రాంతాల్లో కృష్ణాష్టమిని వేడుకగా నిర్వహించారు. పలుచోట్ల అన్నదానాలు చేశారు. సాయంత్రం ఉట్టికొట్టు సంబరం నిర్వహించారు.

ముసిడిపల్లి(శృంగవరపుకోట (గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని ముసిడిపల్లి పంచాయతీ తాటిపూడి గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం సాయంత్రం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. బాలికలు పలురకాల నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఎస్.కోట తలారీ పంచాయతీ చుక్కవానిపాలెం గ్రామంలో యాదవ కులస్థులు శ్రీకృష్ణ ఆలయంలో ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధన, సాయంత్రం తప్పెటగుళ్ల ప్రదర్శన ఏర్పాటు చేశారు.



శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో తాటిపూడి గురుకుల కళాశాల విద్యార్థినులు



అప్పన్నపాలెంలో గరిడి పాట పడుతున్న తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు చినదేముడు



రంగారాయపురంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జడ్పీటీసీ సభ్యుడు ఈశ్వరరావు, శ్రీకృష్ణ యూత్ సభ్యులు

రంగారాయపురం, గంగుబూడి(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: మండలంలోని రంగారాయపురం, గంగుబూడి పంచాయతీ శివారు కొత్తగంగుబూడి గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. రంగారాయపురం, కొత్తగంగుబూడి గ్రామాలలో నిర్వహించిన పూజలలో జడ్పీటీసీ సభ్యులు కరెడ్ల ఈశ్వరరావు పాల్గొన్నారు. రంగారాయపురంలో శ్రీకృష్ణా యూత్ సంఘ సభ్యులు ప్రత్యేక దుస్తులు ధరించి పూజలలో పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: కృష్ణాష్టమి పురస్కరించుకుని లక్కవరపుకోటలో ఉన్న విజ్ఞాన భారతి పాఠశాలలో చిన్నారుల వేషధారణలు అలరించాయి. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఉట్టి కొట్టే కార్యక్రమం ఆకట్టుకుంది.

జామి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన జామి శఖీదిలో గల కృష్ణాలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉట్టికొట్టే కార్యక్రమం ఏర్పాటు చేశారు. పురాతన వేణుగోపాలస్వామి ఆలయంలో ఉత్సవ విగ్రహాలను పురవీధుల గుండా ఊరేగించారు. రామభద్రపురం కృష్ణాలయంలో పూజలు, అన్నదాన, ఉట్టికొట్టే కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

జనచైతన్య యాత్రలను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రామ్‌ప్రసాద్

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: సెప్టెంబరు 1 నుంచి నిర్వహించే జనచైతన్య యాత్రలను విజయవంతం చేయాలని తెదేపా మండల అధ్యక్షులు జి. సింహాచలంనాయుడు కోరారు. సోమవారం ఉదయం మండల పార్టీ సమావేశం ఎస్.కోటలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనచైతన్య యాత్రల్లో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ప్రజల సమస్యలు కూడా నమోదు చేసుకొని పరిష్కరించే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేసి ఆమోదించారు. మండలానికి 800 గృహాలు మంజూరు చేయడంపై ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్.కోట పట్టణంలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ మంజూరుకు గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి లోకేష్‌కు ప్రతిపాదనలు పంపాలని ఎమ్మెల్యేను కోరుతూ తీర్మానించారు. పైలెట్ ప్రాజెక్టు నీటిని మూలబొడ్డవర పంచాయతీలో బొడ్డపాడు, లక్ష్మీపురం, తిమిడి పంచాయతీలో దుర్గకాలనీకి అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ తీర్మానించారు. వెంకటరమణపేట పంచాయతీలో ప్రాథమికోన్నత పాఠశాలకు అదనపు గదులు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు నానిగిరి రమణాజీ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జె. రామసత్యం, ఎస్.కోట సర్పంచి అంబటి లక్ష్మి పట్టణ పార్టీ అధ్యక్షులు బుగత వెంకటేశ్వర్రావు, కార్యదర్శి రమేష్, ఆర్. లక్ష్మి, కె.మల్లేశ్వర్రావు, గొగాడ సత్యవతి, కె.విశ్వేశ్వర్రావు, కె.సన్యాశినాయుడు, జి.సత్యారావు, ఎస్.రామకృష్ణ పాల్గొన్నారు.

రైవాడ నీరు రైతులకు అందించాలి

వేపాడ, న్యూస్‌టుడే: రైవాడ నీటిని రైతులకు అందించడం ద్వారా సాగునీటి సమస్యను తీర్చవచ్చని మండల తెదేపా అధ్యక్షుడు శానాపతి తాతారావు సోమవారం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎమ్పీడీఓ కార్యాలయంలో పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన మూడేళ్లలో జడ్పీ ఛైర్‌పర్సన్ స్వాతిరాణి, ఎమ్మెల్యే లలితకుమారి ఆధ్వర్యంలో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. బక్కునాయుడు పేట, రాయుడు పేట, కొత్తూరు రోడ్ల అభివృద్ధికి నిధుల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని నిర్ణయించారు. దీనికి సభ్యులంతా ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు దాసరి లక్ష్మి, మహిళా తెదేపా అధ్యక్షురాలు గుమ్మిడి భారతి, జిల్లా కార్యదర్శి గొగాడ జగన్నాథంనాయుడు, సీనియరు నాయకుడు జాగరపు రామునాయుడు, జనపురెడ్డి ఈశ్వరరావు, నిరుజోగి ముత్యాలనాయుడు, పోతల వెంకటరమణ పాల్గొన్నారు.

కరవు మండలంగా ప్రకటించాలి

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: అవిశ్రాంతంగా రాష్ట్ర ప్రగతి గురించి శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై అసత్య ఆరోపణలు చేస్తూ పరుష పదజాలాన్ని వాడుతున్న వైకాపా నేత జగన్ గురించి ప్రజలకు వివరించి చెప్పాల్సిన పరిస్థితులు ఉన్నాయని ఎస్.కోట నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త కేబీపీ రామ్‌ప్రసాద్ తెలిపారు. సోమవారం లక్కవరపుకోట మండల తెదేపా సమావేశం మండల తెదేపా అధ్యక్షుడు చొక్కాకుల మల్లునాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ ఆర్థిక దొంగగా పేర్గాంచి ప్రజల దృష్టిని మరల్చడానికి పరుష పదజాలాన్ని ముఖ్యమంత్రిపై ఎక్కుపెడుతున్నాడన్నారు. అటువంటి వ్యక్తిత్వం కలిగిన వారి గురించి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. వర్షాభావం కనిపిస్తుందని, మండలాన్ని కరవు మండలంగా అధికారులు ప్రకటించాలని కోరారు. అర్హులందరికీ గృహాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ తీర్మానం చేశారు. జడ్పీటీసీ సభ్యులు కరెడ్ల ఈశ్వరరావు, లక్కవరపుకోట ప్రాథమిక ఆరోగ్యకేంద్ర ఛైర్మన్ కొట్యాడ ఈశ్వరరావు, జామి జడ్పీటీసీ సభ్యుడు పెదబాబు, తెదేపా నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

స్థానికులకు ఉపాధి కల్పించండి

రెల్లిగైరమ్మపేట(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: కర్మాగారంలోని పనులు చేయడానికి ఇతర ప్రాంతాల నుంచి వాహనాలు తీసుకురావాల్సిన అవసరం లేదు.. స్థానికంగా అనేక వాహనాలు ఉన్నాయి.. మా వాహనాలకు పనులు కల్పించండి అంటూ లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు, లారీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు భీశెట్టి బాబ్జి ఆధ్వర్యంలో లారీ యజమానులు రెల్లిగైరమ్మపేటలో ఉన్న మా మహామాయ కర్మాగార డిప్యూటీ మేనేజరు శ్రీహర్షకు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. కొత్తవలసలో ఆరు మండలాలను పరిధిలోకి తీసుకుని అసోసియేషన్‌గా ఏర్పడ్డామని రెండేళ్లుగా సేవలు అందిస్తున్నామని ఆయన వివరించారు. కర్మాగారం నుంచి సరుకులు తీసుకువెళ్లడానికి, తీసుకురావడానికి లారీలను పంపగలమని చెప్పారు. మా మహామాయ కర్మాగార డిప్యూటీ మేనేజరు శ్రీహర్ష మాట్లాడుతూ పరిస్థితిని కర్మాగార యాజమాన్య దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ స్థానికంగా వాహనాలు అందుబాటులో ఉన్నా ఇతరులను పిలవడం సమంజసం కాదన్నారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. లారీ ఓనర్సు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు లెంక సంజీవరావు, కార్యదర్శి పి.రామారావు, మండల లోక్‌సత్తా పార్టీ అధ్యక్షులు కేవీ నాగేశ్వరరావు, లారీ ఓనర్సు అసోసియేషన్ నాయకులు, సభ్యులు, లోక్‌సత్తా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పేదలకు చీరల పంపిణీ



పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ నిర్వాహకులు

కొత్తవలస, న్యూస్‌టుడే: శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీసూర్య చారిటబుల్ ట్రస్ట్ తరఫు 70 మంది పేద మహిళలకు సోమవారం ట్రస్ట్ ఛైర్మన్, కొత్తవలస మాజీ సర్పంచి గొరపల్లి సుజాత, మేనేజింగ్ డైరెక్టర్ గొరపల్లి వేలంగిని సుజాత చీరలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమరపల్లి అర్జున, అమరపల్లి శ్రీను పాల్గొన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తవలస మేజరు పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పంపిణీ కోసం ట్రస్ట్ తరఫున నోటు పుస్తకాలు, పెన్నులు సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులకు అందజేశారు.

శృంగవరపుకోట

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

గోల్డ్‌స్టార్ కూడలి(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: మండలంలోని జమ్మాదేవిపేట పంచాయతీ గోల్డ్‌స్టార్ కూడలికి సమీపంలో ఉన్న పాల్ మెమోరియల్ సొసైటీ సహకారంతో పాల్ మెమోరియల్ చర్చి ఆవరణలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహక బృందం తెలిపారు. విశాఖకు చెందిన శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి నుంచి వైద్యనిపుణులు వస్తారని చెప్పారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం ఉంటుందని తెలిపారు.

చంద్రన్న బీమా నగదు చెల్లింపు

చినగుడిపాల(వేపాడ), న్యూస్‌టుడే: మండలంలోని చినగుడిపాల గ్రామానికి చెందిన లండ రమణ(52) దహన సంస్కారాల నిమిత్తం తక్షణ సహాయంగా రూ.5000 చంద్రన్న బీమా సొమ్మును అందించినట్లు వెలుగు ఏపీఎం ఎ.వెంకటరమణ సోమవారం తెలిపారు. బీమాదారు అయిన రమణ అనారోగ్యం కారణంగా మృతి చెందినట్లు చెప్పారు. కుటుంబీకులు ఇచ్చిన సమాచారం మేరకు మృతుడి భార్య రాములమ్మకు ఈ సొమ్మును అందించారు. మిగిలిన రూ.25,000 నామినీ బ్యాంకు ఖాతాకు జమ చేస్తామని పేర్కొన్నారు. గ్రామపెద్ద శీరంరెడ్డి నాయుడు, వెలుగు సీసీ బి.ఎ.నాయుడు, బీమామిత్ర ఉన్నారు.

ప్రతిపక్ష నేత తీరు దారుణం: ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లలితకుమారి

కొత్తవలస, న్యూస్‌టుడే: వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మాటతీరుతో ఆయన ప్రతిపక్ష నేత అని చెప్పుకోవడానికి కూడా సిగ్గుగా ఉందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి వ్యాఖ్యానించారు. 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విషయంలో ఆయన చేస్తున్న అనుచిత వాఖ్యలు చాలా దారుణంగా ఉన్నాయన్నారు. తెదేపా కొత్తవలస మండల సమావేశం స్థానిక కార్యాలయంలో సోమవారం మండలశాఖ అధ్యక్షులు కోళ్ల వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్ష నేత వ్యాఖ్యలను ప్రతిఒక్కరూ ఖండించాలని కోరారు. అధికార దాహంతో విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. త్వరలో పార్టీపరంగా చేపట్టబోతున్న ఇంటింటికి తెదేపా కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు. మండల పరిషత్తు ఇన్‌ఛార్జి మండలాధ్యక్షులు పొలమరశెట్టి రాజన్న, పట్టణ శాఖ అధ్యక్షులు కొరుపోలు అప్పారావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు యల్లపు సూరిబాబు మాట్లాడారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

104 వైద్య సమాచారం

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో మంగళవారం 104 వైద్యసేవలు లభిస్తాయి. కొట్టాం, వియ్యంపేట, కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వినాకపల్లి, ఎస్.కోటతలారీ, రామలింగాపురం, చీడివలస, గొల్లలపాలెం, ఆర్.సి.పురం గ్రామాలలో వైద్యసిబ్బంది సేవలు అందిస్తారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



సూర్యం చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు

భీమసింగి(జామి), న్యూస్‌టుడే: ఇటీవల మృతిచెందిన మండల తెదేపా సీనియర్ నాయకుడు, భీమసింగి గ్రామానికి చెందిన మజ్జి సూర్యం(85) కుటుంబాన్ని గజపతినగరం ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు సోమవారం పరామర్శించారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు. ఈ సందర్భంగా సూర్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట జి.జయరావు, కొత్తలి సూర్యారావు, ధనియాల పైడిరాజు, ఎన్నింటి అప్పలరాజు, శాసనాపల్లి, వెంకటరాజుపాలెం, ఎం.కె.వలస, సర్పంచులు ఆకిరి పైడారావు, ఎస్.రామమూర్తి, పి.స్వామినాయుడు ఉన్నారు.

మిషన్ అంత్యోదయ

..పేదరికం నిర్మూలనే లక్ష్యం!

(మొదటిపేజీ తరువాయి) పేర్కొన్నారు.

184 గ్రామాల ఎంపిక..

మిషన్ అంత్యోదయలో భాగంగా దేశంలో 50 వేల పంచాయతీలు, ఒక కోటి కుటుంబాలను సంపూర్ణ అభివృద్ధి చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. మన రాష్ట్రంలో 2,584 గ్రామ పంచాయతీలను ఎంపిక చేశారు. మన జిల్లాలో 920 గ్రామ పంచాయతీలకుగానూ 184 పంచాయతీలను ఎంపిక చేసేందుకు అధికారులు నిర్ణయించారు. ఈ 184 పంచాయతీల్లో కనీసం నాలుగైదు గ్రామాలకు తగ్గకుండా మిషన్ అంత్యోదయ కార్యక్రమానికి గ్రామాలను ఎంపిక చేయాల్సి ఉంటుంది. అయితే జిల్లా అధికారులు మండలాల వారీగా ఎంపిక చేసి గ్రామాల సంఖ్య ఇలా ఉంది. గుర్ల మండలంలో 7 పంచాయతీలు, దత్తిరాజేరు 7, గంట్యాడ 7, సీతానగరం 6, తెర్లాం 6, జియ్యమ్మవలస 6, కొమరాడ 6, ఎల్ కోట 6, బొబ్బిలి 6, మెంటాడ 6, వేపాడ 6, చీపురుపల్లి 6, గజపతినగరం, గరివిడి, పాచిపెంట, జీఎల్‌పురం, పూసపాటిరేగ, బొండపల్లి, డెంకాడ, నెల్లిమర్ల, పార్వతీపురం, ఎస్.కోట, బాడంగి, గరుగుబిల్లి, జామి, కొత్తవలస, బలిజిపేట, మెరకముడిదాం, కురుపాం, బోగాపురం, రామభద్రపురం, మక్కువ, సాలూరు, విజయనగరం మండలాల్లో అయిదేసి గ్రామాల చొప్పున ఎంపిక చేశారు.

ఎంపిక ఎలాగంటే.. : ఈ కార్యక్రమానికి గ్రామాల ఎంపికకు ప్రభుత్వం కచ్చితమైన మార్గదర్శకాలను జారీ చేసింది. జిల్లా కలెక్టరు ఈ గ్రామాలను మండల కమిటీల సహాయంతో ఎంపిక చేస్తారు. ఎంపీడీఓ ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీ గ్రామాలను ఎంపిక చేస్తుంది. ఎంపిక చేసిన గ్రామాల జాబితాలను మండల కమిటీ ఆమోదంతో కలెక్టరుకు పంపిస్తారు. ఆ జాబితాలను నెల రోజుల్లోగా కలెక్టరు అందజేయాలి. ఎంపిక పారదర్శకంగా జరగాలని అధికారులు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఈ అంశాల ఆధారంగానే.. : ● బహిరంగ మలవిసర్జన లేనివి ● స్వయం సహాయక సంఘాలు బాగా నడుస్తున్నవి ● జల సంరక్షణలో ఆదర్శంగా ఉన్నవి ● సన్‌సద్ ఆదర్శ్ గ్రామ్ యోజన పంచాయతీలు ● అర్బన్ క్లస్టర్ గ్రామ పంచాయతీలు ● నేరాలు, తగాదాలు లేనివి ● అవార్డులు పొందినవి * రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన ఏవైనా ప్రత్యేక గ్రామ పంచాయతీలను ఎంపిక చేయాల్సి ఉంటుంది.

ఎంపికైతే ఇవి తప్పక చేయాలి: ● ఎంపిక చేసిన గ్రామ పంచాయతీలు పేదరికం లేని గ్రామంగా తీర్చిదిద్దుతామని తీర్మానం చేయాలి ● గ్రామ పంచాయతీలు పూర్తిస్థాయిలో పారదర్శకంగా ఉండాలి ● గ్రామంలో ప్రతి ఇంటికి సూక్ష్మ ప్రణాళికను తయారు చేస్తామని స్వయం సహాయక సంఘాలు తీర్మానం చేయాలి ● ప్రజల భాగస్వామ్యంతో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిలను రూపొందించాలి *మానవ వనరులు, సంస్థలను గుర్తించాలి ● ఈ మిషన్ అంత్యోదయ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలి.

ఏం సాధించాలనంటే..: ● మిషన్ అంత్యోదయలో భాగంగా కుటుంబ వికాసం, గ్రామ వికాసాన్ని సాధిస్తారు. ● ఒక కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా నెలకు కనీసం రూ.10 వేల ఆదాయం వచ్చేలా చేస్తారు. * నీటి కుంటల నిర్మాణం, చెక్‌డ్యాంలు, సూక్ష్మనీటి పారుదల చెరువుల్లో పూడికతీతలు, వర్మీ కంపోస్టు యూనిట్ల ఏర్పాటు, పండ్ల తోడల పెంపకం, పశుగ్రాస, క్షేత్రాల ఏర్పాటు, ఎన్‌టీఆర్ జలసిరి, సాగునీటి సదుపాయాలను కల్పిస్తారు. ● 18 నుంచి 45 ఏళ్ల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అంశాలపై తగిన శిక్షణలు ఇస్తారు. ● ఉపాధి హామీ పథకంలో 100-150 రోజుల పనిదినాలు కల్పిస్తారు. ● సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను అభివృద్ధి చేస్తారు. ● వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ శాఖలు, పశుసంవర్ధక శాఖ, చేపక పెంపకం వంటి అంశాలపై జీవనోపాదులు పెంపొందిచేందుకు కృషి చేస్తారు. ● ఎంపిక చేసిన గ్రామాల్లో అన్ని గృహాలకు తాగునీటి సదుపాయం కల్పిస్తారు. ఒక ఇంటి నుంచి 50 మీటర్ల దూరంలోనే తాగునీరు అందేవిధంగా ఏర్పాట్లు చేస్తారు. ● వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతల తవ్వకం, ఘన, ద్రవ వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. ● గ్రామాల్లో అంటురోగాలు వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు తీసుకుంటారు. రోగాలను నయం చేసుకునేందుకు అధిక వ్యయం కాకుండా చూస్తారు. ● గ్రామాల్లో గల ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పరికరాల కొనుగోలు, ఆసుపత్రుల్లో ప్రసవాలు, గర్భిణులకు, చిన్నపిల్లలకు 100 శాతం టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. * పాఠశాలల్లో వంద శాతం పిల్లల నమోదు, అదనపు భవనాల నిర్మాణం, నూతన భవనాల నిర్మాణం, క్రీడా మైదానాలను అభివృద్ధి చేస్తారు. ● పౌష్టికాహార లోపంతో మాతాశిశు మరణాలు లేకుండా చూస్తారు. ● గ్రామ పంచాయతీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, శ్మశానవాటికల్లో అన్ని సదుపాయాలు కల్పిస్తారు. ● మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు ఇస్తారు. ● గ్రామాల్లో అన్ని రకాల రహదారులను నిర్మిస్తారు.

సంపూర్ణ అభివృద్ధి సాధిస్తాం..: మిషన్ అంత్యోదయ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 920 పంచాయతీలకుగానూ 184 గ్రామాలను తొలి విడతగా ఎంపిక చేస్తాం. వీటికి సంబంధించిన పూర్తిస్థాయి మార్గదర్శకాలను ఎంపీడీఓకు పంపించాం. మండల స్థాయి కమిటీలు నిర్ణయించి ఈ గ్రామాలను ఎంపిక చేసి తుది జాబితాలు మాకు పంపిస్తారు. ఎంపిక చేసిన గ్రామాల్లో 2019 అక్టోబరు 2 నాటికి సంపూర్ణ అభివృద్ధిని సాధించేందుకు కృషి చేస్తాం.


- బి.సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి

భూములు మింగిన ఘనుడు విజయనగరంలో తిష్ఠ వేశాడు

(మొదటిపేజీ తరువాయి) కొందరు సర్వే శాఖ అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. గణేశ్వరరావు అక్రమాలపై కొన్ని రోజుల కిందటే జిల్లా సర్వే శాఖకు చెందిన అధికారుల్ని సైతం సిట్ ప్రశ్నించినట్లుగా తెలుస్తోంది. 2009లోనే ఆయన ఆదాయానికి మించి ఆస్తులున్నాయన్న కారణంగా ఏసీబీ అరెస్టు చేసినట్లుగా తెలుస్తుంది. అయితే సదరు కేసు ఉన్న వ్యక్తి మళ్లీ విధుల్లోకి ఎలా వచ్చారన్న విషయంపైనా ఆరా తీస్తున్నారు.

గణేష్... మామూలోడు కాదు...

● అనిశా అధికారులపై కుక్కలను ఉసిగొల్పాడు! ● నాలుగేళ్లే పనిచేసినా చేయాల్సిందంతా చేసేశాడు ● ఆయన ధ్యాసంతా రికార్డుల దిద్దుబాటుపైనే



గణేశ్వరరావు అక్రమాల్ని వివరిస్తున్న విశాఖ సీపీ యోగానంద్

న్యూస్‌టుడే, విశాఖపట్నం

భూ రికార్డుల తారుమారు వ్యవహారంలో సర్వేశాఖ ఇన్‌స్పెక్టర్ జి.ఎల్.గణేశ్వరరావును సిట్ అరెస్టు చేయడంతో ఆ శాఖలో అలజడి మొదలైంది. విజయనగరం జిల్లాకు చెందిన గణేశ్వరరావు విశాఖలో నాలుగేళ్లు మాత్రమే పనిచేసినా రికార్డులను వశపర్చుకొని అందిన కాడికి దండుకోవడంలో సిద్ధహస్తుడిగా పేరొందారు. సర్వీసులో ఒకసారి ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అతనిపై అనిశా అధికారులు దాడులు చేస్తే తన పెంపుడు శునకాలను వారిపై ఉసిగొలిపినట్టు సర్వేశాఖలో చెప్పుకుంటారు. విజయనగరంలో పనిచేస్తున్న కాలంలోనూ విశాఖ భూములపై ఒక కన్నేసి ఉంచాడు. మాన్సాస్ భూముల రికార్డులే కాకుండా, రెవెన్యూ భూములకు సంబంధించిన పూర్తి సమాచారం ఆకళింపు చేసుకున్న అతడు తన చతురతను ఉపయోగించి చక్రం తిప్పేవాడు.

మాట్లాడడు కానీ మంట పెట్టేస్తాడు...

గణేశ్వరరావు విశాఖ జిల్లా భీమునిపట్నం మండల సర్వేయరుగా 1998 ప్రాంతంలో రెండేళ్లకు పైగా సేవలందించాడు. అప్పట్లో అక్కడ భూములపై కన్నేశాడు. తదుపరి మళ్లీ 2008 ప్రాంతంలో విశాఖ జిల్లాకు సర్వే శాఖ ఇన్‌స్పెక్టర్ హోదాలో వచ్చాడు. నర్సీపట్నం, పాడేరు రెవెన్యూ డివిజన్ వ్యవహారాలను పర్యవేక్షించాడు. అప్పట్లోనే విశాఖ డివిజన్ పరిధిలోకి వచ్చే కీలక మండలాలైన విశాఖ రూరల్ మండలం వైపు గణేశ్వరరావు దృష్టి మళ్లిందని సర్వే, రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. కార్యాలయంలో పనిచేసిన సమయంలో పెద్దగా మాట్లాడేవాడు కాదని, కానీ తన పరపతిని ఉపయోగిస్తూ గుట్టుచప్పుడు కాకుండా రికార్డులను సంపాదించేవాడని ఆ శాఖవారే చెబుతుంటారు. సోమవారం ఉదయం నుంచి గణేశ్వరరావు అరెస్టు విషయం బయటకు పొక్కడంతో సర్వేశాఖలో గుబులు రేగుతోంది.

శంకర్రావుతోనూ సత్సంబంధాలు...

ఇంతకాలం రికార్డుల తారుమారు వ్యవహారం కేవలం ఒక్క రెవెన్యూశాఖ చుట్టూ తిరుగుతూ వచ్చింది. విజయనగరం జిల్లాకు చెందిన ఎం.శంకర్రావు విశాఖ రూరల్ తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత గణేశ్వరరావు హవా మొదలైంది. అప్పటికి విజయనగరం జిల్లాలోనే గణేశ్వరరావు పనిచేస్తున్నప్పటికీ శంకర్రావుతో సత్సంబంధాలు నెరుపుతూ వచ్చాడు. సర్వేశాఖ అధికారులకు భూములకు సంబంధించిన అన్ని అంశాలపై పూర్తి అవగాహన ఉంటుంది. దీన్ని అవకాశంగా తీసుకున్న గణేశ్వరరావు తన శాఖలో ఉన్న పరిచయస్తుల ద్వారా చక్రం తిప్పేవాడు. దీంతో విశాఖ రూరల్ మండల పరిధిలోని పరదేశిపాలెంలో పలు రికార్డులు తారుమారు అయ్యాయి.

అనుబంధం ఉన్నవారిలో గుబులు

గణేశ్వరరావు అరెస్టు నేపథ్యంలో ఈయనతో అనుబంధం ఉన్న సర్వేశాఖ ఉద్యోగుల్లో గుబులు రేగుతోంది. తాను ఇక్కడ పనిచేయకున్నప్పటికీ రికార్డులను మాత్రం గణేశ్వరరావు సంపాదించగలిగేవాడని తెలుస్తోంది. కేవలం ఒక్క తహసిల్దార్ ప్రమేయంతోనే ఇదంతా జరగదని, శాఖలో ఎవరో ఒకరు ఈయనకు దస్త్రాలు చేరవేసి ఉంటారనే ప్రచారం సాగుతోంది. రికార్డుల తారుమారు వ్యవహారంలో ఇప్పటికే సిట్ శంకర్రావును అరెస్టు చేసింది. తాజాగా గణేశ్వరరావును అరెస్టు చేశారు. ఇక ఎవరి పేరున రికార్డులు దిద్దుబాటు చేశారో వారిని అరెస్టు చేసే విషయంపై సిట్ దృష్టి సారించింది. అంతేకాకుండా సర్వేశాఖలో గణేశ్వరరావుతో అనుబంధం ఉన్న వ్యక్తుల వివరాలను ఆరా తీస్తోంది. రెవెన్యూ రికార్డుల గల్లంతు, తారుమారు వ్యవహారంలో సర్వేశాఖ పాత్రపైనా ఆరా తీస్తుండడంతో సర్వేశాఖలో ప్రకంపనలు సృష్టిస్తోంది.

ఏడీ పోస్టుపై కన్నేసి...

గణేష్‌కుమార్ సర్వేశాఖ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై 2008లో విశాఖ జిల్లాకు వచ్చారు. అప్పటి వరకు విశాఖ జిల్లా ఏడీగా పనిచేసిన కుమార్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది. దీంతో ఇన్‌స్పెక్టర్లలో తానే సీనియర్ అయినందున ఇన్‌ఛార్జి (ఎఫ్ఏసీ)గా వచ్చేందుకు తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేశాడు. విజయనగరం జిల్లాకు చెందిన మాజీ మంత్రి ఒత్తిడితో ప్రభుత్వం గణేశ్వరరావుకు ఇన్‌ఛార్జి బాధ్యతలను అప్పగించింది. దీంతో ఇన్‌ఛార్జి ఏడీగా బాధ్యతలు చేపట్టారు. అప్పటికే గణేశ్వరరావు ఇంటిపై అనిశా దాడులు చేయడం, ఈయన నియామకం వివాదస్పదంగా మారడంతో ప్రభుత్వం వెనువెంటనే తన నిర్ణయాన్ని పునః సమీక్షించింది. వేరొక అధికారినిగా ఏడీగా నియమించింది. ఎన్నో పైరవీలు చేసి తెచ్చుకున్న ఏడీ పోస్టులో గణేశ్వరరావు ఒకే ఒకరోజు పనిచేశాడు. పొరపాటున ఎక్కువ కాలం పనిచేసి ఉంటే అప్పట్లోనే జిల్లాలో అనేక భూములు హాంఫట్ అయిఉండేవని తాజా ఘటనలు రుజువుచేస్తున్నాయి. గ్రామీణ మండల పరిధిలోని పరదేశిపాలెంలో 12 మంది వ్యక్తుల పేరిట 55.29 ఎకరాల భూములను 1బీ రిజిస్టర్‌లో దిద్దుబాటు చేయించారనే ఆరోపణలను గణేశ్వరరావు ఎదుర్కొంటున్నారు.. అయితే పరదేశిపాలెంలో రికార్డుల తారుమారుకు పాల్పడ్డ ఆరిక విప్లవకుమార్, ఒంపురెడ్డి రామునాయుడులకు మాత్రం 1బీ ఖాతా నెంబర్లు కేటాయించలేదు.

గణేశ్వరరావు హస్తం ఉన్నట్లు వెల్లడైన పరదేశిపాలెంలో దస్త్రాల దిద్దుబాటుకు గురైన భూముల వివరాలు

రికార్డులో ట్యాంపరు అయిన పేరు	సర్వేసంఖ్య	1బీ ఖాతా నెంబరు	విస్తీర్ణం (ఎకరాల్లో)
ఆరిక గుంపస్వామి తండ్రి వెర్నేలు	143/9	11	4.78
కలినకోట సింహాద్రిరాజు తండ్రి సూర్యనారాయణరావు	143/7	12	5.00
దొడ్డి సింహాచలం భర్త పరమేశు	173/1	23	3.00
దొడ్డి గోపాలకృష్ణ తండ్రి వెంకటరమణ	143/8	25	4.90
సాగిరాజు చిన్నంరాజు, తండ్రి సోమరాజు	134/2	26	4.89
పేరు లేదు	134/7	28	1.89
పూసపాటి లక్ష్మినారాయణజగన్నాథరాజు తండ్రి సత్యనారాయణ	156/6	29	4.70
పెర్లి చిలకమ్మ భర్త నాగరాజు	131/78,9,10	32	7.08
తోటకూర పుట్టయ్య తండ్రి సూర్యారావు	129/1	29	4.08
కళ్లేపల్లి నాగరాజు తండ్రి సీతారామరాజు	131/1,2	49/41	4.02
ఆరిక విప్లవకుమార్ తండ్రి శ్రీగురుస్వామి	156/3, 156/4	--	4.05
ఒంపురెడ్డిరామునాయుడు తండ్రి సూరి	146/3,146/4	--	6.96

జెండా పండగకు సర్వం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి) వెల్లడించారు.

పతాకావిష్కరణ: జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు పతాకావిష్కరణ చేసి గౌరవ వందనాన్ని స్వీకరిస్తారు. అనంతరం సందేశాన్ని ఇవ్వనున్నారు. ప్రభుత్వ శాఖల వారీగా పనితీరు కనబరిచిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేస్తారు. పాఠశాల విద్యార్థుల విన్యాసాలు, వివిధ శాఖల ప్రగతిపై శకటాలు, స్టాళ్ల ప్రదర్శనలు నిర్వహించనున్నారు. రాష్ట్ర విభజన తర్వాత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాల అజెండా ప్రధానం కానుంది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పథకం నుంచి చంద్రన్న బీమా వరకు అమలవుతున్న పథకాలపై ప్రస్తావించనున్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఆయా పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో లక్ష్యాలను వివరించనున్నారు. ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలైన భోగాపురం విమానాశ్రయం, గిరిజన విశ్వవిద్యాలయం, ఏర్పాటు అంశాలు ప్రధానం కానున్నాయి. షెడ్యూల్ కులాల కుటుంబాలకు భూమి లేని నిరుపేదలకు భూమి కొనుగోలు పథకం, పొదుపు సంఘాలకు ఆర్థిక సాయం, పెట్టుబడి నిధి, వనం మనం, జిల్లా పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, ప్రజలే ముందు, మీభూమి, క్రీడా వికాస కేంద్రాలు, పౌరసరఫరాలలో సాంకేతిక పరిజ్ఞానం, అన్న అమృతహస్తం విద్య/వైద్య పరంగా సాధించిన ప్రగతి భవిష్యత్తు లక్ష్యాలు వివరించనున్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతిచ్చి చేపడుతున్న పథకాల అమలుకు తీసుకుంటున్న చర్యలు, లక్ష్యాలు అజెండాలో పొందుపర్చారు. ఏటా వీటిపై ఇచ్చిన లక్ష్యాలు ఆచరణకు కొంత దూరమవుతున్నాయి. ఈ సారైనా లక్ష్యసాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాల్సి ఉంది.

రూ.56.71కోట్లు ఆస్తుల పంపిణీ: వివిధ ప్రభుత్వశాఖల పథకాల ద్వారా రూ.56.71 కోట్లు ఆస్తుల పంపిణీ చేయనున్నారు. 1418 లబ్ధిదారులకు అందించనున్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా 1175 మందికి రూ.54.24 కోట్లు, ఎస్సీ కార్పొరేషను 56 మందికి రూ.1.16 కోట్లు, బీసీ కార్పొరేషను 78 మంది లబ్ధిదారులకు రూ.51 లక్షలు, వికలాంగ శాఖ 23 మందికి రూ.5.61 లక్షలు, మత్స్యశాఖ ద్వారా 86 మందికి రూ.74.87 లక్షలు సాయం అందిస్తారు.

230 మందికి ప్రశంసాపత్రాలు: ప్రభుత్వ శాఖల్లో పనితీరు కనబరిచిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేయనున్నారు. ఏటా వీటికోసం ఎంపిక ప్రహసనంగా మారుతుంది. ఈ ఏడాది 150 మందికే అవార్డులను పరిమితం చేయాలని భావించారు. యథావిధిగా 230 మందికి ప్రశంసాపత్రాలు అందించనున్నట్లు ప్రకటించారు. వీరి ఎంపికలో పారదర్శకత కొరవడుతుందన్న విమర్శలు ఆదిగా ఉన్నాయి. సిఫార్సులకు, అధికారులకు అనుకూలమైన వారికే ఇవ్వడం జరుగుతుందన్న ఆరోపణలున్నాయి. ఈ సారి వీటిపై ఎలాంటి ఆరోపణలు వస్తాయో వేచి చూడాల్సిందే.

13 శాఖల శకటాల ప్రదర్శన: వేడుకలో ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన జరుగుతుంది. 13 శాఖలు శకటాలను ప్రదర్శించనున్నాయి. ఒక్కొక్క శాఖ వీటి కోసం సగటున రూ.50 వేలు పెద్ద ఎత్తున వెచ్చిస్తున్నా కేవలం వేడుక వద్దకే పరిమితమవుతున్నాయి. దీంతో పెద్ద మొత్తంలో వెచ్చించడం వృథా అన్న భావన నెలకొంది. ఈసారి భిన్నంగా వేడుకల తర్వాత పురవీధుల్లో ప్రదర్శించాలని నిర్ణయించారు. వీటితో పాటు 24 ప్రభుత్వ శాఖలు తమ సంక్షేమ కార్యక్రమాలపై స్టాల్స్ (ప్రదర్శనలు) నిర్వహించనున్నాయి.

సాంస్కృతిక సంబరం: జెండా పండుగను సాంస్కృతిక సంబరంతో ముగింపు పలకనున్నారు. జిల్లా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో సాయంత్రం ఆరు గంటలకు కలెక్టరేట్ ఆడిటోరియంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల వారిచే ప్రార్థనా గీతంతో ఇవి ప్రారంభమవుతాయి. లార్వెన్స్ ఆంగ్లమాధ్యమ పాఠశాల వారిచే తేనెల తేటల మాటలతో మనదేశమాతనే కొలిచెదమా, ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో దేశభక్తి గేయాలాపన జరుగుతుంది. పీఎస్ఆర్ ఆంగ్లమాధ్యమ విద్యార్థులతో సంప్రదాయ నృత్యం, ఎం.ఎస్.ఆర్.నాయుడు మిమిక్రీ షో, గురజాడ పాఠశాల విద్యార్థులతో స్వాతంత్ర్య వీరుల త్యాగఫలం, త్రిశూల్ రమణా విద్యార్థులతో వందేమాతరం, శ్యామ్ ఇందజాల ప్రదర్శనలు నిర్వహించనున్నారు.

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాల్లో ఏళ్ల తరబడి నిర్మాణాలు చేపట్టిన పేదలకు ఇళ్ల నిర్మాణాలపై హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈమేరకు ప్రభుత్వ ఉత్తర్వు 135ను విడుదల చేసింది. లబ్ధిదారులు తమ నిర్మాణాలకు సంబంధించి మీసేవా కేంద్రాలను ఆశ్రయించి ప్రతిపాదిత నమూనాలో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశాన్ని కల్పించింది. విజయనగరం, పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు పట్టణ ప్రాంతాలతో పాటు, నెల్లిమర్ల, కొండ పాలెం, చీపురుపల్లి, గజపతినగరం, ఎస్.కోట, కొత్తవలస ఇతర పంచాయతీల్లో మండల కేంద్రాల్లో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేసుకున్న వారంతా దరఖాస్తులు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. దరఖాస్తు చేసిన వ్యక్తికి 90 రోజుల్లో పరిష్కారాన్ని అందజేస్తారు.

–న్యూస్‌టుడే, గజపతినగరం



గజపతినగరం మండలం పురిటిపెంట పంచాయతీలో జాతీయ రహదారి పక్కన రెండు దశాబ్దాలుగా సంత తోటకాలనీలో ఇళ్లు నిర్మించుకున్న కాలనీ వాసులు

ఆక్రమణ అనాక్షేపితమా..? ..అయితే హక్కు మీదే!



బొబ్బిలి శివాలయంవీధిలో రహదారి పక్కన ప్రభుత్వ స్థలంలో పేదలు నిర్మించుకున్న ఇళ్లు

- 100 గజాలలోపు క్రమబద్ధీకరణకు ప్రభుత్వం పచ్చజెండా
- పట్టణ, గ్రామీణ ప్రాంతాల ఆక్రమణల్లో ఉన్న నిర్మాణాలకు ఊరట

ప్రభుత్వ భూమిని ఆక్రమించి శాశ్వత, తాత్కాలిక నిర్మాణాలు జరుపి ఏళ్ల పాటు నివాసం ఉంటున్న పేద కుటుంబాలకు చెందిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. దారిద్ర్యరేఖకు దిగువన గల కుటుంబాల వారు మాత్రమే అర్హులు. 100 గజాలలోపు ఉన్న ఆక్రమణలను మాత్రమే కమిటీ పరిశీలించి అభ్యంతరాలు లేకుంటే పట్టా మంజూరు చేస్తుంది. ప్రతి కుటుంబానికి ఒక స్థలం మాత్రమే ఇస్తుంది. 2014 జనవరి 1కి ముందు ఆక్రమించి, నిర్మాణాలు జరిగి ఉండాలి. ఆ తేదీ తర్వాత ఆక్రమణలు జరిగినా పరిగణనలోకి తీసుకోరు. గతంలో ప్రభుత్వ స్థలంలో ఇళ్ల స్థలాలు మంజూరుచేసి, పట్టా మంజూరు చేయని వారు లబ్ధిదారులుగా అర్హులే.

దరఖాస్తు ఎలా చేసుకోవాలంటే.. : అర్హులు తాము బీపీఎల్ కుటుంబానికి చెందినట్లు రుజువుచేసే రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు లేదా ఇతర ఏదైనా ప్రభుత్వం నుంచి పొందిన గుర్తింపుకార్డును తీసుకుని మీసేవా కేంద్రంలో క్రమబద్ధీకరణకు నిర్దేశించిన నమూనాలో తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకోవాలి. ప్రభుత్వ స్థలంలో నివేసిత గృహం ఉన్నట్లు ధ్రువీకరణపత్రం స్థానిక సంస్థల నుంచి పొంది జతచేయాలి. రేషన్‌కార్డు లేని ఎడల ఆదాయ ధ్రువీకరణపత్రాన్ని జతచేయాలి.

పరిశీలన కమిటీలో ఎవరెవరంటే.. : దరఖాస్తు చేసిన వెంటనే తహసీల్దారు ఆక్రమణను పరిశీలించి ఎలాంటి అభ్యంతరాలు లేకుంటే డివిజన్ స్థాయి కమిటీకి సిఫార్సు చేస్తారు. డివిజన్ కమిటీలో సబ్‌కలెక్టర్/ఆర్డీఓ ఛైర్మన్‌గా, సంబంధిత మున్సిపల్ ప్రాంత పట్టణ ప్రణాళికాధికారి సభ్యుడుగా, తహసీల్దార్ మెంబర్ కన్వీనర్‌గా ఉంటారు. వీరు పరిశీలించి ఎలాంటి అభ్యంతరాలు లేకుంటే 90 రోజుల్లో పట్టానుగాని, ఆక్రమణ ధ్రువపత్రాన్నిగాని కుటుంబంలో ఉన్న మహిళపేరున అందజేస్తారు. మహిళ లేని యెడల కుటుంబ యజమాని పేరుతో అందిస్తారు. తహసీల్దారు డివిజన్ కమిటీకి పంపకుండా దరఖాస్తును తిరస్కరిస్తే డివిజనల్ రెవెన్యూ అధికారికి అప్పీలు చేసుకునే అవకాశం ఉంది.

ఆక్షేపిత ఆక్రమణలంటే ఇవి.. : ● మాస్టర్‌ప్లాన్, జోనల్ అభివృద్ధి ప్లాన్, రోడ్లు అభివృద్ధి ప్రణాళికలో ఉన్న స్థలాల్లో ఉన్న ఆక్రమణలు అనర్హమైనవి. ● అనుమతి పొందిన లేఅవుట్లలో ఉన్న ఖాళీస్థలాల ఆక్రమణలు పరిగణలోకి తీసుకోరు. నీటిపథకాల ప్రణాళికలు, గ్రేవ్‌యార్డులు, తాగునీటి, సాగునీటి చెరువులు పరిధిలో ఉన్నవి క్రమబద్ధీకరణకు ఆక్షేపణ కలిగి ఉన్నాయి. ● మొక్కలు ఉన్నవి, పచ్చదనం నిండిన ప్రాంతాలు, గ్రీన్‌బెల్టులు కలిగినవి, బఫర్‌జోన్‌గా గుర్తించినవి, నదీపరివాహక ప్రాంతాల్లో ఆక్రమణలు అభ్యంతరకరం. ● ప్రజాప్రయోజనాలకు సేకరించిన స్థలాలు, ఫుట్‌పాత్‌లు, డివిజనల్ కమిటీ అతి విలువైన స్థలంగా గుర్తించిన ప్రాంతాల్లో ఉన్న ఆక్రమణలు క్రమబద్ధీకరణకు అనర్హమైనవిగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

జిల్లాలో పరిస్థితి ఇలా...

విజయగనరం, పార్వతీపురం, సాలూరు, బొబ్బిలి పురపాలికల్లో ఆక్రమణలు అధికంగానే ఉన్నాయి. గతంలో ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో ఆక్రమణల క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వగా బొబ్బిలి నుంచి 250, సాలూరు నుంచి 300, విజయనగరం నుంచి 350, పార్వతీపురం నుంచి 300 దరఖాస్తులు పురపాలిక అధికారులకు అందాయి. వాటిని పరిశీలించి అనర్హత కలిగినవిగా తెలియజేశారు. ప్రస్తుతం ఆవే ఆక్రమణలు ఉన్నాయి. రహదారి విస్తరణ ప్రణాళికలో ఉన్నవి, చెరువు గర్భాలు, గట్లపై ఆక్రమణలు అధికంగా ఉన్నాయి. విజయనగరంలో చెరువుల వద్ద, రహదారులపైన ఆక్రమణలు అధికంగా ఉన్నాయి. బొబ్బిలి పురపాలికలో చెరువుగట్లపైన, చెరువుగర్భాల్లో, రహదారి పక్కన అధికంగా ఉన్నాయి. వీటిని క్రమబద్ధీకరించాలని పేదలు కోరుతున్నారు. పార్వతీపురం పట్టణం నెల్లిచెరువు గట్టుపైన, చెరువు లోపలి భాగంలో ఉన్నాయి. రహదారి విస్తరణ జరుగుతున్నందున పక్కనున్న ఆక్రమణలను ఇటీవలే తొలగించారు. సాలూరు పురపాలికలో దండిగాంరోడ్డు, జాతీయ రహదారిపైన, పురపాలిక రహదారులు, రైల్వేస్టేషన్‌కు వెళ్లే రహదారిపైన ఉన్నాయి.

నిబంధనలకు లోబడి ఉంటే క్రమబద్ధీకరిస్తాం.. : ప్రభుత్వ ఉత్తర్వులో సూచించిన నిబంధనలకు అనుగుణంగా ఉంటే ఆక్రమణలను క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకుంటాం. దరఖాస్తుదారుడు తప్పక దారిద్ర్యరేఖకు దిగువన కలిగిన కుటుంబానికి చెంది, 2014 జనవరి 1కి ముందు నిర్మాణం చేసి అక్కడే నివశిస్తుండాలి. ఆక్షేపిత స్థలాల్లో ఉన్న ఆక్రమణలకు అనుమతులు ఇవ్వం. దరఖాస్తును తప్పక డివిజన్ కమిటీ పరిశీలించిన తరువాత అభ్యంతరాలు లేకుంటే అనుమతులు ఇస్తాం. ఒక కుటుంబానికి ఒకచోట మాత్రమే ఆక్రమణను క్రమబద్ధీకరిస్తాం. ఆక్రమణకు సంబంధించిన ధ్రువపత్రం తప్పక జోడించాలి.

- ఎస్.శ్రీనివాసమూర్తి, ఆర్డీఓ, విజయనగరం

గతానికి భిన్నంగా ప్రతిపాదనలు

- రాష్ట్ర శాఖ నుంచి జిల్లా యంత్రాంగానికి పేర్లు
- ఆబ్కారీలో వినూత్న ప్రయత్నం

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఆగస్టు 15, జనవరి 26 వచ్చిందంటే జిల్లాలో ఆయా శాఖల నుంచి ప్రతిపాదనలు అవార్డులకు తీసుకోవడం..వారికి ప్రశంసాపత్రాలు ఇవ్వడం ఆనవాయితీ. ఆబ్కారీ శాఖ ఈ ఏడాది వినూత్న ప్రయత్నానికి శ్రీకారం చుట్టింది. నేరుగా రాష్ట్ర శాఖ ప్రశంసాపత్రాలకు అర్హులైన జాబితాను తీసుకొని..అందులో ముగ్గురిని ఎంపిక చేసి వారికి సూచించిన వారికి మాత్రమే ప్రశంసాపత్రాలు ఇవ్వాలనే ప్రతిపాదన కలెక్టర్ ఆధ్వర్యంలోని అవార్డుల కమిటీకి ప్రతిపాదనలు పంపించింది. అందులో పార్వతీపురం అదనపు ఆబ్కారీ శాఖ సూపరింటెండెంట్ ఆర్.ప్రసాదరావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ఎంవీఎస్ లోకేశ్వరరావు, ఇదే విభాగం నుంచి ఎం.నాగేశ్వరరావు ఉన్నారు. వీరికి జిల్లా యంత్రాంగం నుంచి సోమవారం సాయంత్రం సమాచారం అందింది. ఆగస్టు-15 వేడుకల్లో అవార్డులు అందుకోవడానికి రావాలని పేర్కొంది.

సంగ్రామంలో 'విజయ' పథం...


మహారాజా కళాశాలలో పర్యటిస్తున్న సరోజినీ నాయుడు, సర్వేపల్లి రాధాకృష్ణ


మహారాణి విద్యావతిదేవితో రవీంద్రనాథ్ ఠాగూర్

స్వాతంత్రోద్యమ సంగ్రామంలో విజయనగరం పట్టణానికి దేశ నాయకులు విచ్చేసి ప్రజలను ఉత్తేజపరిచారు. వారి ప్రసంగాలు ఉద్యమాలకు ఊపిరిపోశాయి. మహాత్మాగాంధీ 1921, 1929, 1933 సంవత్సరాల్లో విజయనగరం విచ్చేశారు. సరోజినినాయుడు, సర్వేపల్లి రాధాకృష్ణ, జవహార్‌లాల్‌నెహ్రూ, రవీంద్రనాద్‌ఠాగూర్ విజయనగరం విచ్చేశారు. వీరికి ప్రజలు సత్కరించారు. విజయనగరం పట్టణానికి చెందిన సరస్వతి గోరా, పసుమర్తి వీరభద్రస్వామి, కందాల సుబ్రహ్మణ్య తిలక్‌లు స్వాతంత్ర్య సమరయోధులు. వీరు క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని స్వాతంత్ర్యం కోసం పాటుపడ్డారు.

– న్యూస్‌టుడే, విజయనగరం ఉడాకాలనీ


మహారాజా కళాశాలలో నెహ్రూను సత్కరిస్తున్న పట్టణానికి చెందిన నాయకులు

● బొత్స ఆదినారాయణ, విజయనగరం ● కూర్మాపు నారాయణమూర్తి, పార్వతీపురం ● బెకుమల్ల వరహానర్సింహం, విజయనగరం ● డి.సాంబమూర్తి, విజయనగరం ● పాలూరు సాంబమూర్తి, పార్వతీపురం ● ఎం.ఆచారి, విజయనగరం. ● పి.ఎల్.ఎన్.రాజు, జొన్నవలస, విజయనగరం ● దీక్షితులు, విజయనగరం ● గొర్లె సూర్యనారాయణ, పార్వతీపురం ● ఆదిరాజు జగన్నాథశర్మ, విజయనగరం

అందరూ అమరులే... ఒక్కరు తప్ప..

విద్య, కళలకు పేరొందిన జిల్లాలో ఎందరో మహానుభావులు స్వాతంత్ర్యం కోసం వీరోచితంగా పోరాడారు. దేశం కోసం ప్రాణాలర్పించేందుకు సిద్ధపడ్డారు. స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తింపునందుకున్నారు. జిల్లాలో ఇటువంటి వారు 21 మంది ఉన్నారు. వీరిలో విజయనగరానికి చెందిన కె.ఎస్.తిలక్ తప్ప అందరూ అమరులయ్యారు. తిలక్ ప్రస్తుతం విశాఖలో ఉంటున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు వీరిని గుర్తు చేస్తూ... వరుసగా వారి పేర్లు ఇలా ఉన్నాయి. –న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

● జి.సత్యనారాయణ, కోరాడవీధి, విజయనగరం ● జయంతి లక్ష్మీ నర్సింహం, కొత్త అగ్రహారం, విజయనగరం ● కృష్ణమూర్తి, సాలూరు ● మాబా రమణమ్మ, తెర్లాం ● అంపలాపు సింహాచలం, విజయనగరం ● డి.రామకృష్ణ పరమహంస, విజయనగరం ● ఉణుకూరు అప్పారావు, చీపురుపల్లి ● గేదెల పైడితల్లి, పార్వతీపురం ● మొదల్లవలస అబ్బాయినాయుడు, చీపురుపల్లి ● అప్పారావు రెడ్డి, సాలూరు


● కె.ఎస్.తిలక్, విజయనగరం

గిరిజనుల పోరాట స్ఫూర్తి...

ఈ కనిపిస్తున్న చిత్రం తొమ్మిది దశాబ్దాల కిందట పాచిపెంట ప్రాంతంలో బ్రిటీష్‌వారికి గిరిజన ప్రజలకు మధ్య జరిగిన యుద్ధానికి సాక్ష్యం. కప్పం కట్టమన్నందుకు నిరసనగా ఈ ప్రాంతానికి చెందిన మల్లన్నదొర, ఘంటన్నదొర సారథ్యంలో గిరిజనులు బ్రిటీషు పాలకులపై తిరుగుబాటు చేశారు. స్వాతంత్ర్యం కోసం వారు చేసిన పోరులో ఎందరో మన్యం వీరులు అసువులు బాశారు. కొర్రవానివలస పితూరీ గురించి చరిత్ర పుటల్లో లేకపోయినా ఆనాటి పోరాటయోధుల కుటుంబాలు ఇప్పటికి తమ పూర్వీకుల ధైర్యసాహసాల, దేశభక్తి గురించి చెప్పుకొంటున్నాయి. బ్రిటీషు పాలకుల వేధింపులకు విసుగెత్తిన గిరిజనులు ఎదురు తిరిగారు. – న్యూస్‌టుడే, పాచిపెంట




మనమెక్కడ...
మహనీయులు చెప్పిన మాటల్లో..

రవి అస్తమించని బ్రిటీషు సామ్రాజ్యాన్ని గడగడలాడించి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీయులు ఎందరో.. వారు ప్రసాదించిన స్వేచ్ఛా వాయువులను నేడు మనం పీల్చుకుంటున్నాం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్లుగా వారు చూపిన అడుగుజాడల్లో నడుద్దామని, చెప్పిన మాటలు అనుసరిద్దామని చెప్పడమే తప్ప ఆచరణలో చూపడం లేదు. స్వార్థం, అవినీతి, అభివృద్ధికి నిరోధకాలు ఇలా ఒక్కోటి తెచ్చుకున్న స్వాతంత్ర్యాన్ని హరించి వేస్తున్నాయి. సంపదను కాపాడుతున్నామంటూనే ఆ సంపదను దోచేస్తున్నారు. మరి మహానుభావులు చెప్పిన వాక్యాలు నేటి మన పాలకులు, ప్రజలు ఎంత వరకు అనుసరిస్తున్నారో.. ఎలాంటి మార్పులతో ముందుకు సాగుతున్నాం చూద్దాం...

– న్యూస్‌టుడే, విజయనగరం



● మార్పుతో ముందుకు సాగుదాం
● అభివృద్ధిలో ఆదర్శంగా ఉందాం
● నేడే స్వాతంత్ర్య దినం. వీరుల త్యాగఫలం..



నిరాక్షరాస్యతను నిర్మూలించిన నాడే దేశమైనా, ప్రాంతమైనా అభివృద్ధి చెందుతుంది

– మహాత్మగాంధీ

.మరి స్వాతంత్రం వచ్చి 70 ఏళ్లు అయింది. 121 కోట్ల భారతదేశ జనాభాలో కేవలం 74.04 శాతం మాత్రమే అక్షరాస్యత ఉందంటూ 2011 గణాంకాలు చెబుతున్నాయి. దేశ అక్షరాస్యతలో పురుషులు 82.14 శాతం కాగా చదువుకున్న మహిళలు 65.46 శాతంగా ఉన్నారు. జిల్లాలో పురుషుల అక్షరాస్యత 68.10 ఉంటే మహిళల అక్షరాస్యత శాతం 49.90 ఉంది.

ఏం చేస్తే...

70 ఏళ్ల కాలంలో మన జిల్లా పూర్వపు విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలో ఉండేది. మన జిల్లా ఏర్పడ్డాక అప్పటి నుంచి నేటి వరకు అక్షరాస్యతలో ఇంకా వెనుకబాటులోనే ఉన్నాం. విద్యల నగరంగా పేరొందిన మన జిల్లా వాసులు అక్షరాస్యతలో వెనుకబాటులో ఉండడం శోచనీయమే. అందుకనే గత కొన్నేళ్లుగా అక్షర విజయం, అక్షర క్రాంతి, ప్రస్తుతం సాక్షరభారత్ పేరుతో వయోజనులను అక్షరాస్యులుగా మార్చే ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. ఇంత వరకు ఆరు దశల్లో కార్యక్రమం జరిగింది. 7.67 లక్షల మంది వయోజనులను అక్షరాస్యులుగా చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇందులో నేటి వరకు 6.30 లక్షల మంది మాత్రమే అక్షరాస్యులుగా మారినట్లు జిల్లా వయోజన శాఖ గణంకాలు చెబుతున్నాయి. ప్రస్తుతం కేంద్రమంత్రి తన దత్తత గ్రామం ద్వారపూడిలో చదువులు రాని తల్లిదండ్రులకు చిట్టిగురువుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టి విజయవంతమయ్యారు. ఇదే కార్యక్రమాన్ని జిల్లా అంతటా విస్తరించారు. చదువుతున్న విద్యార్థులు తమ తల్లిదండ్రులకు రోజులో ఒక గంట చదువు చెప్పడానికి ముందుకు వస్తే జిల్లా పూర్తిగా అక్షరాస్యమయంగా మారుతుంది. పురుషులతో పోలిస్తే స్త్రీలు మన జిల్లాలో తక్కువ అక్షరాస్యతను కలిగి ఉన్నారు. ఈ శాతాన్ని మరింతగా పెంచడానికి యువజన సేవా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకొస్తే లక్ష్యాన్ని చేరేందుకు అవకాశం ఉంటుంది. మన జిల్లా వెనుకబాటు కారణాల్లో ప్రధానమైన అక్షరాస్యతను ఇకనైనా ముందుకు తీసుకెళ్తే అభివృద్ధిలో ముందుకు సాగడానికి వీలుంటుంది.

సమయానికి కొలమానం, సంవత్సరాలు లెక్కించడం కాదు. గడిచిన కాలంలో ఎలాంటి అభివృద్ధిని సాధించాలి, ఏం చేస్తే ముందుకు సాగుతామో ఆలోచించాలి.

– పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ

గతంలో చేసిన తప్పులు భవిష్యత్తులో పునరావృతం కానీయకుండా అభివృద్ధి పథంలో పయనించాలి. 70 ఏళ్ల కాలంలో ఏయే రంగాల్లో పురోగతిని సాధించడం జరిగింది, ఒకవేళ వెనుకబాటులో ఉంటే దానికి కారణాలేంటి అన్న అంశాలను విశ్లేషించుకుని ముందుకు సాగాలి.

జిల్లాకు వస్తే..

సామాజిక ఆర్థిక సర్వే అనుసరించి మన జిల్లా వ్యవసాయ రంగంలో కింది నుంచి 12వ స్థానంలో ఉంది. జిల్లాలో 6.54 లక్షల హెక్టార్ల భూమి ఉండగా ఇందులో వినియోగిస్తున్నది కేవలం 2 లక్షల హెక్టార్లు మాత్రమే. ఇక పారిశ్రామికంగా మనం రాష్ట్రంలో అట్టడుగు స్థానంలో ఉన్నాం. ప్రస్తుతం పనిచేస్తున్న కర్మాగారాలు లాకౌట్ బారిన పడడంతో దీంట్లో పనిచేస్తున్న వారంతా రోడ్డున పడుతున్నారు. రాష్ట్ర తలసరి ఆదాయంలో మన జిల్లా తలసరి ఆదాయం రూ.94,772. రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాల్లో మన జిల్లాది ఈ విషయంలో 12వ స్థానం. తలసరి ఆదాయంలో కురుపాం నియోజకవర్గం అట్టడుగున ఉంటే విజయనగరం నియోజకవర్గం ముందంజలో ఉంది. సేవల రంగంలోనూ ఇదే పరిస్థితి. ఇలా ఏ రంగాన్ని తీసుకున్నా రాష్ట్రంలో మన జిల్లా అట్టడుగులోనే ఉంది.

మరి ఏం చేస్తే ..

నెహ్రూ చెప్పిన మాటలను అనుసరించి ఇంత వరకు సాధించిన ప్రగతిలో వెనుకబాటుకు కారణాలను విశ్లేషించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇందులో అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత, ఇలా అన్ని రంగాలకు చెందిన వారంతా మేథోమదనం చేయాల్సిన అవసరాన్ని సూచిస్తుంది. చేపడుతున్న పథకాలు పూర్తిస్థాయిలో సద్వినియోగం అయ్యేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కనీస మౌలిక వసతులు కల్పిస్తే జిల్లా పారిశ్రామికంగా ముందుకు సాగడానికి వీలుంది. వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి జరగడానికి కావాల్సిన నీటిని మరింత అందుబాటులోకి తీసుకురావాలి. నదుల అనుసంధానం జరిగి కార్యరూపం దాల్చేలా అధికారులు, ప్రజాప్రతినిధులు మరింత చొరవ చూపించాలి.



నాయకత్వం అంటే దారి పొడవనా ముందుకు నడవడం కాదు.. బాట వేయడం.. తోవ చూపడం

ఉక్కు మనిషి సర్దార్ వల్లభబాయ్ పటేల్

ఈ మాట ప్రస్తుతం మన రాజకీయ నాయకులకు పక్కాగా వర్తిస్తాయి. ఒకప్పుడు నాయకత్వం అంటే ప్రజలకు మార్గదర్శకంగా ఉండేది. ఒకసారి నమ్మిన నాయకుడిపై విశ్వాసం ఉంచి తమ సమస్యలను పరిష్కరించుకునేవారు. కాని కాలం మారింది. నాయకుల ఆలోచనలు మారాయి. ప్రజల ఆలోచనల్లోనూ మార్పులొచ్చాయి. ఫలితంగా నాయకుడు అంటే ఇలా ఉండాలి అని చెప్పడానికి ప్రస్తుతం ఎవరు లేకుండా పోతున్నారు.

జిల్లాకు వస్తే.

స్వాతంత్ర్యానికి ముందు, తర్వాత జిల్లాకు చెందిన రాజకీయ నాయకులు జాతీయ, రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. 1933లో ఉమ్మడి రాష్ట్ర మద్రాసుకు బొబ్బిలికి చెందిన రాజా ఆర్ఎస్ఆర్‌కే రంగారావు ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. జిల్లా నుంచి స్వాతంత్రం వచ్చిన తర్వాత పీవీజీ రాజు సైతం మంత్రిగా వ్యవహరించి అందరిచేత మన్ననలు పొందారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వీరంతా పనిచేశారు. ఒకప్పుడు ఎంపీగా వ్యవహరించిన కెంబూరి రామ్మోహనరావును పార్టీని ఫిరాయించాలంటూ డబ్బులు ఆశ చూపినా తనపై నమ్మకం ఉంచిన ప్రజలను, పార్టీని దృష్టిలో పెట్టుకుని సొంత పార్టీనే అంటిపెట్టుకుని నిజాయితీగా వ్యవహరించారు. ప్రస్తుత తరాన్ని తీసుకున్నట్టయితే పదవుల కోసం పాకులాడుతున్నారు. పదవి వచ్చాక సొంత లాభాన్నే చూసుకుంటున్నారు. ప్రజలకు చేస్తున్నామని చెప్పి మోసం చేస్తున్నారు. చివరకు ఇచ్చిన హామీలు నెరవేరక ప్రజా విశ్వాసాన్ని కోల్పోతున్నారు. ఫలితం ప్రతి ఐదేళ్లకు ఒక్కో నాయకుడ్ని తప్పనిసరి పరిస్థితుల్లో ప్రజలు ఎన్నుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

నాయకుడు అందరికీ అదర్శంగా ఉంటేనే

నాయకుడు పది మంది మెచ్చేలా ఉండాలి. నైతిక విలువలున్న నాయకులు రావాలి. ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ నిరంతరం ప్రజల్లో ఉండే నాయకుడు కావాలి. నాయకుడు ప్రజలకు అదర్శంగా ఉండాలంటే నిత్యం వారి మధ్యలోనే ఉండాలని చెప్పిన కౌటిల్యుడు చెప్పిన మాటలను ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలి. ఏ పని చేసినా సొంత లాభాన్ని వదులుకోవాలి. అప్పుడే ప్రజల్లో గుర్తింపు. ఇలాంటి నాయకులు ముందుంటే ఏ ప్రాంతమైనా అభివృద్ధి పథంలో పయనించడానికి వీలుంటుంది.



సామాజిక రుగ్మతలు లేని సమసమాజం రావాలి

రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్



స్వాతంత్రానికి ముందు, తర్వాత కాలంలో దేశంలో ఏ మూల తీసుకున్నా సామాజిక వ్యత్యాసమే. పేద, ధనిక కాకుండా కులం పేరుతో సాగే దురాచారాలకు చరమగీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు అప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లవుతుందని అంబేడ్కర్ ఉద్ఘాటించారు.

జిల్లాలో ఏం జరుగుతుంది

జిల్లాకు వస్తే ఇప్పటికీ సామాజిక రుగ్మతలు వెన్నాడుతున్నాయి. ప్రేమ పేరుతో జరిగే కులాంతర వివాహాలకు ఇప్పటికీ పెద్దలు అడ్డుపడుతూనే ఉన్నారు. ఒకవేళ పెద్దలను ఎదిరించి పెళ్లి చేసుకున్నా వారు వార్వారి కుటుంబాలను వదిలేయాల్సిన పరిస్థితులు ఇప్పటికీ ఉన్నాయి. ఇది కాకుండా కట్టుబాట్లు పేరుతోనూ వ్యత్యాసం చూపెతున్నారు. గత ఐదేళ్ల వ్యవధిలో జిల్లావ్యాప్తంగా చీపురుపల్లి, గరివిడితో పాటు ఏజెన్సీ మండలాల్లో కొన్ని గ్రామాల్లో రజకుల బహిష్కరణ జరిగింది. జిల్లాలో పలు మండలాల్లో ఇప్పటికీ రెండు గ్లాసుల విధానం కొనసాగుతోంది.

ప్రజల్ని ప్రేమించలేనివాడు ఎన్నటికీ నాయకుడు కాలేడు...

టంగుటూరి ప్రకాశం పంతులు


నిజమే ఈయన చెప్పిందీ. నాయకుడు అనేవాడు తన ప్రాణం పోయే వరకు ప్రజల్ని ప్రేమిస్తూ ఉండాలి. వారి అభిమానాన్ని చూరగొంటూనే ఉండాలి. ఇందులో ఏ మాత్రం తేడా వచ్చినా ఆ నాయకుడు కనుమరుగవుతాడు.

జిల్లాలో ఏం జరుగుతోంది..

ప్రస్తుత నాయకుల్లో వేళ్ల మీద లెక్క పెట్టొచ్చు ప్రజలను ప్రేమించే నాయకులను. ఏ ఒక్కరూ కూడా పదవులు వచ్చాక కనీసం ప్రజల కష్టాలను పట్టించుకున్న పాపాన పోలేదు. మీడియా దృష్టిలో పడాలని, పది మందిని ఆకర్షించాలనో ఇలా ఏదో ఒక కారణంతో నాయకులు ప్రజల మెప్పును పొందేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇదే నాయకులు పూర్తిస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటూ ప్రజల్ని ప్రేమిస్తే నిజంగా చిరస్థాయిగా ఉండిపోతారు. లేకపోతే ప్రతి ఐదేళ్లకోసారి ఒక్కో కొత్త నాయకుడిని ఎన్నుకునే అవసరం ప్రజలకు రాదు.

ఏం చేస్తే బాగుంటుంది

నాయకులు పదవులు వచ్చాక ప్రజలకు అందుబాటులో ఉండాల్సిందే. తాను పదవి చేపట్టక ముందు అతని దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించ గలగాలి. ప్రజల సార్థక బాధలను అర్థం చేసుకోవాలి. అవసరమైతే నాయకుడు అనేవాడు నేరుగా కార్య రంగంలోకి దిగాలి. అప్పుడే నెల కొన్న శాశ్వత సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. ఈ లెక్కన మన జిల్లాలో క్షేత్రస్థాయి నుంచి ఉన్నతస్థాయి ప్రజాప్రతినిధుల అడుగులు పడాలి. గత కొన్నేళ్లుగా పూర్ణపాడు-లాబేసు వంతెన నిర్మాణం చేయాలని కోరుతున్నా ఇప్పటికీ మోక్షాన్ని నోచుకోలేదు. ఇలాంటి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిస్తే ఆ నాయకుడు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతారు.



స్వాతంత్రోద్యమంలో విజయనగరానికి విశిష్ట ప్రాధాన్యం ఉంది. తొలిసారిగా చినవిజయరామరాజు సిపాయిల తిరుగుబాటుకు ముందే ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసి, ఆత్మార్పణతో మట్టిలో స్వాతంత్ర్య బీజాలు నాటారు. విజయనగరంలో మహాత్మగాంధీ ఆగమనం స్వాతంత్ర్య ఉద్యమానికి అరుణోదయమైంది. మహాత్ముని ప్రసంగాలు పట్టణ ప్రజల్లో ఉద్యమానికి ఊపిరి పోశాయి. మూడు సార్లు విజయనగరానికి మహాత్మగాంధీ విచ్చేశారు.

– న్యూస్‌టుడే విజయనగరం ఉడాకాలనీ

మహాత్ముని ఆగమనం.. ...పులకించిన జనం...

విజయనగరానికి మూడుసార్లు వచ్చిన గాంధీ

మొదటి సారి..

మహాత్మగాంధీ మొట్టమొదటిసారిగా 1921 మార్చి 31, ఏప్రిల్ 1వ తేదీల్లో బరంపురం నుంచి విజయవాడ వెళ్తూ విజయనగరం వచ్చారు. ఆయన ఆగమనంతో నగరమంతా పండగ సందడి నెలకొంది. ఉదయం 7 గంటలకు పెద్ద ఎత్తున ఊరేగింపు జరిగింది. అనంతరం పీపుల్స్ పార్క్‌లో జరిగిన బహిరంగ సభలో గాంధీ ప్రసంగించారు. ఆంగ్లభాషను వైజ్ఞానిక ప్రగతికి, అంతర్జాతీయ అవగాహనకు మాత్రమే వినియోగించాలన్నారు. జాతీయ భాషగా హిందీ ఆవశ్యకతను తెలిపారు. రాష్ట్రం విశిష్టతను వివరించి వడుకు నూలు దుస్తులు ధరించాలన్నారు. న్యాయవాదులు కోర్టులను, విద్యార్థులు కళాశాలలను బహిష్కరించాలన్నారు. మద్యపాన మహమ్మారిని తరిమికొట్టాలన్నారు.

రెండోసారి..

1929 ఏప్రిల్ 30న ఖైదీ నిధి సేకరణకు విశాఖ నుంచి విజయనగరానికి గాంధీ విచ్చేశారు. వడుకు నేల్ సంఘం గాంధీజీని సన్మానించింది. బ్యాంకు మైదానం మధ్యలో వారి కోసం పందిరి వేశారు. ఖద్దరు నిధికి వసూలైన రూ.2694లతో గాంధీజీ సంతృప్తి చెందలేదు. రూ.3వేలైనా లేకపోతే తాను సత్యాగ్రహం చేస్తానని గాంధీ చలోక్తి విసిరారు. సభలో కొంత మంది దేశభక్తులు ఆలోటును భర్తీ చేశారు. సభానంతరం వడుకు నూలు సహకార సంఘ కార్యాలయాన్ని గాంధీ సందర్శించారు.

మూడో సారి..

1933 డిసెంబర్ 29న ముచ్చటగా మూడోసారి గాంధీ విజయనగరానికి విచ్చేశారు. ముందు రోజు రాత్రి తన పరివారంతో కంటోన్మెంట్ బంగ్లాలో ఆయన బసచేశారు. 29న ఉదయం గాంధీజీ హరిజనవాడలు సందర్శించి సభాస్థలికి వచ్చారు. దాతలు సమర్పించిన బంగారు గాజులు, వెండి పళ్లాలు వేలం వేయగా రూ.400 వచ్చింది. మరిగంటి గోపాలమ్మ అనే బాలిక తన బంగారు గాజులను హరిజన నిధికి గాంధీజీకి అందజేసింది. గాంధీజీ తన మెడలోని కర్పూర హారాన్ని ఆ బాలిక మెడలో వేశారు.




పొంగింది బాలభక్తి

బొబ్బిలి పట్టణంలో ఐరిస్ పాఠశాలకు చెందిన చిన్నారులు భారతదేశ చిత్రపటం మాదిరిగా ఏర్పాటై తమ దేశభక్తిని చాటుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ఈ ప్రదర్శన నిర్వహించారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి

చెరిగిపోని గురుతులు

పార్వతీపురం మండలం కె.ములగ పంచాయతీ పరిధిలో బడిదేవర కొండపై స్వాతంత్ర్య పోరాటంనాటి గుర్తులు చెక్కుచెదరకుండా కనిపిస్తున్నాయి. అప్పటివారి స్వేచ్ఛ కాంక్షను గుర్తుకుతెస్తున్నాయి. కొండపై ఓవైపు అమ్మవారి విగ్రహం, మరోవైపు భారతదేశపు జెండా, ధర్మచక్రం చిహ్నాలు ఉన్నాయి. ఈ ప్రాంతానికి చెందిన గిరిజనుడు సన్యాసిదొర స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొనేవారు. ఆయన నాయకులతో కలసి తిరిగేవారని, ఆ సమయంలోనే కొండపై జెండా, ధర్మచక్రం గుర్తులు చెక్కారని చెబుతున్నారు. ఇప్పటికి పైకి చేరుకోవాలంటే చాలా కష్టపడాల్సి వస్తోందని, ఆ రోజుల్లో అక్కడ ఎలా గుర్తులు చెక్కారోనని సందర్శకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కొండపై భాగాన జెండా బొమ్మ కాస్త మసకబారినా.. ధర్మచక్రం గుర్తులు స్పష్టంగానే కన్పిస్తున్నాయి.

–న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం



బొబ్బిలి పులిలా పోరాడి...

స్వాతంత్ర్య సమరంలో వీరోచితంగా పోరాడిన ఘనత జిల్లాలో వెంకటనారాయణ దొరకు దక్కింది. సాలూరుకు చెందిన ఈయన జాతీయ నాయకులతో సమరంలో పాల్గొన్నారు. జైలు జీవితం సైతం అనుభవించారు. ఉద్యమంలో కూనిశెట్టి వెంకటనారాయణ దొర బెబ్బులిలా పోరాడారనే అప్పట్లో ప్రచారం ఉంది. వెంకటనారాయణ దొర సాలూరు శాసనసభస్థానం తొలి శాసనసభ్యునిగా కూడా పదవి బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన కాలంలో ప్రతిపాదించిన నీటిపథకాలు నేడు అమల్లో ఉన్నాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 1947లో ఆగస్టు 15న సాలూరు పట్టణంలో తొలిసారి జాతీయ పతాకాన్ని స్వాతంత్ర్య సమరయోధుడు కూనిశెట్టి ఆవిష్కరించారు

.– న్యూస్‌టుడే, సాలూరు



మనసంతా భారతీయం

గరివిడి గోదావరిదేవి ఉన్నత పాఠశాలలో చిత్రలేఖనం ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పొట్నూరు త్రినాథ్. స్వాతంత్ర్య వేడుకలకు సంబంధించి ఈసారి సుద్దముక్కలపై జాతీయ జెండాను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఇందు కోసం 300 వరకు సుద్దముక్కలను వినియోగించారు. వాటిపై జాతీయ జెండాలోని మూడు రంగులు అద్ది త్రివర్ణ పతాకంగా రూపొందించారు. దేశంపై ఉన్న భక్తితోనే ఇలా ప్రతిసారి విభిన్న రీతుల్లో జాతీయ పతాకాన్ని రూపొందిస్తున్నారు.

– న్యూస్‌టుడే, గరివిడి







CLASSIFIEDS

THE EENADU WAY CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING, FLOORINGS, YOGA & MEDITATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURIERS, DRIVING SCHOOLS, TAILORING, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESSCELL PHONES

BUSINESS SERVICES

విజయనగరంలో ఎక్కడైనా మీ వివాహాది శుభకార్యములకు మరియు కేటరింగ్‌లకు 10, 15, 20 లీ॥ పెరుగు బకెట్లు, పన్నీరు ఆర్డరుపై సప్లై చేయబడును. Con: 9494112222.

EDUCATION

S.V.J. AGL Polytechnic College Kaviti - Srikakulam. Seats Available AGL DIP (AD) we need English Lecturer. Cont: 9440212469.

REAL ESTATE

విజయనగరం జిల్లాలో ఎక్కడైనా మీకు నచ్చిన విధంగా "మెటీరియల్ కాంట్రాక్ట్"పై 100% వాస్తుతో ఇల్లు కట్టి ఇవ్వబడును. Con: 9581761234.

FLAT FOR SALE

VZM పూల్‌బాగ్ బస్‌స్టాప్‌కు దగ్గర లక్ష్మీ గణపతి కాలనీలో పవన్‌పుత్ర అపార్ట్‌మెంట్‌లో 1120 Sft 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు లిఫ్ట్, జనరేటర్‌తో కలదు. (G.S.T.లేదు). 9440805682.

VZM రింగ్‌రోడ్డులో పోర్టిసిటీ స్కూల్‌కి Opp గా ఉన్న "పవన్ రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్‌లో 975, 1350 Sft లు గల 2/3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు లిఫ్ట్, జనరేటర్‌తో కలదు. G.S.T. లేదు. 9440805682.

VZM, బాలాజీనగర్ న్యూసెంట్రల్ స్కూల్ దగ్గర్లో గ్రూప్ హౌస్ నందు (G+2) 2 BHK Flats (825 Sft) అమ్మకమునకు కలవు. Con: 8008899285.

HOUSE FOR SALE

Duplex Houses Proposed At Tagarapuvalasa 3 BHK 44 L Onwards & Vuda Plots In Gated Community. 9848426532

PLOT FOR SALE

రైల్వేస్టేషన్ వెనుక గోసాల ఎదురుగా 200, 150 గజాలు ఇంటి స్థలములు అమ్మకమునకు కలవు. Cont No: 7702392889, 9110309746.

విజయనగరం నూతన రింగ్‌రోడ్‌ని ఆనుకొని రామనారాయణం టెంపుల్ దగ్గర అధునాతన సదుపాయాలతో Vuda Plots అతి తక్కువకు అమ్మకమునకు కలవు. సం॥ 9866416464.

VZM- VSP మెయిన్‌రోడ్ ఫేసింగ్‌లో MVGR కాలేజీ, క్రికెట్ స్టేడియం ప్రక్కన వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయాలతో ఇంటి స్థలములు కలవు. Spot Reg. Con: 8978272779, 9441160231.

LEASE/RENT

విజయనగరం K.L.పురంలో 330 చ॥గ॥ల ఖాళీ స్థలం (తూర్పు, ఉత్తర రోడ్డుకి కార్నర్ స్థలం) అద్దెకు/లీజుకు కలదు. Contact: 9490026825, 9985150515.

TO-LET

COMMERCIAL

విజయనగరం కొత్తగ్రహారం, నీళ్ళ ట్యాంకు దగ్గర 1800 చ॥అ॥ విస్తీర్ణం, కరెంటు సదుపాయం కలిగిన గొడౌన్ అద్దెకు కలదు. వివరములకు. 9490026825, 9985150515.

VZM కొత్తపేట నీళ్ళ ట్యాంక్ జం॥ వద్ద మెయిన్ రోడ్డు పక్కన 200 చ॥గజాలు. గొడౌన్+ ఆఫీస్ అద్దెకు కలదు. ట్రాన్స్‌పోర్ట్, మెడికల్ ఏజెన్సీ, కమర్షియల్‌కు. 7702248696.

AUTOMOTIVE

2017 మోడల్ మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న Alto-800 VXI అద్దెకు ఇవ్వబడును. ఆఫీసర్స్ (ట్రావెల్స్ పర్సనల్) విజయనగరం టౌన్. సం॥ 9866409913.

BUSINESS SERVICES

BUSINESS OFFER

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 77310 89570, (నో ఛార్జెస్).

పేపర్ & థర్మాకోల్ ప్లేట్స్ తయారు చేయు హైడ్రాలిక్ & ఆటోమెటిక్ మెషిన్లు ఆఫర్ రేట్లలో అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. అగ్రిమెంట్ కలదు. శ్రీ సాయిలక్ష్మీ, ✆ 79957 43512.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) తయారు చేయండి, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. ✆ 90302 68788, రాజమండ్రి.

BUILDING & CONSTRUCTION

BOREWELLS

స్వాతి బోర్‌వెల్స్: 4 1/2, 6 1/2 బోర్లు వేయబడును. వివరాలకు సంప్రదించండి. ఎత్తుబ్రిడ్జి డౌన్, ఇందిరనగర్, వైజాగ్ రోడ్, విజయనగరం. సెల్: 9949326510, 7382023617.

EDUCATION

ANM కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. MPHW (F) కోర్సు చేయదలచిన వారికి మంచి అవకాశం. అర్హత: ఇంటర్ పాస్ (Any Group) సంప్ర: శ్రీ సత్యసాయి MPHW (F) ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ C/o డా॥ A. శ్రీరామమూర్తిగారి హాస్పిటల్, Near RTC కాంప్లెక్స్, విజయనగరం. Cell: 8328098775, 9618336790. X-Ray టెక్నీషియన్ కావలెను.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

JC స్కాన్స్

డా॥ దేముడుబాబు
MD, DM Neuro Physician
(మెదడు, నరముల వ్యాధి నిపుణులు)
ప్రతి బుధవారం
సా॥ 5 గం॥ నుండి
రా॥ 10 గం॥ వరకు
సంప్రదించగలరు

JC స్కాన్స్ & డయాగ్నోస్టిక్స్
గురజాడ అప్పారావు గారి ఇంటి ప్రక్కన, గురజాడ రోడ్, విజయనగరం
Cell: 7732051906
08922-228879

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తోడలు, పొట్టసైజు, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776

PROFESSIONAL SERVICES

ASTROLOGY

సమస్యలలో సతమతం అవుతున్నారా! అనుకున్న పనులు అవ్వటం లేదా, మీకు జరిగే పనులు జరగటం లేదా, కుటుంబ గొడవలు, మనఃశాంతి స్త్రీ, పు॥లకు ఎటువంటి గుప్త సమస్యలు ఉన్నవారు సంప్రదించండి. శ్రీ చక్రసిద్ధి జ్యోతిష్యం ప॥ రాఘవేంద్ర జ్యోషిగారు, మహరాజు హాస్పిటల్ ఎదురుగా VZM. 9030055589.

REAL ESTATE

రణస్థలం నేషనల్ హైవే రోడ్డు ప్రక్కన 4 లక్షల రూ॥కు ఉడా LRS Plot స్పాట్ రిజిస్ట్రేషన్. ఇండివిడ్యువల్ హౌస్ 12 లక్షలు. 4 సం॥లలో రెట్టింపు అవకాశం. 7661970899, 7661973283.

FLAT FOR SALE

VZM Luxury 2BHK & Commercial Space for Sale Ready to Occupy. SBH Bank backside, VUDA Colony, VZM. ✆ 9059686336 / 9849460379.

Ready to Occupy 2 BHK Deluxe Flat for sale, Lift, Car Parking, Generator, CC cam's, Solar, Fire Safety, OHWTC Etc. Adarsh Nagar. Opp S-Convention Beside Royal Enfield Bullet Show Room. Vizianagaram. 9177066989.

2&3 BHK Flats for sale at VUDA Colony, near Bangaramma Temple. Work in progress. 100% Vastu, Loan facilities. Cont: 7386570375, 9959469405.

PLOT FOR SALE

Etcherla: VUDA App with gated comm. plots for sale at Etcherla Beside Ambetkar University & Kesavareddy School. ✆ 9505893333, 8341600888.

PLOTS FOR SALE
వసుంధర ఎస్టేట్, విజయనగరం
గొట్లాంలో సెంచూరియన్ ప్రపోజ్డ్ యూనివర్సిటీకి ఆనుకొని ఉన్న లేఅవుట్‌లో 100 గజాలు ఇంటిస్థలం 2.5L.కే
ఇన్‌స్టాల్‌మెంట్ సదుపాయం కలదు
9494518797, 8501093538

విశాఖలో VUDA PLOTS
కొత్తవలస రైల్వేస్టేషన్ కు 1KM
ఇల్లు కట్టుకుని ఉండే విధంగా
అతి తక్కువ ధరలో స్థలం
బ్యాంకు లోన్ సదుపాయం కలదు
కేవలం 4,75,000/- మాత్రమే
91549 43444
94410 19477

విజయనగరం, కలెక్టర్ ఆఫీసుకు అతి దగ్గరలో JNTU వద్ద LP నెం. కలిగిన సప్తగిరి DTCP లేఅవుట్ నందు Plot నెం. 251 & 255 S/F సైట్స్ అమ్మకం. 8897897477, 8790142450.

100% డెవలప్‌మెంట్స్ పూర్తైన VUDA హౌసింగ్ లేఅవుట్, విజయనగరం 'Y' జం॥ రామనారాయణకు దగ్గర్లో & ఐనాడ జం॥ NH-5 ఫేసింగ్‌తో VUDA ప్లాట్స్, విల్లాస్, డూప్లెక్స్ విల్లాస్, స్పాట్ రిజి/ బ్యాంక్ లోన్‌తో కలవు. ✆ 9394077999.

విజయనగరం, తోటపాలెం, నాయుడుతోట నందు 60x22 1/2 అడుగులు 150 చ॥గ॥ అప్రూవ్డ్ లేఅవుట్ (LIC బిల్డింగ్ వెనుక) ఇంటి స్థలం అమ్మకమునకు కలదు. 9492736410.

విజయనగరం పట్టణానికి అతి దగ్గరలో వుడా ప్లాట్స్, DTCP ప్లాట్స్ & పంచాయతీ ల్యాండ్ కన్వర్షన్‌తో ప్లాట్లు అమ్మకమునకు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కలదు. Cont: 9494465147.

స్థిరాస్థి సిద్ధిరస్తు... వైజాగ్ to విజయనగరం గేటెడ్ కమ్యూనిటీ with L.P. నెం./ బ్యాంక్ లోన్ ఇండ్ల స్థలములు LIG, MIG, HIG & విల్లాస్. ఫ్రీ రిజిస్ట్రేషన్. ఈ వారం మాత్రమే. ✆ 8978445498.

VZM టౌన్ బాబామెట్ట విజ్జి స్టేడియం రోడ్డు ఆనుకొని రాజానగర్ నార్త్ ఫేసింగ్ 35x40 (155 చ॥గ॥) స్థలము అమ్మకానికి కలదు. Cont: 9182555474, 9440365770.

విజయనగరంలో ఉడా గేటెడ్ కమ్యూనిటీ నందు ఇండివిడ్యువల్ మరియు డూప్లెక్స్ ఇల్లు అమ్మకంనకు కలదు. 2 BHK Starts From 18.99 Lakh 90, 167, 200 ఖాళీస్థలం కలవు. Cont: 9704106467, 9542653111.

VZMకి 10 ని॥ ప్రయాణంలో నెల్లిమర్ల దగ్గర శ్రీలక్ష్మీనగర్ లేఅవుట్‌లో ప్లాట్లు అమ్మకం. గజం 1200/- (శ్రావణ మాసం ఆఫర్) Ct: 9490623472.

భూమాతవారి అమరావతి గ్రీన్ సిటీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి అత్యంత చేరువలో క్లబ్ హౌస్ మొ॥ అద్భుతమైన డెవలప్‌మెంట్లతో అందుబాటు ధరలో స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కలవు. Ph: 7382096884.

LEASE/RENT

Storage Godown covered area 3300 Sqft (30x40) with open Access space 3750 Sqft (34x110) at St. Mary School, Nr. Goodshad Jn, VZM. Ph: 9704253195.

TO-LET

24x45 (1080 Sft) Commercial Space Suitable for Banks, Offices, Showrooms. Beside ICICI Bank, Kothagraharam Junction, VZM. C: 9441013706.

విజయనగరం, కంటోన్మెంట్, సెయింట్ జోసెఫ్ స్కూల్ వెనుక 2 BHK ఇండివిడ్యువల్ హౌస్, (గ్రౌండ్ ఫ్లోర్, మునిసిపల్ కొళాయి, కార్ పార్కింగ్‌తో సహా అద్దెకు కలదు. అద్దె: 7000/-. Con: 9492520459.

COMMERCIAL

Shop For Rent in Cellor of RK Palace, Mayuri Junction, Vizianagaram. C: 9440993464, 9440356243.

VZM 3 Lamps/ కోట కస్పా హైస్కూల్ Opp రోడ్‌లో గొడౌన్స్‌కి, ఆఫీసులకు, వ్యాపారాలకు అనుకూలమైన రూములు అద్దెకు కలవు. అద్దె 4000/- రూ॥. సం॥ 9866409913.

JOBS

Wanted Room Boys at Hotel in Gajuwaka. Salary with Food and Accommodation. Contact: 9985190996.

Job Opportunity for Graduates. Call: 9550562785.

Idea Cellular Ltd. Require Sales executives for Postpaid Sales. Exp 1 Year Min. Sal: 15000+ Incentives. ✆ 9848103087.

Wanted Off Staff (M/F). For AGL College, near RTC Complex, VZM. Salary 6000 to 12000. Cell: 8919377992.

అర్జెంట్‌గా కావలెను. హైద్రాబాద్, పలాస, బొబ్బిలి, వైజాగ్, నక్కపల్లిలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కం॥లో హెల్పర్స్, ప్యాకర్స్, సె॥గార్డ్స్, టెలికాలర్స్ కావలెను. అ: 5th - డిగ్రీ. జీ॥ 12,600/- to 18,000/- ✆ 9121572707.

మీ జిల్లాలోని కంపెనీలో జాబ్ చేయుటకు సూ॥వైజర్స్, టీంలీడర్స్, కం॥ఆపరేటర్స్, సె॥గార్డ్స్, రిసెప్షనిస్టు, టెలికాలర్స్ కావలెను. జీ: 13,300+ OT, రూం+మీల్స్ ఫ్రీ. ✆ 7036832127.

విజయవాడలోని ప్రముఖ జిరాక్స్ మిషన్స్ సేల్స్ & సర్వీస్ సంస్థనందు పనిచేయుటకు టెక్నోకమర్షియల్స్ కావలెను. ★ శ్రీరామ సాయి ఆఫీస్ సొల్యూషన్స్, డోర్ నెం. 8-79/1 బందరురోడ్డు, కామయ్యతోపు బస్టాపు, విజయవాడ. ✆ 92464 99456, 94408 93357.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ యందు పనిచేయుటకు (M/F) టెలికాలర్స్ మరియు అనుభవం కలిగిన మార్కెటింగ్ సిబ్బంది కావలెను. ఆకర్షణీయమైన జీతం+ కమీషన్ కలదు. Con: 8187875714.

అర్జెంటుగా కావలెను. జామి గ్రామం హారికా ఆక్వా ఫామ్స్ నందు పనిచేయుటకు మైక్రో బయోలజిస్ట్, R.O. ఆపరేటర్ కమ్ సూపర్‌వైజర్, డ్రైవర్లు (బ్యాడ్జి కలిగి), హెల్పర్లు (F) కావలెను. సం॥ 8333901377.

VZM Velex Online కొరియర్ నందు పనిచేయుటకు డెలివరీ బోయ్స్ కావలెను. జీతం + ఇన్‌సెంటివ్ + పెంట్రోల్. సం॥ 9849466068.

VZM, SKLM లో ఉద్యోగ అవకాశములు. అర్హత 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. జీతం ట్రైనింగ్‌లో 5 వేలు - 8 వేలు తరువాత 20 వేలు - 25 వేలు + బైక్. Cont: 9640523050.

గాజువాక విశాఖ డిఫెన్స్ అకాడమీ మెస్‌లో పనిచేయుటకు హెల్పర్స్ (M) కావలెను. మంచి జీతం, భోజన వసతి కలదు. & లేడి హెల్పర్స్ సా॥ 5 to 9.30 PM కావలెను. 9030044105.

World Best Opportunity ప్రముఖ MNCలో P/F టైమ్ జాబ్స్. Any Qlf: Age: 18+ Contact: 7382221787.

DRIVERS

డ్రైవర్స్ కావలెను. బ్యాడ్జ్ నెం కలిగిన డ్రైవర్స్ కావలెను. 24 గం॥ డ్యూటీ, 24 గం॥ రెస్ట్, జీతం: 24 గం॥ డ్యూటీ - రో॥ 800/- ESI + P.F కలదు. ✆ 7702011223/ 7794948145/ 7095766333

TOURS & TRAVELS

దసరా రైలు యాత్రలు: 19/9/17 8 రో॥లు సంపూర్ణ కేరళ, కన్యాకుమారి, 8,800/- 10/10/17 10 రో॥లు ఢిల్లీ, ఆగ్రా, ఋషికేష్, "సీ" ట్రావెల్స్: 9032393835, 9985935597.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి వెట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

త్రివర్ణంతో శోభాయమానం



వేగావతి వంతెనకు మువ్వన్నెల రంగులుతో నూతన శోభ



వంతెన ఆరంభంలో గోడకు వేసిన రంగులు

సాలూరు పట్టణంలో వేగావతి నది వంతెన మూడురంగులతో శోభాయమానంగా గోచరిస్తోంది. స్వాతంత్ర్య దిన వేడుకల్లో భాగంగా పురపాలక ఉద్యోగులు, కార్మికులు జాతీయ పతాకం రంగులతో ముస్తాబు చేశారు. వారంతా విరాళాలతో రంగులు అద్దారు. పట్టణానికి వచ్చేవారు త్రివర్ణ శోభితమైన వంతెనను చూసి ముచ్చట పడుతున్నారు. పురపాలక ఉద్యోగుల చొరవను అభినందిస్తున్నారు.

–న్యూస్‌టుడే, సాలూరు

సర్పంచులకు అవకాశమివ్వాలి

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులే జాతీయ జెండాను ఎగురవేసే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర నాయకుడు మామిడి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం తన కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ జెండాను సర్పంచులు కాకుండా ఇతరులు ఎగురవేసే హక్కు లేదని ఆయన చెప్పారు. సర్పంచులకు పూర్తి స్థాయి అధికారాలు, హక్కులు ఇచ్చే వరకు శాంతియుత పోరాటాలు చేస్తామని చెప్పారు. కేంద్రప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం నేరుగా పంచాయతీలకు ఇవ్వాలని, ఆంక్షలను ఎత్తివేయాలని కోరారు.

భాజపా యువమోర్చా ఆధ్వర్యంలో తిరంగ్ యాత్ర



తిరంగ్ యాత్రలో పాల్గొన్న భాజపా జిల్లా యువమోర్చా నాయకులు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: భారతీయ జనతా పార్టీ జిల్లా యువమోర్చా ఆధ్వర్యంలో సోమవారం తిరంగ్ యాత్ర బైక్ ర్యాలీ నిర్వహించారు. రింగురోడ్డులోని పార్టీ కార్యాలయం నుంచి కోట, మూడు లాంతర్లు, గంటస్తంభం, ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి, రైల్వేస్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా యాత్ర సాగింది. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పాకలపాటి హర్ష మాట్లాడుతూ 71 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్రమోదీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా ఈ తిరంగ్ యాత్ర నిర్వహించామన్నారు. దేశ ప్రజల్లో దేశంపై ప్రేమ, గౌరవం, భక్తి పెంపొందింప జేయాలన్న మంచి సంకల్పంతోనే ఈ యాత్రను యువమోర్చా చేపట్టిందన్నారు. జిల్లా యువమోర్చా ప్రధాన కార్యదర్శి మజ్జి రమేష్‌బాబు మాట్లాడుతూ ఈ దేశంలో జాతీయ జెండా దాని విశిష్టతను తెలుపుతున్న పార్టీ కేవలం భారతీయ జనతా పార్టీయేనని అన్నారు. ర్యాలీలో బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కార్తీక్, ప్రధాన కార్యదర్శి కూర్మారావు, కార్యదర్శులు మోహన్, సాయి, సన్యాసిరావు, ప్రసాద్, సుదీర్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'జ్ఞానభూమి' అవస్థలమయం

● ఉపకార వేతనాల వివరాల నమోదుకు తప్పని సమస్యలు ● సంశయాల నివృత్తికి నాథులు కరవు

చీపురుపల్లి, న్యూస్‌టుడే

ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్, ఐటీఐ, డిగ్రీ, పీజీ, ఇతర వృత్తి విద్యాకోర్సులు చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ప్రతి ఏటా అందించే ఉపకార వేతనాల కోసం ఈ-పాస్ వెబ్‌సైట్‌లో గతంలో దరఖాస్తులు చేసుకునే వారు. గత ఏడాది వరకు ఈ విధానమే అమల్లో ఉంది. ఈ సంవత్సరం నుంచి జ్ఞానభూమి అనే కొత్త వెబ్‌సైట్‌ను దీనికోసం ప్రభుత్వం తయారు చేసింది. ఈ వెబ్‌సైట్‌లో నేరుగా విద్యార్థుల వివరాలను ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు నమోదు చేయాల్సి ఉంది. దీనికి ఆయా కళాశాల లాగిన్ ఐడీ ఆధారంగా వెబ్‌సైట్‌లోకి ప్రవేశించాలి. కళాశాలలో చదువుతున్న మొదటి సంవత్సరం విద్యార్థుల వివరాలను నమోదు చేయాలి. పాత విద్యార్థులైతే ప్రొమోట్ చేయాల్సి ఉంది. కొత్త విధానంలో ఏనెల ఉపకార వేతనాలు ఆ నెల జమ చేయాలనేది ముఖ్య ఉద్దేశం. ఈ విధానంలో పలు లోపాలు ఉన్నా వాటిని సరిదిద్దే నాథులు కరవయ్యారు. జిల్లా స్థాయిలో ఎప్పటికప్పుడు లోపాలను సవరించి విద్యార్థుల వివరాలను త్వరితగతిన నమోదు చేసే విషయంలో జాప్యం జరుగుతుంది. దీనికి సంబంధించి జిల్లా స్థాయిలో మూడుసార్లు అధికారులు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించినా ప్రయోజనం లేకుండా పోతుంది. జిల్లాలోని దాదాపు అన్ని కళాశాలల్లోను ఇక్కట్లు తప్పడం లేదు. విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి నేరుగా అంతర్జాల కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకపోయినా ఈ విధానంలో వివరాల నమోదుకు సమస్యలు తప్పడం లేదు. దీనిపై పక్కా విధానాన్ని రాష్ట్ర అధికారులు తయారు చేయకపోవడంతో జిల్లాలో కూడా ఏం చేయాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది. దీనిపై జిల్లా అధికారులకు సరైన అవగాహన లేకుండా పోయింది. దీంతో ఈ ప్రక్రియ ఏమాత్రం ముందుకు సాగడం లేదు.

పభుత్వం విద్యార్థుల ఉపకార వేతనాలకు సంబంధించి తీసుకొచ్చిన నూతన వెబ్‌సైట్ జ్ఞానభూమి అవస్థలమయంగా మారింది. మారుతున్న కాలానికి అనుగుణంగా విధానంలో మార్పులు చేసినా ప్రభుత్వం దాన్ని సక్రమంగా నిర్వహించడం లేదు. అక్రమాలను అరికట్టే లక్ష్యంతో ఈ విధానం తీసుకొచ్చినా దాన్ని సమర్థంగా నిర్వహించకపోవడంతో ఇక్కట్లు తప్పడం లేదు. వివరాలను అంతర్జాలంలో నమోదుకు ఆటంకాలు తప్పడం లేదు.



ఇవీ సమస్యలు: కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతిరోజు హాజరు నమోదు చేయాల్సి ఉంది. దీనికి ప్రధానాచార్యులు ఈ-సంతకం చేయాలి. జిల్లాలోని అన్ని యాజమాన్యాల కళాశాలలు కలిపి దాదాపు 400 పైగా కళాశాలలు ఉన్నాయి. దాదాపు 2 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇంత వరకు 200 కళాశాలలకు చెందిన ఈ-సంతకాలు కూడా నమోదు కాలేదు. దీంతో ఈ విధానం ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. ● ప్రతి విద్యార్థికి మెయిల్ ఐడీ సృష్టించాలి. కళాశాలలో చదువుతున్న అందరు విద్యార్థులకు దీన్ని తయారు చేయాలంటే కష్టతరమవుతుంది ● గత ఏడాది పలు కారణాలతో ఉపకార వేతనాలు మంజూరు కాకపోతే ఈ ఏడాది వారెవరూ జ్ఞానభూమి వెబ్‌సైట్‌లో ఉపకార వేతనాలు మంజూరుకు ఎలా చేయాలి అనే దానిపై స్పష్టత లేదు. ● గత ఏడాది ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేయని వారు ఈ ఏడాది నూతన విధానంలో ఎలా చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. ● ప్రతి విద్యార్థి బయోమెట్రిక్‌లో అథంటికేషన్ చేయాల్సి ఉంది. దీనికి జ్ఞానభూమి వెబ్‌సైట్‌లో నాలుగు రకాల డివైజ్‌లను ఉంచారు. ఆ రకమైన డివైజ్‌లు చాలా కళాశాలల్లో లేవు. ఉదాహరణకు చీపురుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విజన్‌టెక్ డివైజ్ ఉంది. జ్ఞానభూమి వెబ్‌సైట్ అందుబాటులో లేదు. ప్రైవేటు కళాశాలల సంగతి అటు ఉంచితే ప్రభుత్వ కళాశాలలకు ఆ రకమైన యంత్రాలను సరఫరా చేయాల్సి ఉన్నా అలా చేయలేదు. దీంతో వివరాల నమోదు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. ● శుక్రవారం విజయనగరంలో కళాశాల ప్రధానాచార్యులు, సిబ్బందికి కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పలు కళాశాల ప్రతినిధులు అడిగిన సంశయాలను కూడా అధికారులు నివృత్తి చేయలేని పరిస్థితి నెలకొంది. ఏమైనా సాంకేతిక సమస్య ఉంటే ఆ వివరాలను మెయిల్‌కు పంపాలని ఉన్నతాధికారులు సెలవిస్తున్నారు. వెంటనే పరిష్కరించే పరిస్థితి లేదు.

“జ్ఞానభూమిలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కళాశాలల ప్రధానాచార్యులు, సిబ్బందికి గురువారం విజయనగరంలో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాం. దీనికి ఏజేసీ-2 హాజరై మాట్లాడారు. అన్ని వివరాలు తెలియజేశారు. విద్యార్థుల వివరాలు నమోదు చేసేందుకు ఆఖరు తేదీ అంటూ ఏమీ లేదు. ఈ ప్రక్రియ కొనసాగుతుంది. సాంకేతికంగా ఉన్న సమస్యలన్నీ పరిష్కారం అవుతాయి.”

- కుష్బు, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి


చీపురుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల వివరాలను అంతర్జాలంలో నమోదు చేస్తున్న సిబ్బంది

తెదేపా నేత, గరివిడి ఎస్.ఐ.ల మధ్య వివాదం

● ఎస్.ఐ. చేయి చేసుకున్నారంటూ ఆరోపణ ● కొలిక్కి రాని చర్చలు

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి ఎస్.ఐ. ఎస్.శ్రీనివాస్‌కు గుర్ల మండలానికి చెందిన తెదేపా నేత గొర్లె రామునాయుడుకు మధ్య సోమవారం సాయంత్రం తలెత్తిన వివాదం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ వివాదాన్ని పరిష్కరించుకునేందుకు మూడు గంటల పాటు పోలీస్ స్టేషన్‌లోనే చర్చలు జరిగినా చివరకు ఒక కొలిక్కి రాలేదని తెలుస్తోంది. ఎస్.ఐ. తమపై అకారణంగా చేయి చేసుకున్నారని రామునాయుడు ఆరోపిస్తుండగా ఆయనే తనను దుర్భాలాషలాడినట్టు ఎస్.ఐ. చెబుతున్నారు. ఇరుపక్షాల వాదనల ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గరివిడి పోలీస్ స్టేషన్ వద్ద ఎస్.ఐ. వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు ఒక ద్విచక్ర వాహనంపై వెళుతుండడంతో వారిని ఆపారు. ముగ్గురిలో ఒకవ్యక్తి వాహనం దిగగా మిగతా ఇద్దరు అదే వాహనాన్ని ఆపకుండా చీపురుపల్లి వైపు వెళ్లిపోయారు. దిగిన వ్యక్తిని ఎస్.ఐ. అదుపులోకి తీసుకున్నారు. ఈలోగా కారులో చీపురుపల్లి వైపు వెళుతున్న గుర్ల మండలం గుజ్జింగవలస గ్రామానికి చెందిన తెదేపా నేత గొర్లె రామునాయుడు, ఆయన భార్య ఎంపీటీసీ సభ్యురాలు హైమావతి కారును ఆపి ఎస్.ఐ. వద్దకు వెళ్లి ద్విచక్రవాహనంపై వెళ్లిన వారు తమ ట్రాక్టర్ డ్రైవర్లేనని, వారు తప్పుచేస్తే అపరాధ రుసుం విధించండని, మీరు అదుపులోకి తీసుకున్న మూడో వ్యక్తిని విడిచి పెట్టాలని కోరారు. మోటారు సైకిల్‌ను ఆపకుండా వెళ్లిపోయిన ఇద్దరినీ రప్పించాలని ఎస్.ఐ. సూచించారు. ఈ క్రమంలో ఇరువురి నడుమ మాటామాటా పెరిగి వివాదం ముదిరింది. తనను దుర్భాషలాడారంటూ ఎస్.ఐ. రామునాయుడుపై చేయి చేసుకోవడంతో పెద్ద రగడకు దారితీసింది. తాను ట్రాక్టర్ డ్రైవర్లను ఫోన్‌లో పరుషంగా మాట్లాడితే ఎస్.ఐ. వచ్చి తననే దుర్భాలాషలాడుతావా అంటూ అకారణంగా కొట్టారని రామునాయుడు చెబుతున్నారు. తాను స్టేషన్ నుంచి బయటకు వెళ్లడానికి అనుమతించకుండా ఖాళీ పేపర్‌పై సంతకం చేసి వెళ్లమనడంతో తెదేపా నేత అక్కడే నిరసనకు దిగారు. విషయం తెలుసుకుని గుర్ల, గరివిడి మండలాలకు చెందిన తెదేపా నేతలంతా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఎస్.ఐ.తో మాట్లాడారు. వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకునేందుకు చర్చలు జరిపారు. రామునాయుడు మాత్రం ఒక పెద్దమనిషిగా వచ్చిన తనపై ఎస్.ఐ. చేయిచేసుకుని స్టేషన్లో ఉంచారని, తనపై ఏవిధంగా కేసు నమోదు చేస్తారో చేయాలని ఇక్కడే ఉంటానని పట్టుబట్టారు. ఎంపీటీసీ సభ్యురాలు హైమావతి కూడా తన భర్తపై ఎస్.ఐ. చేయి చేసుకున్నారని తనను మహిళా కానిస్టేబుళ్లతో స్టేషన్లోకి లాక్కువెళ్లారని మేం ఏం నేరం చేశామని గట్టిగా నిలదీశారు. ఈ ఘటనపై గరివిడి ఎస్.ఐ. శ్రీనివాస్ మాట్లాడుతూ తాను అకారణంగా ఎవరిపైనా చేయి చేసుకోలేదని విధి నిర్వహణలో భాగంగా బైక్‌పై వెళుతున్న ముగ్గురిని ఆపితే వారు ఆగకుండా వెళ్లారని, అదే విషయాన్ని తెదేపా నేతకు చెబితే దుర్భాలాషలాడడంతో వివాదం నెలకొందని తెలిపారు.


మాట్లాడుతున్న బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్

దళితులపై వివక్ష విడనాడాలి

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు అయినా నేటికీ ఎస్సీ, ఎస్టీలపై ధనికులు వివక్ష చూపుతున్నారని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అర్జి శివప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక అంబేడ్కర్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంటరానితనం, అత్యాచారాలకు గురవుతున్న దళితులు పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ఇటీవల కృష్ణా జిల్లా కంకిపాడు మండలంలోని ఒక గ్రామంలోని గోపి అనే దళితుడ్ని చిన్న కారణానికి కొట్టి చంపి ఉరేసిన సంఘటన చూస్తుంటే దళితులకు ఎంత రక్షణ ఉందో అర్థమవుతోందన్నారు. ఉత్తరప్రదేశ్ ఘన్‌పూర్‌లో దళిత కుటుంబంలో ఒకరి ఇంటిలో చోరీ జరిగిందని, పోలీసుస్టేషనల్‌లో ఫిర్యాదు ఇద్దామని వెళ్తే ఆ వ్యక్తిని నగ్నంగా బహిరంగంగా కొట్టారన్నారు. భరతమాతను ఎంత పవిత్రంగా చూస్తున్న ఈ దేశంలో స్త్రీ మూర్తికి నిత్యం అవమానమే ఎదురవుతుందన్నారు. దళితులపై జరుగుతున్న ఈ సంఘటనలకు బాధ్యులు భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీలేనని ఆరోపించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్ము సోములు, నాయకులు పాండ్రంకి వెంకటరమణ, కృష్ణమ్మ, గౌరునాయుడు తదితరులు పాల్గొన్నారు.


భైరిపురం ప్రాంతంలో సర్వే చేస్తున్న అధికారులు

సాగునీటి కాలువ నిర్మాణానికి సర్వే

భైరిపురం(బలిజిపేట గ్రామీణం), న్యూస్‌టుడే: తోటపల్లి జలాశయం కుడి కాలువ నుంచి ఉపకాలువ నిర్మాణానికి బలిజిపేట మండలం భైరిపురం ప్రాంతంలో సర్వే నిర్వహిస్తున్నారు. ప్రధాన కాలువ నుంచి పొలాల గుండా 995 మీటర్ల పొడవున ఉపకాలువ తవ్వనున్నట్లు తోటపల్లి ప్రాజెక్టు సర్వేయర్ మన్మధరావు తెలిపారు. ఇందుకు అవసరమైన భూమిని సేకరిస్తారన్నారు. ఏఏ ప్రాంతం గుండా కాలువ వెళుతుంది, ఆ భూములకు చెందిన రైతులు, సర్వేనంబర్లు, విస్తీర్ణం వంటి అన్ని వివరాలను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఆయన చెప్పారు. వర్షాధారంగా పంటలు సాగుచేస్తున్నామని, కాలువ వస్తే సాగునీటి ఇబ్బంది తీరుతుందని ఆప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నారాయణస్వామినాయుడు, రైతులు పాల్గొన్నారు.

'జెండాపై గురజాడ' నాటిక ప్రదర్శన

విజయనగరం గంటస్తంభం న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషా, సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో గురజాడ కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలను విజయవాడలో ఘంటసాల సంగీత కళాశాల ప్రాంగణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన గురజాడ పాఠశాల విద్యార్థులచే జెండాపై గురజాడ నాటికను ప్రదర్శించడం జరిగిందని, పాఠశాల సమావేశంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ స్వరూప అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ విద్యార్థులను, గురజాడ విద్యాసంస్థల నిర్వాహకులను ఘనంగా సత్కరించి, వారికి ఆయన చేతులు మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారని ఆమె తెలిపారు.


ఏపీ శాసనసభ ఉపసభాపతి నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న విద్యార్థులు

కళలపై మక్కువ చూపాలి

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: సమాజాన్ని సన్మార్గంలో పెట్టే మహత్తరశక్తి కళలకు ఉందని, అటువంటి కళల పట్ల కళాకారులు మరింత అనురక్తిని చూపాలని విద్యావేత్త, వాకర్స్‌క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు పేర్కొన్నారు. సోమవారం కణపాక చెన్నారెడ్డి కాలనీ దేవినల్లమారమ్మ చదురు ప్రాంగణంలో రాంబార్కి అప్పలనాయుడు స్మారక బాలల నాటక పరిషత్తు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రకాశరావు మాట్లాడుతూ కళలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబం అన్నారు. అటువంటి కళలను బతికించాలన్న ఉద్దేశంతో పరిషత్తు ఈనెల 18న జిల్లా స్థాయి ఏకపాత్రాభినయ పోటీలు నిర్వహించటం సంతోషదాయకమన్నారు. దీపిల్లి అప్పలరాములమ్మ జ్ఞాపకార్థం జరిగే ఈ పోటీలు ఆరోజు సాయంత్రం 7 గంటలకు కణపాక దేవినల్లమారమ్మ చదురు వద్ద ఉంటాయని నిర్వాహకులు ఆర్.బి.రామానాయుడు తెలిపారు. 10 ఏళ్లు దాటిన పిల్లలు, పెద్దలు ఈ పోటీల్లో పాల్గొనవచ్చునన్నారు. అదే రోజు బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. సోమవారం ఇందుకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. దీపిల్లి అప్పారావు, గంగరాజు, ఈశ్వరరావు, బాబీ, బుచ్చి, శంకరరావు, అచ్చిబాబు, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.


ఏకపాత్రాభినయ పోటీల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న పరిషత్ కళాకారులు

విద్యుత్తు సంస్థలో సిబ్బంది కొరత తీవ్రం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు సంస్థలో షిఫ్ట్ సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, తక్షణం వాటిని భర్తీ చేయాలని వైఎస్సార్ విద్యుత్తు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బీకేవీ ప్రసాదరావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సూర్యానగర్ కార్యాలయంలో జరిగిన ప్రాంతీయ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిబ్బంది నియామకానికి సంస్థ ఆర్థిక ఇబ్బందులు అడ్డు వస్తున్నాయని ప్రభుత్వం అనడం సరికాదని అన్నారు. ప్రభుత్వ శాఖల విద్యుత్తు బకాయిలు తక్షణం విడుదల చేయాలని, జిల్లాలో రూ.10 కోట్లు దాటి ఉన్నాయని అన్నారు. ఆరు లక్షల పైచిలుకు విద్యుత్తు వినియోగదారుల సర్వీసులు ఉన్నాయని, దీని ఆధారంగా సిబ్బంది కొరత ఏ విధంగా ఉంది స్పష్టమవుతోందన్నారు. 400 వరకు జేఎల్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. సంఘ జిల్లా కార్యదర్శి పసుమర్తి పద్మ, సభ్యులు కీర్తితాతినాయుడు, పొట్టా త్రినాథ్, కలిశెట్టి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



సమస్యలపై మాట్లాడుతున్న బీకేవీ ప్రసాద్

ఉప ఎన్నికల ప్రచారానికి పయనం



గీత

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా నంద్యాల నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారానికి ఎమ్మెల్యే మీసాలగీత వెళ్లనున్నారు. సోమవారం రాత్రి ఈ మేరకు పార్టీ నుంచి ఆదేశాలు వెలువడ్డాయి. ఆదేశాల మేరకు మంగళవారం ఉదయమే ఆమె ఎన్నికల ప్రచారానికి పయనమవుతున్నట్లు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ఆగస్టు 15న వేడుకలకు ఆమె దూరంకానున్నారు. మూడురోజుల పాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.

ఈటీవీలో ఈనాడు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈటీవీ ప్రత్యేక కార్యక్రమాలు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: కుజ, రాహు, కేతు గ్రహాలు అనుకూలించాలంటే... మంగళవారంరోజు ఏం చేయాలి?, ఆరోగ్యసిద్ధికి వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్: 09-00: స్పెషల్ ఈనాడు సినిమా: సర్దార్ పాపారాయుడు (ఎన్టీఆర్, శ్రీదేవి, శారద).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': సింగర్ దినకర్ అతిథిగా ఘుమఘుమలు 'కొబ్బరి క్యారెట్ పలావు', మీచేతివంట 'చాక్లెట్ కాఫీ', 'డ్రైఫ్రూట్ కస్టర్డ్ బిస్కెట్స్', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ శాండ్‌విచ్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్పెషల్ స్టార్ మహిళ: (మెగా గేమ్ షో) చైల్డ్ ఆర్టిస్ట్స్ స్పెషల్ ఎపిసోడ్..., 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: వీర – చిన్నారుల టాలెంట్ షో..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్

01:15 టాప్స్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 సినిమా చూపిస్త మావ రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 హంగామా

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)

★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)

★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 10:30, 11:30)

★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)

★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)

★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)

★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, సా.4:00, రా.09:00)

★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ.9:30, మ.2:00, రా.7:00)

★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ.10:00, మ.2:30, రా.9:30)

★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)

★ హెల్దీ డయాబెటిక్ (మ.1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ధర్మయుద్ధం (రజనీకాంత్, శ్రీదేవి), 10-00: మార్నింగ్ షో: ప్రమీలార్జునీయం (ఎన్టీఆర్, బి.సరోజ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: చిత్రం భళారే విచిత్రం (నరేశ్, రాజీవి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఐ లవ్ ఇండియా (శరత్‌కుమార్, ప్రియారామన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: రాజసింహ (కాంతారావు, వాణిశ్రీ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఇండిపెండెన్స్ డే స్పెషల్స్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ట్రై కలర్ కేసరి, స్వీట్ కార్న్ అండ్ క్యారట్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రూట్ అండ్ నట్ ప్యాన్ కేక్, ట్రై కలర్ స్వీట్ బేసిల్ దోస (ఇన్‌స్పెక్టర్ మాధవిలత), ఉ.10.00: ఆహారవీధిలో – ఫ్రోజెన్ డెసెర్ట్ - ఎన్.యమ్.రాజేశ్వరీ - ఫౌండర్ ఆఫ్ "తోడు నీడ" ఆర్గనైజేషన్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – తిరంగా ప్యూరీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – జండా దోశ శశికళ స్వామి సోషల్ వర్కర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - బాదుషా, సింగర్ సాహితి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - ట్రై కలర్ పేడ - సీఐ ధనలక్ష్మీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – తిరంగా ఇడ్లీ - సింగర్ ధనుంజయ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - సపోటా లడ్డు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ట్రై కలర్ పనీర్ టిక్కా, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్వేవర్స్ స్పెషల్) – తిరంగ్ పన్నీర్ స్క్వేవర్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తిరంగా కోకోనట్ స్వీట్ - జ్ఞానప్రసూన - సోషల్ వర్కర్, మ.1.45: ట్రెండీ ట్రీట్స్ – ట్రై కలర్ బిస్కెట్స్, మ.2.15: డిజైనర్ డిష్ – గిల ఫిలదోస్ - సిఐడి ఆఫీసర్ - ఉషశ్రీ, మ.2.30: చోటా చెఫ్ – ట్రై కలర్ ఖీర్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ౦, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ రాధారాస్ బిహారీజీ మందిరం, జుహులా, ముంబాయి, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ౦, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ౦, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ రాధాగోవింద్‌జీ మందిరం, జైపూర్, రాజస్థాన్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ౦, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 15-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 లైవ్ ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ - శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధనసేవ), 08-00 శతమానంభవతి, 08-30 శ్రీకృష్ణ పూజాఫలం, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 రా..రా.. కృష్ణయ్య, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 కృష్ణం వందే జగద్గురు -శ్రీ మైలవరపు శ్రీనివాసరావు, 03-30 మురళీరవం, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 మంగళగౌరివ్రత వైశిష్ట్యం - వద్దిపర్తి పద్మాకర్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 శ్రీకృష్ణాలీలామృతం, 08-00 భక్తి చైతన్యం, 08-30 శ్రీకృష్ణావతారం - చాగంటి, 09-00 శ్రీకృష్ణక్షేత్రం -ఉడిపి 09-30 శ్రీ క్రిష్ణతత్వం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 గోకులాష్టమి.

భక్తి TV: **ఉదయం:** 06-00 ద్వారక జన్మాష్టమి (లైవ్), 07-00 అర్చన, 07-30 జయకృష్ణముకుందా మురారీ, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రీకృష్ణ శృంగార హారతి (లైవ్), 09-00 భజరే నందబాలం (లైవ్), 11.00 శ్రీకృష్ణహారతి (లైవ్), **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 తారంగం..తారంగం, 05-30 జయకృష్ణముకుందామురారీ, 06-00 శ్రీలలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 హరేకృష్ణ (లైవ్), 08-00 జన్మాష్టమి మహోత్సవం (లైవ్), 09-00 భజరే నందబాలం, 09-30 బృందావనం, 10-00 జన్మాష్టమి వైభవం, 11-30 మధురాభిషేకం (లైవ్).

జీ తెలుగు: **ఉదయం:** 07-00 టెలిషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: లౌక్యం, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తడాఖా.

మా: **ఉదయం:** 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: ఎమ్.ఎస్.ధోని, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమ పువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: మర్యాద రామన్న, 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమగాథ, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: లయన్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: ఊపిరి.

HBO: ఉదయం: 06-00 బ్లాక్ రెయిన్, 08-05 ది గాడ్‌ఫాదర్, 08-23 రష్ అవర్ 2, 10-03 టీనేజ్ మ్యూటంట్ నింజా టర్‌టిల్స్ : అవుట్ ఆఫ్ ది షాడోస్, మధ్యాహ్నం: 12-00 ట్రిపుల్ ఎక్స్, 02-08 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్ : డాన్ ఆఫ్ జస్టిస్, సాయంత్రం: 04-49 సూసైడ్ స్క్వాడ్, 06-55 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, రాత్రి: 09-00 ఐరన్ మ్యాన్, 11-15 ది ట్రాన్స్‌పోర్టర్ రీఫ్యూల్డ్.

చేపల పెంపకంలో జాగ్రత్తలు

వర్షాకాలంలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చేపల చెరువుల నీటి గుణాలలో మార్పులు ఆకస్మికంగా చోటు చేసుకుంటాయి. వరుసగా రెండు, మూడు రోజుల పాటు మబ్బులుగా ఉండి, వర్షం కురుస్తున్నపుడు చెరువుల్లో ఆక్సిజన్ లోపం ఏర్పడి, ప్లవకాలు హఠాత్తుగా చనిపోవడం, పి. హెచ్. తగ్గడం వలన చేపలు ఒత్తిడికి గురయి వ్యాధుల బారినపడి అధిక సంఖ్యలో చనిపోతాయి. చేపల పెంపకదార్లు ఈ పరిస్థితులను గమనించి కొన్ని మెలకువలను పాటించి నష్టాలను తగ్గించుకోవచ్చు.



★ మబ్బులుగా ఉండి వర్షం కురుస్తున్నప్పుడు. సూర్యరశ్మి తగ్గిపోవడం వలన చేపల చెరువుల్లో నీటిలో కరిగి ఉన్న ఆక్సిజన్ లోటు ఏర్పడి రాత్రిపూట, తెల్లవారుజామున అధిక సంఖ్యలో చేపలు చనిపోవడం, గట్ల వెంబడి నీటిపై తిరగడం గమనించవచ్చు. నీటిలో కరిగి ఉన్న ఆక్సిజన్ పరిమాణం 2 పి.పి.యం కన్నా తగ్గినట్లయితే చేపలు అధిక సంఖ్యలో ఒక్కసారిగా చనిపోతాయి. 4 పి.పి.యం కన్నా తక్కువ ఉంటే చేపలు చనిపోక పోయినప్పటికి ఒత్తిడి ఏర్పడి, వ్యాధి నిరోధకశక్తి తగ్గి తరుచూ వ్యాధుల బారిన పడడం, మేత తీసుకోకపోవడం వలన పెరుగుదల తగ్గుతుంది. వర్షాకాలంలో ఆకస్మాత్తుగా ఏర్పడే వాతావరణ మార్పుల వలన ప్లవకాలు ఒక్కసారిగా చనిపోతాయి. ఈ పరిస్థితిని 'ప్లాంక్టన్ క్రాష్' అంటారు. చనిపోయిన ప్లాంక్టన్ కుళ్లడం ద్వారా కూడా ఆక్సీజన్ పరిమాణం తగ్గిపోతుంది.

★ ఇటువంటి సందర్భాలలో వీలయినంత వరకు చెరువుల్లోకి కొత్త నీటిని తోడుకోవాలి. నీటిని పెట్టే అవకాశం లేనప్పుడు పంపుల ద్వారా నీటిని తిరగతోడడం ద్వారా ఆక్సిజన్ పరిమాణాన్ని పెంచుకోవచ్చు. మేతలను, ఎరువులను తాత్కాలికంగా ఆపేయాలి. కాల్షియం పెరాక్సైడ్ ఎకరాకు కిలో లేదా హైడ్రోజన్ పెరాక్సైడ్ ఎకరాకు లీటరు చొప్పున వాడి తాత్కాలికంగా ఆక్సిజన్‌ను పెంచుకోవచ్చు.

సున్నం వాడకం: ఉదయం సమయాల్లో ఎకరాకు 10 నుండి 20 కిలోల వ్యవసాయ సున్నం వాడకం ద్వారా హఠాత్తుగా పి. హెచ్. విలువలు మారకుండా ఆపి చేపలపై వత్తిడి తగ్గించుకోవచ్చు. సున్నం వాడకం ద్వారా కార్బన్‌డైఆక్సైడ్ దుష్ప్రభావాన్ని కూడా తగ్గించుకోవచ్చు.

అమ్మోనియం ప్రభావం: వర్షాకాలంలో చేపలు మేతలను తినకుండా వదిలేయడం వల్ల మిగిలిన మేతలు, సేంద్రియ పదార్థాలు కుళ్లడం వలన అమ్మోనియం వంటి విష వాయువులు విడుదలయి చేపలు చనిపోవడానికి కారణమవుతుంది.

– సి.హెచ్.బాలకృష్ణ, డి.చిన్నంనాయుడు,
కృషి విజ్ఞానకేంద్రం ఆమదాలవలస

పుదీన సాగుకు సూచనలు


పుదీనా తైలం ఉత్పత్తిలో మన దేశం అగ్రస్థానంలో ఉంది. పుదీనాలో 4 రకాలు ఉన్నాయి. అవి జపనీస్ పుదీనా, స్పియర్ పుదీనా, పిప్పర్‌మెంట్ పుదీనా, బర్గామెట్ పుదీనా. మనదేశంలో జపాన్ పుదీనాకు మంచి గిరాకి ఉంది. దీని తైలాన్ని సుగంధ పరిమళాలు, పాన్‌మసాలా, దగ్గు, జలుబు, నొప్పులను తగ్గించే ఔషధాల తయారిలో వినియోగిస్తారు.

★ పుదీనా ఉష్ణ వాతావరణంలో బాగ పెరుగుతుంది. చలి, మంచు ప్రాంతాలు అనుకూలించవు. ఎర్రనేలలు, నల్ల నేలలు అనుకూలం. ఉదజని సూచిక 6.0 నుంచి 7.5 ఉన్న భూములు అనుకూలం.

★ దీనిని వేర్ల ద్వారా, కాండపు ముక్కల ద్వారా వ్యాప్తి చేస్తారు. ఎకరానికి 3-4 క్వింటాళ్ల తీగ ముక్కలు అవసరం. తీగముక్కలను 45 సెం.మీ. దూరంలో, వరుసలలో నాటుకొని మట్టితో కప్పాలి. ఇవి చిగుర్లు తొడిగి తీగలు సాగుతాయి.

రకాలు:శివాలిక్, హిమాలయ, కోసిమైయసక్షమ్ అనే రకాలు జపాన్ పుదీనాలో ముఖ్యమైనవి..

ఎరువులు: అఖరి దుక్కిలో 5 టన్నుల పశువుల ఎరువు, 50 కిలోల నత్రజని, 25 కిలోల భాస్వరం, 15 కిలోల పొటాష్ వేసుకోవాలి. నత్రజనిని 3 దఫాలుగా అనగా అఖరి దుక్కిలో సగం, 40 రోజులు, 80 రోజులకు మిగతా నత్రజని ఎరువు వేసుకోవాలి.



★ ప్రతి 7-10 రోజులకు తప్పనిసరిగా నీరు పెట్టాలి. పంటకాలంలో కనీసం 15 తడులు ఇవ్వాలి.

★ నాటిన తర్వాత 120 రోజులకు మొదటిసారిగా, తదుపరి 60-70 రోజులకు కోతలు తీసుకొని నూనెబట్టి ద్వారా తైలాన్ని తీయాలి. కోత తరువాత 4-5 గంటలు నీడలో ఆరబెడితే నాణ్యత బాగుంటుంది. రెండు లేదా మూడు కోతల తర్వాత పైరును తీసేసి మళ్లీ నాటుకోవాలి.

★ ఎకరాకు దిగుబడి 15-20 టన్నులు, తద్వారా 70-75 కిలోల తైలం లభిస్తుంది. ఎకరాకు ఖర్చు రూ.8 వేల నుంచి రూ.10 వేలు (మొదటి సంవత్సరం) నికరాదాయం రూ.15 వేల వరకు ఉంటుంది.

ఆగస్టు 8: రాష్ట్రీయం

తెలుగు రాష్ట్రాల మధ్య బదిలీలకు అనుమతి

♦ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అంతర్రాష్ట్ర బదిలీలకు అనుమతినిస్తూ, దీనికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశాయి. భార్యాభర్తల బదిలీలు, స్థానిక (జిల్లా, జోనల్, బహుళ జోనల్), కేంద్రం ఆమోదం పొందిన రాష్ట్ర స్థాయి కేటగిరీల్లో పరస్పర బదిలీలకు అనుమతి లభించింది. ప్రభుత్వ శాఖలతో పాటు స్థానిక సంస్థల ఉద్యోగులకు కూడా ఇవి వర్తిస్తాయి. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా కమలనాథన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల విభజన జరిగింది. 58, 42 శాతం దామాషాలో కేటాయింపులు జరిపారు. వివిధ కారణాలతో చాలామంది ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బదిలీలను కోరారు. దీనిపై గవర్నర్ నరసింహన్ నేతృత్వంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఇద్దరు సీఎంలు అంతర్రాష్ట్ర బదిలీలకు ఆమోదం తెలిపారు.



ప్రతిభ

'సంకల్పం నుంచి సిద్ధి వరకు' నినాదం ఎవరిది?

జాతీయం

ఆగస్టు 4

నావిక్‌కు భారత పరమాణు గడియారాలు

♦ సొంత జీపీఎస్ వ్యవస్థ (నావిక్)లో స్వదేశీకరణ దిశగా భారత్ కీలక ముందడుగు వేసింది. నావిక్‌కు భారత పరమాణు గడియారాల ద్వారానే సమయాన్ని అందించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన ఇస్ట్రాక్‌సెల్, దిల్లీలోని నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీ (ఎన్‌పీఎల్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఇస్రోకు అత్యంత కచ్చితమైన సమయాన్ని ఎన్‌పీఎల్ అందిస్తుంది. ఇది అందించే భారత ప్రామాణిక సమయానికి (ఐఎస్‌టీ) అనుగుణంగా 'నావిక్' సమన్వయమవుతుంది.

ఆగస్టు 7

అగర్తలాలో ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారం



♦ రూ. 143 కోట్లతో అగర్తలాలో నిర్మించనున్న ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారానికి కేంద్ర చమురు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శంకుస్థాపన చేశారు. ఈశాన్య రాష్ట్రాలకు ఎదురవుతున్న వంట గ్యాస్ కొరతను అధిగమించడానికి చిట్టగాంగ్ నుంచి త్రిపుర వరకు సహజ వాయువు గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. పశ్చిమ బంగలోని సిలిగురి నుంచి బంగ్లాదేశ్‌లోని పార్వతీపూర్ వరకు డీజిల్ చేరవేయడానికి గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. గృహావసరాల కోసం పేదలు వినియోగించే కిరోసిన్, వంటగ్యాస్ సిలిండర్లపై రాయితీ కొనసాగుతుందని ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.

ఆగస్టు 8

అయోధ్యకు పరిష్కారం

♦ అయోధ్యలో వివాదాస్పద స్థలానికి సముచిత దూరంలో ముస్లింలు అధికంగా నివసించే ప్రాంతంలో మసీదును

కరెంట్ అఫైర్స్

నిరభ్యంతరంగా నిర్మించుకోవచ్చంటూ ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్‌బోర్డు సుప్రీంకోర్టుకు తన అభిప్రాయాన్ని సూచనప్రాయంగా తెలిపింది. ఈ వ్యవహారంలో వివిధ హిందూ సంస్థలు చేస్తోన్న డిమాండ్‌కు మద్దతుగా ముందుకొచ్చిన తొలి ముస్లిం సంస్థ యూపీ షియా బోర్డే అవుతుంది. అయితే అదే సమయంలో బాబ్రీ మసీదు స్థలం తమ సొంత ఆస్తి అని, ఈ వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారానికి చర్చలు జరిపే హక్కు తమకు మాత్రమే ఉందని కూడా వక్ఫ్‌బోర్డు స్పష్టం చేసింది.

ఆగస్టు 9

క్విట్ ఇండియా ఉద్యమ 75వ వార్షికోత్సవం

♦ క్విట్ ఇండియా దినోత్సవ 75 వ వార్షికోత్సవాన్ని దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'సంకల్పం నుంచి సిద్ధి వరకు' అనే నినాదాన్ని ఇచ్చారు. పీడిస్తోన్న సమస్యల నుంచి దేశానికి విముక్తి కల్పించి, 2022 నాటికి సరికొత్త భారతావనిని తీర్చిదిద్దడానికి ప్రజలు ప్రతిజ్ఞ తీసుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రూపొందించిన ఎనిమిది తపాలా బిళ్లలను రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఎట్‌హోం కార్యక్రమంలో విడుదల చేశారు.

గుజరాత్ రాజ్యసభ ఎన్నికలు

♦ గుజరాత్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. భాజపా నుంచి బరిలో దిగిన జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సునాయాసంగా గెలుపొందగా, మూడో అభ్యర్థి బల్వంత్ సింగ్ రాజ్‌పుత్ మాత్రం ఓటమి పాలయ్యారు. సోనియా గాంధీ రాజకీయ కార్యదర్శి అహ్మద్ పటేల్ వెంట్రుకవాసిలో ఓటమిని తప్పించుకుని విజయం సాధించారు. గెలవడానికి అవసరమైన 44 ఓట్లను దక్కించుకున్న పటేల్ అయిదోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

ఆగస్టు 10

హమీద్ అన్సారీ పదవీ విరమణ

♦ రెండు విడతల్లో పదేళ్లపాటు రాజ్యసభ ఛైర్మన్, ఉప రాష్ట్రపతి హోదాల్లో సేవలందించిన మహ్మద్ హమీద్ అన్సారీ పదవీ కాలం పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో ఆయనకు రాజ్యసభ ఘనంగా వీడ్కోలు పలికింది.

పెరగనున్న కేంద్ర ప్రభుత్వ వ్యయం

♦ కేంద్ర ప్రభుత్వ వ్యయం 2019-20 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 26 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని పార్లమెంటుకు సమర్పించిన ఆర్థికశాఖ అధికార పత్రం వెల్లడించింది. మూలధన వ్యయం 25% పెరిగి, ఆ ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 3.9 లక్షల కోట్లకు చేరుతుందని, ఒక్క రక్షణ రంగ వ్యయమే 22% పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొంది. రెవెన్యూ వ్యయంతో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చు రూ. 21.46 లక్షల కోట్లుగా, వచ్చే ఏడాది రూ. 23.4 లక్షల కోట్లుగా ఉంటుందని తెలిపింది.

ఆగస్టు 11

వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం

♦ దేశ 15 వ ఉపరాష్ట్రపతిగా (వ్యక్తుల పరంగా 13) తెలుగుబిడ్డ ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. వెంకయ్య భగవంతుడి పేరిట ప్రమాణం చేశారు.

♦ ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రాజ్యసభ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకయ్య నాయుడు రాజ్యసభ కార్యకలాపాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులనుద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

అంతర్జాతీయం

ఆగస్టు 6

ఉత్తర కొరియాపై ఆంక్షలు

♦ ఉత్తర కొరియాపై కఠిన ఆంక్షలను విధిస్తూ అమెరికా రూపొందించిన ఒక తీర్మానానికి ఐరాస భద్రతా మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. దీనివల్ల ఉత్తర కొరియాకు ఏటా 100 కోట్ల డాలర్ల మేర ఆదాయాన్నిచ్చే ఎగుమతులపై నిషేధం అమలవుతుంది. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా చేపట్టిన మొదటి చర్య ఇదే. దీనికి ఉత్తర కొరియా మిత్రపక్షం చైనా కూడా మద్దతు తెలపడం విశేషం.

ఆగస్టు 7

♦ వివాదాస్పద దక్షిణ చైనా సముద్రంలో చైనా కృత్రిమ దీవులను ఏర్పాటు చేయడం, వాటిపై నిర్మాణాలు చేపట్టడం, సైనికీకరణను అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా ఖండించాయి. మనీలాలో జరిగిన ఆసియాన్ విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా కొన్ని ఆసియాన్ దేశాలు దక్షిణ చైనా సముద్ర వివాద విషయంలో చర్చలపై చైనా విధి విధానాలకు అంగీకారం తెలిపాయి. ఇలా చైనా పట్ల ఆసియాన్ వైఖరి మెత్తబడిన తరుణంలో ఈ మూడు దేశాలు ఈ మేరకు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

ఆగస్టు 9

వీసా రహిత ప్రవేశాన్ని ప్రకటించిన ఖతార్

♦ భారత్‌తో సహా 80 దేశాల ప్రజలకు వీసా రహిత ప్రవేశానికి అనుమతి ఇస్తున్నట్లు ఖతార్ ప్రకటించింది. ఈ 80 దేశాల ప్రజలు ఖతార్ చేరుకున్న వెంటనే అక్కడికక్కడే పర్యటక వీసాలను మంజూరు చేస్తారు.

వార్తల్లో వ్యక్తులు

ఆగస్టు 5

నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్‌గా రాజీవ్ కుమార్



♦ నీతి ఆయోగ్ తదుపరి వైస్ ఛైర్మన్‌గా డాక్టర్ రాజీవ్ కుమార్‌ను నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఆర్థిక శాస్త్రంలో డీఫిల్, లఖ్‌నవూ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేసిన రాజీవ్ కేంద్ర విధానాల పరిశోధన సంస్థలో సీనియర్ ఫెలోగా ఉన్నారు. గతంలో ఫిక్కీకి సెక్రటరీ జనరల్‌గా, భారతీయ అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల పరిశోధన మండలికి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు.

ఆగస్టు 8

ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా



♦ సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్ ఈనెల 27 న పదవీ విరమణ చేస్తోన్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. దీపక్ 1977 లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1996 లో ఒడిశా హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 1997 లో మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2009 లో పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2010 లో దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2011 లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

రాష్ట్రీయం - తెలంగాణ

ఆగస్టు 8

వయోపరిమితికి మరో రెండేళ్లు..

♦ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఇతర నియామక సంస్థల ద్వారా భర్తీ అయ్యే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితి పెంపుదలను మరో రెండేళ్లు అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ నియామకాలకు మాత్రమే పెంపుదల వర్తిస్తుందని, పోలీసు, అబ్కారీ, అటవీ, అగ్నిమాపక, జైళ్ల శాఖలాంటి యూనిఫాం సర్వీసులకు వర్తించదని పేర్కొంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత నిరుద్యోగుల వినతి మేరకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 34 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ 2017 జులై 27 న ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ గడువు 2017 జులై 26 తో ముగిసిపోయింది. తాజాగా దీన్ని మరో రెండేళ్లపాటు అంటే 2019 జులై 26 వరకూ అమలు చేసేందుకు ఆదేశాలిచ్చింది.

ఆగస్టు 10

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన

♦ ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి సంబంధించిన వరద కాలువ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం పోచంపాడు వద్ద గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. మేడిగడ్డ నుంచి తరలించే జలాలతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించారు. ప్రధాన గోదావరి నది రాకపోయినా రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి చుక్కనీరు రాకపోయినా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కాలువలు నిత్యం జలకళతో ఉట్టిపడేలా రూ. 2 వేల కోట్లతో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్

♦ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీకి (ఐఐపీఈ) జాతీయ ప్రాధాన్యత హోదా కల్పిస్తూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 13 వ షెడ్యూల్‌లో పేర్కొన్న హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం గతేడాది విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఐఐపీఈని ప్రారంభించింది. మిగతా జాతీయ విద్యా సంస్థల్లాగే డిగ్రీలు ప్రదానం చేసే స్వయం ప్రతిపత్తి కల్పించడానికి ఈ బిల్లును ఉద్దేశించారు.

ఆగస్టు 6

చిత్తూరు జిల్లాలో ఈ - క్లస్టర్

♦ చిత్తూరు జిల్లాలో 501 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీ క్లస్టర్ (ఈ-క్లస్టర్)కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తుది అనుమతులు జారీచేసింది.

ఆగస్టు 8

విజయవాడలో విద్యుత్‌సౌధ ప్రారంభం

♦ విజయవాడలోని గుణదలలో నిర్మించిన విద్యుత్ సౌధ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఏపీఎస్ఎల్‌డీసీ)ను సీఎం చంద్రబాబుతో కలిసి గవర్నర్ నరసింహన్ ప్రారంభించారు. సంతోషానికి చిహ్నంగా ఈ భవనాలకు 'సమృద్ధి' అనే పేరు పెట్టాలని గవర్నర్ సూచించారు.

ఆగస్టు 9

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

♦ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అరకులో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ పాల్గొన్నారు. రాష్ట్రంలో 34 తెగల్లో 27.39 లక్షల మంది గిరిజనులు ఉన్నారు. వీరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూ. 3,520 కోట్లు కేటాయించినట్లు సీఎం తెలిపారు.



రచయిత

- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.31 - 35): Below is given a passage followed by several possible inferences which can be drawn from the facts stated in the passage. You have to examine each inference separately in the context of the passage and decide upon its degree of truth or falsity. Mark answer

1) If the inference is "definitely true" i.e. it properly follows from the statement of facts given.
2) If the inference is "probably true" though not "definitely true" in the light of the facts given.
3) If the data are inadequate i.e. from the facts given you cannot say whether the inference is likely to be true or false.
4) If the inference is "probably false" though not "definitely false" in the light of the facts given.
5) If the inference is "definitely false" i.e. it cannot possibly be drawn from the facts

Note: Each of the five questions has only one distinct answer i.e. no two questions can have the same answer. If you get same answer for more than one question, consider both again and decide which one of the two would more definitely be that answer and same way review other also.

The first time I saw The Wizard of Oz, the story bewitched me the second time I saw The Wizard of Oz, the special effects amazed me. The third time I saw The Wizard of Oz, the photography dazzled me. Have you ever seen a movie twice, three times? You notice subtleties and hear sounds you completely missed the first time around. It's the same on the phone. Be-cause your business conversations are more consequential than movies, you should listen to them two, may be three times. Often we have no clear idea of what really happened in our phone conversation until we hear it again. You'll find shadings more significant than the colour of Toto's collar - and more scarecrows than you imagined who 'haven't got a brain!' How do you listen to your important business conversations again? Simply legally and ethically tape record them. I call the technique of recording and analyzing your business conversations for subtleties Instant Replay.

31. The movie The Wizard of Oz' will help improve business conversation.

32. For most, if they watch a movie more than once, different aspects in different order, like special effects, photography, story, music etc. would impress in a better way.

33. The tips are given for understanding business conversation.

34. The advice is being given to the sales team.

35. The author watches most movies more than twice.

Directions (Q.36 - 40): In each of the questions/ set of questions below are given two statements followed by two conclusions numbered I and II. You have to assume everything in the statements to be true even if they seem to be at variance from commonly known facts and then decide which of the two given conclusions logically follows from the information given in the statement. Give answer

1) If only conclusion I follows.
2) If only conclusion II follows.
3) If either conclusion I or conclusion II follows.
4) If neither conclusion I nor conclusion II follows.
5) If both conclusions I and II follow.

36. Statements: Some pins are clips.
Some clips are pens.
Conclusions: I. Some pins are pens.
II. No pin is a pen.

(Q.37-39):
Statements: All D's are A's.
All A's are C's.

37. Conclusions: I. Some C's are D's.
II. Some A's are D's.

38. Conclusions: I. All D's are C's.
II. Some D's are not A's.

39. Conclusions: I. All A's are D's.
II. All C's are A's.

40. Statements: All doors are windows.
Some windows are clips.
Conclusions: I. Some clips are doors.
II. Some windows are doors.

Quantitative Aptitude

41. 8 men can complete a piece of work in 20 days. 8 women can complete the same work in 32 days. In how many days will 5 men and 8 women together complete the same work?
1) 16 days 2) 12 days 3) 14 days
4) 10 days 5) None of these

42. The area of a square is 1024 sq. cm. What is the respective ratio between the length and the breadth of a rectangle whose length is twice the side of the square and breadth is 12 cm. less than the side of the square?
1) 5 : 18 2) 16 : 7 3) 14 : 5
4) 32 : 5 5) None of these


43. The sum of five consecutive even numbers of set-A is 220. What is the sum of a different set of five consecutive numbers whose second lowest number is 37 less than **double** of the lowest number of set -A?
1) 223 2) 225 3) 235
4) 243 5) None of these

44. The bus fare for one person is Rs. 420 from Agra to Aligarh and train fare between the same places for one person is equal to threefourth the bus fare for two persons between the same places. What is the total fare paid by 2 persons travelling by bus and 4 persons travelling by train between the two places?
1) Rs. 3,360 2) Rs. 3,460 3) Rs. 3,440
4) Rs. 3,406 5) None of these

45. The respective ratio between the speeds of a car, a jeep and tractor is 3 : 5 : 2. The speed of the jeep is 250 percent of the speed of the tractor which covers 360 km in 12 hours. What is the average speed of car and jeep together?
1) 60 km/hr. 2) 75 km/hr. 3) 40 km/hr.
4) Cannot be determined
5) None of these

Directions (Q.46 - 50): Study the following bar-graph carefully and answer the following questions.

Earnings (in rupees) of three different persons on four different days



46. What is Gita's average earnings over all the days together?
1) Rs.285 2) Rs.290 3) Rs.320
4) Rs.310 5) Rs.315

47. What is the total amount earned by Rahul and Naveen together on Tuesday and Thursday together?
1) Rs.1,040 2) Rs.1,020 3) Rs.980
4) Rs.940 5) Rs.860

48. Gita donated her earnings of Wednesday to Naveen. What was Naveen's total earnings on Wednesday after Gita's donation?
1) Rs.520 2) Rs.550 3) Rs.540
4) Rs.560 5) Rs.620

49. What is the difference between Rahul's earnings on Monday and Gita's earnings on Tuesday?
1) Rs.40 2) Rs.20 3) Rs.50
4) Rs.30 5) Rs.10

50. What is the respective ratio between Naveen's earnings on Monday, Wednesday and Thursday?
1) 7 : 3 : 5 2) 8 : 6 : 5 3) 8 : 7 : 4
4) 9 : 5 : 4 5) 9 : 3 : 4

Directions (Q.51 - 55): Study the following table carefully to answer the questions that follow:

Monthly Rent (in Rs. thousands) at five different places in six different years

	Place				
Years	Churchgate	Dadar	Kandivali	Borivali	Virar
2005	5.3	3.8	1.5	2.7	1.1
2006	12.5	8.3	3.4	4.8	2.1
2007	16.7	11.7	5.5	6.6	1.8
2008	20.9	13.6	9.8	12.7	3.6
2009	25.8	14.5	11.5	14.1	5.5
2010	30.3	20.9	15.6	15.9	7.8

51. In which place the monthly rent did not increase consistently from year 2005 to 2010?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

52. In which year at Churchgate, the monthly rent increased more than 100 percent from the previous year?
1) 2006 2) 2007 3) 2008
4) 2009 5) 2010

53. What was the difference between the monthly rent at Dadar in the year 2009 and Borivali in the year 2007?
1) Rs.7,600 2) Rs.7,900 3) Rs.8,100
4) Rs.8,600 5) None of these

54. Monthly rent at Kandivali in the year 2008 was approximately what percent of the total monthly rent at Virar over all the years together?
1) 30 2) 33 3) 38 4) 42 5) 45

55. Which city was most expensive in terms of rent?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

Directions (Q.56 - 60): In the following questions two equations numbered I and II are given. You have to solve both the equations and - Give answer

1) If $x > y$ 2) If $x \geq y$
3) If $x < y$ 4) If $x \leq y$
5) If x = y or the relationship cannot be established

56. I. $5x^2 - 18x + 9 = 0$
II. $20y^2 - 13y + 2 = 0$.

57. I. $x^3 - 878 = 453$
II. $y^2 - 82 = 39$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$ II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$

59. I. $9x - 15.45 = 54.55 + 4x$
II. $\sqrt{y + 155} - \sqrt{36} = \sqrt{49}$

60. I. $x^2 + 11x + 30 = 0$ II. $y^2 + 7y + 12 = 0$

Directions (Q.61 - 65): What will come in place of the question mark (?) in the following number series?

61. 7 20 46 98 202 (?)
1) 420 2) 410 3) 310
4) 320 5) None of these

62. 210 209 213 186 202 (?)
1) 138 2) 77 3) 177
4) 327 5) None of these

63. 27 38 71 126 203 (?)
1) 212 2) 202 3) 301
4) 312 5) None of these

64. 435 354 282 219 165 (?)
1) 103 2) 112 3) 120
4) 130 5) None of these

65. 4 200 369 513 634 (?)
1) 788 2) 715 3) 734
4) 755 5) None of these



Key

31-5	38-1	45-1	52-1	59-5
32-4	39-4	46-2	53-2	60-3
33-1	40-2	47-4	54-5	61-2
34-2	41-1	48-3	55-1	62-2
35-3	42-5	49-1	56-1	63-5
36-3	43-5	50-5	57-2	64-3
37-5	44-1	51-5	58-5	65-3.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

దేశభక్తి ఉప్పొంగే ప్రదేశాలివి!



పంద్రాగస్టు అనగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజని ఎవర్ని అడిగినా చెబుతారు. దాన్ని సాధించడానికి జరిగిన ఉద్యమాలు... పోరాటం సాగించిన నేతలు గుర్తొస్తారు. మరి ఆనాటి పోరాటాలు జరిగిన ప్రదేశాలు మీకు తెలుసా? ఆ ప్రదేశాలను తల్చుకుంటే చాలు అప్పటి ఉద్యమాలు గుర్తొచ్చి దేశభక్తి ఉప్పొంగుతుంది. అవే ఇవి!

బారక్‌పూర్, పశ్చిమ్‌బంగ

ప్రథమ స్వాతంత్ర్య సమరం మొదలైంది ఇక్కడి నుంచే. తన కమాండర్లపై మంగళ్ పాండే తిరుబాటు చేస్తున్నట్లు ప్రకటించడంతో 1857 సిపాయిల తిరుగుబాటు ప్రారంభమైంది. బ్రిటిష్ పాలకులపై దాదాపు రెండు వందల ఏళ్లపాటు సాగిన పోరాటానికి ఇదే తొలిమెట్టు.

ఝాన్సీ, ఉత్తర్ ప్రదేశ్



రాణి ఝాన్సీ లక్ష్మీ బాయికి చెందిన ఈ నగరంలో సిపాయిల తిరుగుబాటు మరో మలుపు తిరిగి పాలకులపై యుద్ధంగా మారడానికి వేదికైంది.

చంపారన్, బిహార్



గాంధీజీ తొలి విజయానికి వేదిక ఇది. బ్రిటిష్‌వారు ఆహార ధాన్యాలకు బదులు వాణిజ్యపంటల్ని పండించమని బలవంతం చేశారు. గాంధీజీ భారత దేశానికి తిరిగొచ్చాక ఈ అంశంపై వ్యతిరేకిస్తూ చంపారన్ సత్యాగ్రహం నిర్వహించారు. ఇలా అహింసా ఉద్యమం మొదలైంది.



జలియన్ వాలా బాగ్, పంజాబ్

తెల్ల దొరల దురాగతానికి నిదర్శనంగా నిలిచిన ప్రాంతమిది. ఏప్రిల్ 13, 1919లో బ్రిటిష్ సైనికులు డయ్యర్ ఆధ్వర్యంలో అమాయక ప్రజలపై కాల్పులు జరిపారు. ఈ దుర్ఘటనలో 379 మంది మరణించారు. 1200 మందికి పైగా గాయాల పాలయ్యారు.



చౌరీ చౌరా, ఉత్తర్ ప్రదేశ్

1922లో సహాయ నిరాకరణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నప్పుడు ఈ ప్రాంతం వార్తల్లోకెక్కింది. పోలీసుల దౌర్జన్యాలపై ఆగ్రహించిన ప్రజలు చౌరీ చౌరా పోలీస్ స్టేషన్ను దహనం చేశారు. కొంతమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో గాంధీజీ ఆ ఉద్యమాన్ని నిలిపివేశారు.

కాకోరి, ఉత్తర్ ప్రదేశ్



ఉద్యమాల కోసం డబ్బు అవసరమయ్యింది. దీంతో 1925 ఆగస్టు 9న బ్రిటిష్ ప్రభుత్వం రవాణా చేస్తున్న నిధి నుంచి ఉద్యమకారులు ఎనిమిది వేల రూపాయల్ని లూటీ చేశారు. ఈ సంఘటన ప్రభుత్వాన్ని కలవరపెట్టింది. చరిత్రలో బ్రిటిష్‌వారి సంపద లూటీ జరగడం ఇదే ప్రథమం.

దండి, గుజరాత్



స్వాతంత్ర్య సమరంలో ముఖ్య ఘట్టమైన ఉప్పు సత్యాగ్రహం జరిగింది ఇక్కడే. 1930లో ఉప్పుపై పన్ను పెంచినందుకు నిరసనగా దాన్ని ప్రభుత్వ వ్యతిరేకతకు సాధనంగా గాంధీజీ ఈ ఉద్యమాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర్య పోరాటంపై బ్రిటిష్ వారి దృక్పథం మారడానికి ఇది ఎంతో దోహద పడింది.

చీరాల - పేరాల, ఆంధ్రప్రదేశ్



స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు వారి పోరాట పటిమకు చీరాల - పేరాల కేంద్రంగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరయోధుడు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిందిది. అసలు ఉద్యమం ఎలా వచ్చిందంటే... 1919లో బ్రిటిష్ ప్రభుత్వం (గతంలో గుంటూరు జిల్లా) ప్రకాశం జిల్లాలోని చీరాల-పేరాల గ్రామాలను కలిపి పురపాలక సంఘంగా చేయడంతో ప్రజలపై పన్నుల భారం అధికమైంది. ఈ రెండు గ్రామాల్లోని 15,000 జనాభా ఆదాయం నాలుగు వేల రూపాయలు. కానీ బ్రిటిష్‌వారు పన్నుల పేరుతో నలభైవేల రూపాయలు లాక్కునే ప్రయత్నాలు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ పురపాలక సంఘం రద్దు చేయాలని ప్రజలంతా ఉద్యమించారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వంలో ఆందోళన మొదలుపెట్టారు. వేయి మంది సభ్యులతో 'రామదండు' అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. విజయవాడ కాంగ్రెస్ సమావేశాల సందర్భంగా గాంధీజీ వచ్చినప్పుడు సమస్యను ఆయనకు వివరించారు. మహాత్ముడు చీరాలను సందర్శించి ఊరు ఖాళీ చేస్తే మున్సిపాలిటీ దానంతట అదే రద్దవుతుందనే సూచన ఇచ్చారు. దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు ఊరు వదిలేసి పక్కనే ఉన్న ప్రదేశంలో 'రామ్‌నగర్' పేరుతో కొత్త నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. 11నెలల పాటు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉద్యమాన్ని కొనసాగించారు.

హాయ్! బుజ్జీ!!

ఎప్పుడూ నిజం మాట్లాడితే కష్టాల్లో అందరూ మనకు తోడుగా ఉంటారు
- గాంధీజీ

పదసంపద!



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pull = లాగు
- అపరాధం = తప్పు

నవ్వుల జల్లులు!



వనజ: దుస్తు ఉతకవే అంటే ఇంటికి తీసుకెళతా నంటావేంటి?

పనిమనిషి: ఇప్పుడివి ఉతికే ఓపిక లేదమ్మా. మా ఇంట్లో వాషింగ్ మెషీన్‌లో వేసి తెస్తా!

- వీవీ రమణకుమార్, చిలకలూరిపేట

బాజీ రౌత్ కథ విన్నారా?



అతనెవరా? చిన్నవయసులోనే ప్రాణాలను సైతం లెక్కచేయక బ్రిటిష్ వాళ్లను ఎదిరించాడు. స్వాతంత్ర్యం కోసం అతను చేసిన త్యాగానికిగానూ తన పేరుతో పురస్కారాలూ ఇస్తున్నారు. ఇంకా బోలెడు కబుర్లున్నాయ్...

బాలభారతం ఆగస్టు సంచికలో

bb@ramojifoundation.org
Cell: 80085 51844

చిలిపి ప్రశ్న

నింగీ నేలా కలిసేదెప్పుడు?

- కృష్ణవేణి, విశాఖపట్నం



ఏమిటిది?

పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

GET GO

బొమ్మల్లో ఏముంది?

బొమ్మల ఆంగ్ల పేర్లు గడుల్లో రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ సందేశం వస్తుంది.

8 
1 
9 
2 
10 
3 
11 
4 
12 
5 
13 
6 
14 
7 
15 

జవాబులు: బొమ్మల్లో ఏముంది: 1. Bird 2. Nose 3. Dove 4. Bear 5. Jeep 6. Cave 7. Corn 8. Door 9. Tree 10. Neck 11.Cart 12. Gems 13. Hand 14. Ball 15. Yawn దాగిన సందేశం: INDEPENDENCE DAY చిలిపిప్రశ్న: కలిపి రాసినప్పుడు! ఏమిటిది: Get up and go



విద్యార్థినులతో సమావేశమైన చైల్డ్‌లైన్ సమన్వయకర్త భవానీ

వైద్య పరీక్షలేవీ...?

- వసతిగృహాల్లో కనిపించని వైద్యులు
- ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థినులు
- మౌలిక వసతులు లేవని ఆందోళన

జిల్లాలోని సాంఘిక సంక్షేమ విద్యార్థినుల వసతిగృహాల్లో ప్రతి నెలా ఆరోగ్య పరీక్షలు నిర్వహించకపోవడంపై వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి వసతి గృహంలో ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజినీరింగ్, ఇతర సాంకేతిక కోర్సులు చదువుతున్న విద్యార్థినులు సుమారు 400 మంది వరకూ వసతి పొందుతున్నారు. వీరికి ప్రతి నెలా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారి పేరున ఆరోగ్యకార్డులు వసతిగృహంలోనే అందుబాటులో ఉంచాలి. వైద్య పరీక్షల్లో ఎటువంటి లోపం ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు వైద్యులను సంప్రదించి విద్యార్థినులకు మందులు ఇప్పించాలి. జిల్లాలో నాలుగు సంవత్సరాలుగా కళాశాల వసతిగృహాల్లో ఎక్కడా వైద్యపరీక్షలు నిర్వహించలేదు.

- విజయనగరం కోట, న్యూస్‌టుడే

ఇటీవల కాలంలో విజయనగరం గుమ్చీ సమీపంలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతిగృహంలో ఓ విద్యార్థినీ గర్భం దాల్చి శిశువుకు జన్మనిచ్చినా సంక్షేమాధికారులు పరిశీలించలేకపోయారు. వైద్యపరీక్షలు నిర్వహిస్తే ఆమె గర్భవతిగా ఉందని ముందుగానే గుర్తించి ముందస్తు చర్యలు తీసుకుని ఉండొచ్చు. వైద్య పరీక్షలు నిర్వహించకపోవడంతో తోటి విద్యార్థినులకు మాటతెచ్చేలా ఈ విద్యార్థినీ గర్భం దాల్చడం చర్చనీయాంశమైనది. గురువారం చైల్డ్‌లైన్ సమన్వయకర్త జి.కె.దుర్గా విజయనగరంలో ఇటీవల జరిగిన విద్యార్థిని ఒకరు శిశువుకు జన్మనిచ్చిన అంశానికి సంబంధించి వసతిగృహానికి వెళ్లి విద్యార్థినులతో మాట్లాడారు. ఆమె ముందు విద్యార్థినులు తమ సమస్యలపై ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహించకపోవడంతో ప్రతి నెలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. 138 మంది విద్యార్థినులు నివాసముంటున్న వసతిగృహంలో కనీసం వసతులు లేవని, స్నానపు గదులకు తలుపులు లేవని, ఇరుకు గదుల్లో నివాసముంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఒకే గదిలోనే నివాసం: ఒక గదిలో జూనియర్లు, ఒక గదిలో సీనియర్లు ఉంటే సమస్యలు ఉండవని, ఇద్దర్నీ ఒకే గదిలో ఉంచడంతో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని వారంతా ఏజేసీ నాగేశ్వరరావు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రాజ్‌కుమార్ ముందు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. సమస్యల విషయమై గతంలో అనేక మార్లు సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని విద్యార్థినులు ఆవేదన చెందుతున్నారు. సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల వసతిగృహాల్లో సమస్యలను పరిష్కరించాలని గతంలో అనేక మార్లు విద్యార్థులు రోడ్డెక్కినా నేటికీ ప్రయోజనం కనిపించట్లేదని విద్యార్థులు చెబుతున్నారు.

ఆది నుంచి సమస్యలే..: విజయనగరంలో 4, బొబ్బిలిలో 2, ఎస్.కోటలో 1 మొత్తం 7 కళాశాల వసతిగృహాలు ఉన్నాయి. వీటిలో 400 మంది విద్యార్థినులు ఉంటున్నారు. వీరికి రక్షణ కల్పించేందుకు 14 మంది రాత్రికాపలాదారులు ఉండాలి. నలుగురు మాత్రమే ఉన్నారు. రాత్రికాపలాదారులు లేకపోవడంతో పర్యవేక్షణ లోపం స్పష్టంగా కన్పిస్తోంది. వసతిగృహంలో భోజనాలు బాగట్లేదని ఎప్పటికప్పుడు విద్యార్థులు ఆందోళన చేస్తూనే ఉన్నారు. శుభ్రత ఉండట్లేదని, బాత్‌రూమ్‌లు ఉండట్లేదని విద్యార్థులు చెబుతున్నారు.

అమలుకాని బయోమెట్రిక్‌తో సమస్యలు..: విద్యార్థినుల వసతిగృహాల్లో బయోమెట్రిక్ హాజరులేకపోవడంతో ఏ విద్యార్థిని ఎప్పుడు వస్తున్నారు? ఎప్పుడు బయటకు వెళ్తున్నారో తెలియట్లేదు. మూడు సంవత్సరాలు నుంచి బయోమెట్రిక్ విధానం అమలు చేస్తామని చెబుతున్నారే తప్పా, అధికారులు అమలు చేయట్లేదు. చివరకు విద్యార్థులు రిజిస్టర్ బుక్‌ను సైతం అమలుచేయకపోవడంతో విద్యార్థులు ఉంటున్నారో లేదో తెలియట్లేదని సహచరులే చెబుతున్నారు.



తలుపులు లేవని చూపుతున్న భవానీ

సమస్యలున్నాయి..: విద్యార్థినులు నివాసముంటున్న వసతి గృహాల్లో సమస్యలున్నాయి. అమ్మాయిలు బయటకు చెప్పలేకపోతున్నారు. ముఖ్యంగా వైద్య పరీక్షలు నిర్వహించకపోవడం అన్యాయం. సమస్యలను గుర్తించాం. ఈ సమస్యలను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్తాం.

– జి.కె.దుర్గా, చైల్డ్‌లైన్ సమన్వయకర్త

అవగాహన సదస్సులు నిర్వహిస్తాం



కళాశాల వసతిగృహాల్లోని అమ్మాయిలతో మాట్లాడాం. కొన్ని సమస్యలు చెప్పారు. అవగాహన సదస్సులు నిర్వహించి వారిని చైతన్యపరుస్తాం. ఇరుకైన గదుల్లోనే నివాసముంటున్నారు. పెద్ద భవనాలు వీరికి కేటాయించాలి.

– కేశలి అప్పారావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్‌పర్సన్.

దృష్టి సారిస్తాను: వసతిగృహాల నిర్వహణపై దృష్టి పెడతాను. సంక్షేమాధికారులతో సమావేశం నిర్వహించి కొన్ని సూచనలు ఇవ్వడం జరుగుతుంది. వీటిని తప్పనిసరిగా అమలుచేయాలి. అమలు చేయకపోతే చర్యలు తప్పవు. సంక్షేమాధికారులు వసతిగృహాలకు దగ్గరలోనే నివాసముండాలి.

– రాజ్‌కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ

ఏఎస్ఐ ప్రసాదరావుకు రాష్ట్రపతి పతకం



కె.ప్రసాదరావు, రెండో పట్టణ ఏఎస్ఐ



గిరినివాస్ రావు, ఏఆర్ ఎస్.ఐ.,

విజయనగరం నేర వార్తా విభాగం, న్యూస్‌టుడే: తొలి రోజు ఏ ప్రాంతంలో ఉద్యోగంలో చేరారో... ఇప్పుడు అదే ప్రాంతం నుంచి రాష్ట్ర పోలీస్ మెడల్(పీపీఎం)ను సొంతం చేసుకున్నారు. విధి నిర్వహణలో ఆయన చేసిన సేవలకు గాను 2010లో ఇండియన్ పోలీస్ సేవా పతకం అందుకోగా, ఇప్పుడు రాష్ట్రపతి సేవా పతకానికి ఎంపికయ్యారు. ఉత్తరాంధ్ర పరిధిలో ఈ ఏడాది అందుకున్న వారి జాబితాలో ఇతనొక్కడే ఉండటం విశేషం. ప్రస్తుతం రెండో పట్టణ ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న కె.ప్రసాదరావు 1984లో కానిస్టేబుల్‌గా ఇక్కడ నుంచే ప్రస్థానం ప్రారంభించారు. విధి నిర్వహణలో ఇప్పటి వరకు ఆయన 37 నగదు, ప్రోత్సాహక అవార్డులను సొంతం చేసుకున్నారు. తాజాగా ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్రపతి సేవా పతకం వచ్చే ఏడాది జనవరి 26న అందుకోనున్నారు. ఈ సందర్భంగా ప్రసాదరావును పలువురు పోలీస్ అధికారులు అభినందించారు.

పతకం అందుకోవడానికి గిరినివాస్ పయనం

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఈ ఏడాది జనవరి 26న ఇండియన్ పోలీస్ సేవా పతకం(ఐపీఎం)కు ఎంపికైన విజయనగరం పోలీస్ శాఖ ఏఆర్ ఏఎస్ఐ ఎం.గిరినివాసరావు సోమవారం పతకం అందుకోవడానికి తిరుపతి పయనమయ్యారు. తిరుపతిలో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులు మీదుగా సేవా పతకాన్ని గిరినివాస్ అందుకోనున్నారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు ప్రార్థన వీరుల సమావేశం

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి పట్టణ శివారున అగ్నిమాపక కేంద్రం ఎదురుగా ఉన్న హౌస్ ఆఫ్ షాలోమ్ మందిరంలో ప్రార్థన వీరుల సమావేశం మంగళవారం ఉదయం 9 గంటలకు జరుగుతుందని పాస్టరు జాషువా విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: శృంగవరపుకోట ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమీకి చెందిన నలుగురు క్రీడాకారులు అండర్-13, అండర్-15 రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారని చీఫ్ కోచ్ పి.శ్రీరాములు తెలిపారు. 13 సంవత్సరాల విభాగంలో పి.సతీష్‌కుమార్, ఎం.కార్తీక్‌లు, 15 సంవత్సరాల విభాగంలో ఎం.చలపతి, కె.పవన్‌కుమార్, పి.సతీష్‌కుమార్‌లు ఎంపికయ్యారన్నారు. ఈ నెల 16 నంచి 19 వరకు రాజమండ్రిలో జరగనున్న పోటీల్లో సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో పాల్గొంటారన్నారు. ఎంపికైన క్రీడాకారులను ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఇందుకూరి రఘురాజు, ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు డాక్టరు ఎస్.వి.సత్యశేఖర్, రాష్ట్ర రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు బుగత వెంకటేశ్వర్రావు, స్నేహ స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.ఎస్.వెంకట్రావు, మంథా సుబ్బారావు, అంబటి స్వామినాయుడు, రెడ్డి వెంకన్నలు అభినందించారు.

కొండలక్ష్మీపురం(గరివిడి), న్యూస్‌టుడే: గరివిడి మండలం కొండలక్ష్మీపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు బాలికలు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ టెన్నికాయిట్ పోటీలకు ఎంపికయ్యారు. అనంతపురం జిల్లా కదిరిలో ఈ నెల 19 నుంచి 21 వరకు ఈ పోటీలు జరగనున్నాయి. జిల్లా తరఫున పాల్గొనే జట్టును ఎంపిక చేసేందుకు ఆదివారం విజయనగరంలో టెన్నికాయిట్ పోటీలు నిర్వహించారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కొండలక్ష్మీపురం ఉన్నత పాఠశాల బాలికలు పి.రేణుక, ఆర్.మౌనిక, ఎం.ప్రవల్లిక, జి.శ్రావణి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టులో స్థానం సంపాదించారు. ఎంపికైన బాలికలు, వారికి శిక్షణిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు మజ్జి రామారావును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.పుష్పారావు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.



అధ్యక్షుడు, ప్రధాన శిక్షకునితో రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు

ఉత్తరాంధ్ర వాలీబాల్ పోటీల విజేత గుమ్మలక్ష్మీపురం

పార్వతీపురం పట్టణం, బెలగాం, న్యూస్‌టుడే: పార్వతీపురం పట్టణంలోని ఎస్వీడీ కళాశాల మైదానంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఉత్తరాంధ్ర వాలీబాల్ పోటీల్లో గుమ్మలక్ష్మీపురం జట్టు విజేతగా నిలిచింది. ఈ పోటల్లో 20 జట్లు పాల్గొన్నాయి. వీటిలో గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్‌పేట జట్లు ఫైనల్‌కు చేరాయి. సోమవారం కళాశాలలో తుదిపోరును క్రీడామైదానం అభివృద్ధి దాత ముత్యుంజయరావు ప్రారంభించారు. హోరాహోరీగా సాగిన పోరులో గుమ్మలక్ష్మీపురం జట్టు విజయం సాధించింది. విజేత జట్టు సభ్యులకు విన్నర్ కప్పుతో పాటు వ్యక్తిగత ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా సమావేశంలో ఎమ్మెల్సీ జగదీశ్వరరావు, ఎమ్మెల్యే బి.చిరంజీవులు, దాత ముత్యుంజయరావు మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యంతో పాటు ఆత్మస్థైర్యం పెంపొందిస్తాయన్నారు. స్నేహభావం పెంచి ఆత్మనూన్యతను తొలగిస్తాయన్నారు. గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించే తత్వం అలవడుతుందని పేర్కొన్నారు. వాలీబాల్ పోటీల నిర్వహణకు సహకరించిన పీడీ వాసుదేవరావునాయుడు, వ్యాయామ ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పురపాలక ఛైర్‌పర్సన్ శ్రీదేవి, వైస్‌ఛైర్మన్ జయబాబు, ప్రిన్సిపల్ చలపతిరావు, వార్డు కౌన్సిలర్ కె.వెంకటరమణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రధానోపాధ్యాయుడు, వ్యాయామ ఉపాధ్యాయులతో పోటీలకు ఎంపికైన బాలికలు



విజేతలకు కప్పు అందిస్తున్న అతిథులు